అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 14-08-2024

సంపుటి : 10 | సంచిక : 176 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50


శ్రామిక జన స్పందన...




ఈ దేశంలో చాలా వరకు పాలకవర్గాల కొమ్ముకాస్తున్న పత్రికలే! కార్పొరేట్ శక్తులకు పత్రికా స్వేచ్ఛను తాకట్టుపెట్టిన వాతావరణంలో, "నవతెలంగాణ" తన 9వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నది. ప్రజాశక్తి వారసత్వాన్ని పరిరక్షిస్తూ నిలదొక్కుకోగలిగింది. దగుల్బాజీ రాజకీయాలను ఎండగడుతూ, శ్రామిక ప్రజల గొంతుగా వినబడుతున్నది. వామపక్ష భావజాలానికి తనదైన రీతిలో వేదికగా నిలిచింది. సంపాదకీయ పుటలో రాజకీయ, ఆర్థిక, సామాజిక విశ్లేషణలు ప్రజా కోణంలో ఆలోచించమంటున్నాయి. సోమవారం "దర్వాజ" సాహిత్య పేజీ రచయితలకు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ప్రజా పోరాటాల స్వరంగా "నవతెలంగాణ" నిరాటంకంగా కొనసాగాలని ఆశిస్తూ అభినందిస్తున్నాను.

- నిఖిలేశ్వర్, ప్రజాకవి

9వ వార్షికోత్సవం



విశ్వసనీయతకు విఘాతం



హిండెన్‌బర్గ్ నివేదికపై పెదవి విప్పని ప్రభుత్వం

- సెబీ చీఫ్ తీరుపై జవాబు లేని ప్రశ్నలెన్నో
- అడుగడుగునా అనుమానాలు, సందేహాలే

న్యాయ విచారణ జరపాలంటున్న నిపుణులు

అదానీ గ్రూపు వాటాల విలువ ఒక్కసారిగా పెరిగిపోవడంపై సెబీ దర్యాప్తు జరిపింది. అప్పటికి హిండెన్‌బర్గ్ నివేదిక రాలేదు. అయితే దర్యాప్తు జరిగిన తీరుపై స్వతంత్ర విశ్లేషకులు ముక్కున వేలేసుకున్నారు. రాజకీయ ఒత్తిడుల కారణంగానే తన దర్యాప్తులో సెబీ ఉదాసీనతను, నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని వారు అభిప్రాయపడ్డారు. అదానీ గ్రూపు వాటాల విలువ హఠాత్తుగా పెరగడాన్ని సెబీ అసలు పరిగణనలోకే తీసుకోలేదు. ప్రాథమికంగా షార్ట్ సెల్లింగ్ కార్యకలాపాలపై మాత్రమే అది దర్యాప్తు జరిపింది. ఈ వ్యవహారానికి ఈ నెల 10న హిండెన్‌బర్గ్ ఇచ్చిన తాజా ట్విస్ట్ చూస్తుంటే సెబీ విశ్వసనీయతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సెబీ ఛైర్మెన్ మాధబి పూరి బచ్ వ్యక్తిగత నిజాయితీని పలువురు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ నివేదిక సంచలన ఆరోపణలు చేసి మూడు రోజులు దాటిపోయింది. ప్రభుత్వం కానీ, సెబీని పర్యవేక్షించే ఆర్థిక మంత్రిత్వ శాఖ కానీ ఇప్పటివరకూ పెదవి విప్పలేదు. మరోవైపు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు చేసిన ప్రకటనలు మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి కానీ ఆరోపణలకు సమాధానాలు ఇవ్వడం లేదు. ఆదివారం రాత్రి సెబీ ఇచ్చిన వివరణ అసంతృప్తిని కలిగించింది. స్పందించడం అవసరమని భావిస్తే ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తానని సెబీ తెలిపింది. ఛైర్‌పర్సన్‌పై, సంస్థపై తీవ్ర ఆరోపణలు వచ్చినప్పుడు స్పందించకుండా ఉండడం సరికాదు. సెబీ తరఫున మాట్లాడే స్థాయి ఉన్న వ్యక్తులు స్పందించాల్సి ఉంటుంది. అది బోర్డు డైరెక్టర్ కావచ్చు లేదా ఆర్థిక మంత్రిత్వ శాఖ కావచ్చు. బోర్డు సమావేశం జరిగిందా? పత్రికా ప్రకటనలు చేసే బాధ్యతను ఎవరు స్వీకరిస్తారు? వంటి ప్రశ్నలకు ముందుగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.

రంగంలోకి బీజేపీ కేటుగాళ్లు

సంక్షోభ తీవ్రతను గుర్తించడంలో సెబీ విఫలమైంది. అదానీ వ్యవహారంలో దాని చర్యలను చూస్తుంటే దర్యాప్తును అటకెక్కించినట్టే కన్పిస్తోంది. ఎలాంటి దర్యాప్తు జరపకుండానే తన ఛైర్మెన్‌ను వెనకేసుకొస్తున్నట్టు అర్థమవుతోంది. 'పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాల్లో ఆమె తనను తాను కాపాడు కుంది' అని సెబీ తెలిపింది. అయితే అదానీపై విచారణలో కూడా కాపాడుకున్నారా అనే దానిపై మాత్రం స్పష్టత లేదు. ఇదిలా వుండగా హిండెన్‌బర్గ్ విశ్వసనీయతను ప్రశ్నించేందుకు అధికార బీజేపీ పలువురు ఇన్‌ఫ్లుయన్సర్లను రంగంలోకి దింపింది. విమర్శకుల నోళ్లు మూయించేందుకు లేదా వారిని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తోంది. అయితే ఈ వ్యూహం ఫలించేలా లేదు. ప్రభుత్వం ముందుకు వచ్చి నిష్పాక్షిక విచారణకు

...3లో

డొంక తిరిగిన తీరు

గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి సంబంధమున్న మారిషస్ ఫండ్‌లో సెబీ చీఫ్, ఆమె భర్త పెట్టుబడులు పెట్టారన్నది వాస్తవం. దీనిపై ప్రస్తుతం సెబీ దర్యాప్తు జరుపుతోంది. అయితే ఆ వివరాలను మాత్రం బయటపెట్టడం లేదు. ఆ దర్యాప్తునకు నేతృత్వం వహిస్తోంది మాధబి బచ్‌యే కావడం గమనార్హం. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలోనే ఆమె గౌతమ్ అదానీతో రెండుసార్లు సమావేశమయ్యారు. దర్యాప్తుపై సుప్రీంకోర్టుకు కానీ, అది నియమించిన నిపుణుల కమిటీకి కానీ సెబీ ఎలాంటి వివరాలు ఇవ్వలేదు. ఇదిలావుండగా ఏప్రిల్‌లో మీడియాలో కొన్ని లీకులు వచ్చాయి. అదానీ స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన 12 ఆఫ్‌షోర్ ఫండ్స్‌పై దర్యాప్తు పూర్తవుతుందని, జూన్‌లో హిండెన్‌బర్గ్‌కు షోకాజ్ నోటీసు పంపుతారని వాటి సారాంశం.

ఒకే చిరునామాలు

సెబీ చీఫ్ సంస్థలు, వాటి ఆడిటర్ కార్యాలయం ఒకేచోట

పరస్పర విరుద్ధ ప్రయోజనాలపై అనుమానాలు



న్యూఢిల్లీ : సెబీ ఛైర్‌పర్సన్ కాకముందు మాధబి బచ్ ఓ కన్సల్టెన్సీ సంస్థను ఏర్పాటు చేశారు. అయితే దాని ఆడిటింగ్ కంపెనీ ఏ చిరునామాలో ఉన్నదో కన్సల్టెన్సీ సంస్థ చిరునామా కూడా అదే కావడం అనుమానాలకు తావిస్తోంది. కన్సల్టెన్సీ సంస్థ, దాని ఆడిటర్

...3లో



కులగణన కోసం పోరుబాట

దేశవ్యాప్తంగా రాహుల్ సభలు

సెబీ చీఫ్ మాధవి బచ్ రాజీనామా చేయాలి

- జేపీసీతో విచారణ జరపాలి
- పార్టీ చీఫ్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం
- పార్టీ జనరల్ సెక్రెటరీలు, పీసీసీ, ఇన్‌చార్జీల హాజరు
- ఐదు రాష్ట్రాల ఎన్నికల వ్యూహాలు, పార్టీలో సంస్థాగత మార్పులు, యువతకు పెద్ద పీట వేసే అంశాలపై చర్చ
- రిజర్వేషన్ల అంశాన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం

వివరాలు 12లో

రేపే రెండు లక్షల రుణమాఫీ

వైరాలో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

- భారీగా ఏర్పాట్లు



నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15న గురువారం) సందర్భంగా మూడో విడత పంట రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని రాగానే

...11లో

ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణ వేగం పెంచండి

సమీక్షలో సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (హెచ్‌ఆర్‌ఆర్‌ఆర్) ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను సెప్టెంబర్ రెండో వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. హెచ్‌ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టు ప్రక్రియ ఇతర ప్రాథమిక పనుల పురోగతిపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టుకు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ నష్ట పరిహారానికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. కోర్టు కేసులపై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదారు కెఎస్ శ్రీనివాసరాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్, అటవీ శాఖ అదనపు కార్యదర్శి ప్రశాంతి, ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాలకు ఇన్‌చార్జి మంత్రులు

10లో



రీడిజైన్లతో తడిసి మోపెడు

కమీషన్ల కోసం కేసీఆర్ కక్కుర్తిపడ్డారు

మంత్రులు ఉత్తమ్, పొంగులేటి విమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్‌ఎస్ హయాంలో ప్రాజెక్టులను రీడిజైన్ల పేరుతో పేర్లు మార్చి ఖర్చును నాలుగింతలు పెంచారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కమీషన్ల కోసం మాజీ సీఎం కేసీఆర్ కక్కుర్తి పడ్డారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత బీఆర్‌ఎస్ సర్కారు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి, నామమాత్రపు ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. హైదరాబాద్‌లోని జలసౌధలో సమాచార, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు మూడు పంపులను సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. 2026, ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ. లక్షల కోట్లు వ్యయం చేసి లక్ష ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేదు.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు, సీతారామా ప్రాజెక్టుకు రూ. 7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేండ్ల అధికారంలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు

...10లో

బ్రాడ్‌కాస్టింగ్ బిల్లు వెనక్కి

ఉపసంహరించుకున్న కేంద్రం

- మీడియా సంస్థలు, హక్కుల కార్యకర్తల వ్యతిరేకతతో నిర్ణయం

11లో

తెలంగాణ ఉద్యోగులు రిలీవ్

ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం



నవతెలంగాణ - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులను మంగళవారం రిలీవ్ చేస్తూ అక్కడి టీడీపీ ప్రభుత్వం జీఓ ఆర్‌టీ నెంబరు 1412 ను విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 122 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులను

...11లో



నో సేఫ్టీ...నో డ్యూటీ

వైద్యుల ఆందోళన తీవ్రతరం

కేసును సీబీఐకి అప్పగించాలి:కోల్‌కతా హైకోర్టు

11లో..





ధరణి మరింత ఆలస్యం

పంద్రాగస్ట్ నాటికి లక్ష్యం పూర్తి కావడం కష్టమే

- ప్రతి రోజూ 600కు పైగా దరఖాస్తులు
- సీఎం ఆదేశించినా ముందుకు కదలని ఫైళ్లు

11లో..

విద్యార్థుల మృతి కలిచివేసింది

గురుకులాలకు శాశ్వత భవనాలు, వసతులు కల్పిస్తాం

- తక్షణ మరమ్మతులకు రూ.50 లక్షలు మంజూరు
- గత ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోలేదు
- పెద్దాపూర్ గురుకులంలో తల్లిదండ్రులతో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ - మెట్‌పల్లి

పెద్దాపూర్ గురుకుల విద్యార్థుల మృతి ఘటన తనను కలిచివేసిందని, రాష్ట్రంలో మరెక్కడా ఇలాంటి ఘటన జరగకుండా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకులంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన విషయం విదితమే. మరో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ప్రభుత్వ

...3లో

మూడోసారీ వాయిదా

వినేశ్ పిటిషన్‌పై ఆగస్టు 16న సీఏఎస్ తీర్పు

వివరాలు ఆటలులో..

వసతి గృహాల్లో ఏసీబీ తనిఖీలు

ఆహారం నాణ్యత.. సౌకర్యాల పరిశీలన

11లో

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

7-4-422/1, గీత భవన్ దగ్గర, కరీంనగర్-505001
Tel. No.: 0878-2243601, 2244001, Mail Id: iob0405@iob.in

స్వాధీనతా ప్రకటన

ఏదైతే,

క్రింది సంతకందారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా పేర్కొన్న మొత్తం చెల్లించునాటికి కాంట్రాక్చువల్ రేట్లపై తదుపరి వడ్డీ& వాయిదాలు, చార్జీలు మొ॥వాటితో **08.05.2024 నాటికి రూ.3,91,62,534/- (రూపాయలు మూడుకోట్ల తొంభైఒక లక్షల అరవైరెండువేల ఐదువందల ముప్పైనాలుగు మాత్రమే)**లను తిరిగిచెల్లించమని **ఖాతా-1 వివరాలు 1) మెసర్స్ సిరి బ్రీడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత/తాకట్టుదారు), ప్రతినిధియైన దీని డైరెక్టర్లు, చిరునామా 1:** కెరాఫ్ జనాపురంగ్రామం, చేర్యాల మండలం (ప్రస్తుతం కొమురవెల్లి మండలం) సిద్దిపేట జిల్లా, తెలంగాణరాష్ట్రం-506355. **సమోదిత చిరునామా:**59, ఓరియన్ విల్లాస్, సర్వే నెం.66/1, కొండాపూర్ చౌరస్తా, రాయదుర్గం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032. **2) శ్రీ. పీచర సునీల్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్/ తాకట్టుదారు/హామీదారు),** నివాసం: నెం.59, ఓరియన్ విల్లాస్, కొండాపూర్ చౌరస్తా, రాయదుర్గం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032. **3) శ్రీ పీచర శ్రీహర్ష వర్ధన్, తండ్రి సురేందర్ రావు (డైరెక్టర్/హామీదారు),** ఫ్లాట్ నెం.603, బెల్లా విస్టా, జి.కె.దేవలపర్లు, పాత అల్వాల్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500010. **4) శ్రీ. జోగినిపల్లి ఆదిత్య (డైరెక్టర్/ హామీదారు),** నివాసం: డోర్ నెం.7-1-534, మంకమ్మతోట, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రం-505001. **5) శ్రీ పీచర సురేందర్ రావు (తనఖాదారు/ హామీదారు), తండ్రి నర్సింగరావు,** నివాసం: డి.నెం.7-1-796, మంకమ్మ తోట, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రం-505001. **6) శ్రీ పి.బాలకిషన్ రావు (హామీదారు),** నివాసం:ఇ.నెం.1-4-180, గణేష్ నగర్, సిద్ధిపేట-502103. **7) శ్రీ జోగినిపెల్లి ప్రేమ్‌సాగర్ రావు (తాకట్టుదారు/హామీదారు)** తండ్రి హన్మంత రావు, నివాసం: ఇ.నెం.7-1-534, మంకమ్మ తోట, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రం-505001. **8) శ్రీమతి పి.కవిత (హామీదారు),**ఇ.నెం.59, ఓరియన్ విల్లాస్, కొండాపూర్ చౌరస్తా, రాయదుర్గం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032. **9) శ్రీమతి పి. సుజాత (హామీదారు)** నివాసం:7-1-796, మంకమ్మతోట, కరీంనగర్, తెలంగాణ రాష్ట్రం- 505001. **10) శ్రీమతి పి.ప్రశాంతి (హామీదారు),** నివాసం: ఫ్లాట్‌నెం.603, బెల్లా విస్టా, జి.కె.దేవలపర్లు, పాత అల్వాల్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, హైదరాబాద్, తెలంగాణరాష్ట్రం-500010. **11) శ్రీమతి పి. లక్ష్మి (హామీదారు)** నివాసం: ఇ.నెం.1-4-180, గణేష్ నగర్, సిద్దిపేట-502103లోని **రుణగ్రహీతలు/ తాకట్టుదారులు/ హామీదారులను కోరుతూ 27.05.2024 తేదినాటి డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారికి డిమాండ్ నోటీజు జారీచేసిన తరువాత చేసిన తిరిగిచెల్లించినవి తీసివేయగా చెల్లింపుతేదినాటికి డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది నుండి కాంట్రాక్చువల్ రేట్లపై తదుపరి వడ్డీ& వాయిదాలు, చార్జీలు మొ॥వాటితో **31.07.2024** నాటికి **రూ.3,98,11,150/- (రూపాయలు మూడుకోట్ల తొంభైఎనిమిది లక్షల పదకొండువేల ఒకవంద యాభై మాత్రమే)**లను చెల్లించుటకులోబడి ఉంటుంది. స్వాధీనంలోకి తీసుకునే తేది నాటికి చెల్లించాల్సిన బకాయిలు **31.07.2024** నాటికి **రూ.3,98,11,150/- (రూపాయలు మూడుకోట్ల తొంభైఎనిమిది లక్షల పదకొండువేల ఒకవంద యాభై మాత్రమే)** చెల్లింపుచేయు తేది నాటికి కాంట్రాక్చువల్ రేట్లు & వాయిదాలు, చార్జీలతోతో చెల్లించాల్సి ఉంటుంది.

ఖాతా-2 వివరాలు: 1) వెంకటేశ్వర పౌల్ట్రీ ఫారం, ప్రతినిధియైన దీని యజమాని **శ్రీ కట్టా గురువా రెడ్డి,** తండ్రి వీర రాఘవ రెడ్డి, చిరునామా: సర్వే నెం.317/1/2/1, వల్లంపట్ల, ఇల్లంతకుంట మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-505402. **2) కట్టా గురువా రెడ్డి,** తండ్రి వీర రాఘవ రెడ్డి, చిరునామా: డోర్ నెం.2-101, వల్లంపట్ల, ఇల్లంతకుంట మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-505402. **3) కట్టా విక్రమ్ రెడ్డి,** తండ్రి కట్టా గురువా రెడ్డి చిరునామా: డోర్ నెం.2-101, వల్లంపట్ల, ఇల్లంతకుంట మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-505402 వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా పేర్కొన్న మొత్తం చెల్లించునాటికి కాంట్రాక్చువల్ రేట్లపై తదుపరి వడ్డీ& వాయిదాలు, చార్జీలు మొ॥వాటితో **30.04.2024 నాటికి రూ.85,18,990/- (రూపాయలు ఎనభైఐదులక్షల పద్దెనిమిదివేల తొమ్మిది వందల తొంభై మాత్రమే)**లను తిరిగిచెల్లించమని కోరడమైనది.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారికి డిమాండ్ నోటీజు జారీచేసిన తరువాత చేసిన తిరిగిచెల్లించినవి తీసివేయగా చెల్లింపుతేదినాటికి డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది నుండి కాంట్రాక్చువల్ రేట్లపై తదుపరి వడ్డీ& వాయిదాలు, చార్జీలు మొ॥వాటితో **31.07.2024** నాటికి **రూ.78,20,402/- (రూపాయలు డెబ్బైఎనిమిది లక్షల ఇరవైవేల నాలుగువందల రెండు మాత్రమే)**లను చెల్లించుటకు లోబడి ఉంటుంది. స్వాధీనంలోకి తీసుకునే తేది నాటికి చెల్లించాల్సిన బకాయిలు **31.07.2024** నాటికి **రూ.78,20,402/- (రూపాయలు డెబ్బైఎనిమిది లక్షల ఇరవైవేల నాలుగువందల రెండు మాత్రమే)** చెల్లింపుచేయు తేది నాటికి కాంట్రాక్చువల్ రేట్లు & వాయిదాలు, చార్జీలతోతో చెల్లించాల్సి ఉంటుంది.

(1) రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని **8 ఆగష్టు, 2024**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

(2) సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి వారికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8)నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

తాకట్టుపెట్టిన స్థిరాస్తుల వివరణ:

ఆస్తి-1: శ్రీ పీచర సురేందర్ రావు పేరు, తండ్రి నర్సింగరావు వారి పేరునగల శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, కొంపల్లిగ్రామం, దుండిగల్ గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 1901 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.177/బి & 178/సిలోని నివాసిత ఓపెన్ ప్లాట్ నెంబర్లు 19, 20, 21 & 22 మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.18 & 23, **తూర్పు:** 20 అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** 30అ.ల వెడల్పు రోడ్డు (ఇప్పటికే 20' మరియు ప్రతిపాదించిన 10').

ఆస్తి-2: శ్రీ పీచర సునీల్ కుమార్, తండ్రి సురేందర్ రావు వారిపేరునగల సిరి ప్రాజెక్ట్స్, లాల్‌గడి మలక్‌పేట్ గ్రామం, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 540చ.గ.లు (270+270) విస్తీర్ణపు ప్లాట్ నెం.లు 4 మరియు 5 కలిగిన సర్వే నెం.674/సి & 675/బిలోని నివాసిత ఖాళీ స్థలం. **సరిహద్దులు: ఉత్తరం:** 40 అ.ల రోడ్డు, **దక్షిణం:** పి.సునీల్ కుమార్ భూమి, **తూర్పు:** ప్లాట్ నెం.3, **పడమర:** 40 అ.ల వెడల్పు రోడ్డు

ఆస్తి-3: మెసర్స్ సిరి బ్రీడర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధియైన దీని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పీచర సునీల్ కుమార్ వారి పేరునగల అయినపురం గ్రామం, చేర్యాల మండలం (ప్రస్తుతం కొమురవెల్లి మండలం), సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.770/ఎ, 773/ఏ, 771/ఏ & 772/ఏ లోగల ఎకరాలు 7.26 గుంటలు లేదా 7.65 ఎకరాల పూర్తి విస్తీర్ణపు భూమిలో నిర్మించిన ప్లాంట్ & మెషినరీతపాటుగా పూర్తి నిర్మాణం, 24192 చ.అ.ల లేయర్ షెడ్-1, 24192 చ.అ.ల లేయర్ షెడ్-2, 24192 చ.అ.ల లేయర్ షెడ్-3, 24684చ.అ.ల లేయర్ షెడ్-4, గ్రోవర్ షెడ్ 16800 చ.అ.ల, బ్రూడర్ షెడ్ 9500 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ (గుడ్డు నిల్వ) 600 చ.అ.ల, మొదటి అంతస్తు (ఆఫీసు) 600 చ.అ.ల, సూపర్‌వైజర్ రూమ్-1- 2016 చ.అ.లు, లేబర్ రూమ్-1 2604 చ.అ.లు, 110 చ.అ.ల జనరేటర్ రూమ్, 8525 చ.అ.ల గోడౌన్ షెడ్, 600చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ (కోల్డ్ స్టోరేజ్), 600చ.అ.ల మొదటి అంతస్తు (స్లాబ్), 1440చ.అ.ల లేబర్ రూమ్-2 960 చ.అ.లవరండా-1, సూపర్‌వైజర్ గది 997చ.అ.లు, 684 చ.అ.ల వరండా-2 ప్లింత్ ఏరియా కలిగియున్న బ్రీడర్ ఫామ్ యూనిట్ ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: **ఉత్తరం:** ఎం.సర్వయ్య భూమి, **దక్షిణం:** పి.సురేందర్ రావు భూమి, **తూర్పు:** రోడ్డు, **పడమర:** పి.బాలయ్య భూమి.

ఆస్తి-4: మెసర్స్ సిరి బ్రీడర్స్, ప్రతినిధియైన దీని డైరెక్టర్ శ్రీ పీచర సునీల్ కుమార్ తండ్రి సురేందర్ రావు వారిపేరునగల దాచారం గ్రామం, బెజ్జంకి మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం,లోని సర్వే నెం.195/ఏ లోని 26 గుంటలు లేదా 0.65 ఎకరాల వ్యవసాయ మరియు మెట్ట భూమి మరియు ఎక 6.58 (ఎక 6.23 గుంటల) పూర్తి విస్తీర్ణపు స్థలంలో నిర్మించిన బాయిలర్ షెడ్ (5 నెం.లు) 54646.0చ.అ.లు, ఆఫీస్ రూమ్-650చ.అ.లు, లేబర్ రూమ్-924చ.అ.లయొక్క ప్లింత్ ఏరియా కలిగియున్న పౌల్ట్రీ(బ్రాయిలర్) ఫామ్ యూనిట్. **ఎక 6.23 గుంటల భూమికి సరిహద్దులు: ఉత్తరం:** లేన్ మరియు పి.గోపాల కిషన్ రావు భూమి, **దక్షిణం:** లేన్ మరియు ఇతరుల భూమి, **తూర్పు:** తాళ్ల రాజయ్య భూమి, **పడమర:** వీరాపూర్ నుండి దాచారం మెయిన్ రోడ్డు.ఎక **0.26 గుంటల భూమి యొక్క మెట్ట భూమికి సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** వెండి లేన్, **తూర్పు:** తాళ్ల రాజయ్య యొక్క వ్యవసాయ భూమి, **పడమర:** వెండి భూమి

ఆస్తి-5: మెసర్స్ సిరి బ్రీడర్స్, ప్రతినిధియైన దీని డైరెక్టర్ శ్రీ.పీచర సునీల్ కుమార్ తండ్రి సురేందర్ రావు వారి పేరునగల దాచారం గ్రామం, బెజ్జంకి మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.129లోని ఎక 5.90 (ఎక 5.36 గుంటల) పూర్తి విస్తీర్ణపు భూమిలో నిర్మించిన/ ప్రస్తుతమున్న 8700 చ.అ.ల గోడౌన్, 710 చ.అ.ల ఆఫీస్ రూమ్, 7905 చ.అ.ల షెడ్-1, 8896చ.అ.ల షెడ్-2, 7554 చ.అ.ల షెడ్-3, 7474 చ.అ.ల షెడ్-4, 7123 చ.అ.ల షెడ్-5, 674చ.అ.ల టిన్‌షెడ్ మరియు 924 చ.అ.ల లేబర్ రూమ్ యొక్క ప్లింత్ ఏరియా కలిగియున్న పౌల్ట్రీ ఫామ్ యూనిట్ మొత్తంభాగం. **సరిహద్దులు: ఉత్తరం:** వెందర్ వ్యవసాయ భూమి, **దక్షిణం:** ఎరుమల్ల ఓదయ్య వ్యవసాయ భూమి, **తూర్పు:** దాచారం నుండి వీరాపూర్ రోడ్డు, **పడమర:** సర్వే నెం.124లోని ఇతరుల భూమి.

ఆస్తి-6: వెల్లంపట్ల గ్రామం, ఎల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వేనెం.317/1/2 లోని 2 పౌల్ట్రీ షెడ్స్ & 2 లేబర్ షెడ్లతోసహా ఎక 3.33 గుంటల విస్తీర్ణపు వ్యవసాయేతర భూమి (నాల కన్వర్టెడ్) మొత్తం భాగం, దీని **సరిహద్దులు: ఉత్తరం:** ఆసర్ల రాజయ్య భూమి, **దక్షిణం:** విక్రమ్ రెడ్డి భూమి, **తూర్పు:** కెనాల్ మరియు వే మార్గం, **పడమర:** కొండకొప్పుల కొమురవ్వ, భర్త బాలయ్య దారి.

తేది: 08-08-2024
ప్రదేశం: కరీంనగర్

అధీకృత అధికారి,
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

నేను చేసిన పనులే నా ఫ్లెక్సీ..

క్రెడిట్ కోసం పాకులాడే వ్యక్తిని కాదు

- 'సీతారామ' కోసం ఎంతో చేశా..
- 15న మీరూ రండి.. నెత్తిన నీళ్లు చల్లిస్తా..
- 'సీతారామ'పై మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల ఖండన



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

"గోదావరి జలాల కోసం పట్టుబట్టి దుమ్ముగూడెం ప్రాజెక్టును ప్రతిపాదించా.. నా ప్రతిపాదన మేరకే నాటి ప్రభుత్వాలు అనుకూలంగా స్పందించాయి. నాడు ఇదే ప్రాజెక్టు కోసం పాదయాత్ర చేశాను. సరిగ్గా అదే సమయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోవడంతో ఈ ప్రాజెక్టులు కుంటుబడ్డాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్లివ్వడమే నా లక్ష్యం.. కీర్తి ప్రతిష్టల కోసం ఆరాట పడే వ్యక్తిని కాదు.. ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటా.. నేను చేసే పనులే నా ఫ్లెక్సీ" అని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీతారామ ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో భావోద్వేగంగా స్పందించారు. రైతుల కోసమే తాను పనిచేస్తా తప్ప.. స్వార్థ రాజకీయాల కోసం కాదన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరా-రాజీవ్‌సాగర్‌గా విభజించి పనులు చేపట్టారన్నారు. 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ప్రాజెక్టుల కోసమే వెంపర్లాడానని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో క్రెడిట్ కోసం ప్రయత్నిస్తున్నానని మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. తాను క్రెడిట్ కోసం తాపత్రయ పడే వ్యక్తిని కాదన్నారు. 2023 ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ పిలుపు మేరకే తాను కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. ఆయనకు కూడా సీతారామ ప్రాజెక్టు తన 'కల'గా చెప్పానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టి తాను జిల్లాకు రాగానే నీటిపారుదల శాఖ అధికారులను పిలిచి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని ఆదేశించానన్నారు. ఆర్నెళ్లలో పనులు పరుగులు పెట్టాయన్నారు. మూడు మోటార్ల ద్వారా గోదావరి జలాలు జిల్లాకు వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పనులు చేయకుండా నేడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు ఎలా జరుగుతున్నాయో మంత్రులను తీసుకెళ్లి చూపిస్తే విపక్ష నేతల కడుపు మండుతోందని విమర్శించారు. ఈనెల 15న మీరూ రండి.. మీనెత్తి మీద నీళ్లు చల్లిస్తానని అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేయాలి, యాతాలకుంట టన్నెల్ పూర్తయితేనే సత్తుపల్లికి నీళ్లు వస్తాయన్నారు. కేవలం 8 కిమీ కెనాల్ తవ్వితే వైరా రిజర్వాయర్‌లోకి నీళ్లు చేరుతాయని మంత్రులకు వివరించానన్నారు. ఏన్కూరు లిఫ్ట్ కెనాల్‌కు సంబంధిత మంత్రితో పాటు ముఖ్యమంత్రిని ఒప్పించానని చెప్పారు. టన్నెల్స్ పూర్తయ్యేదాక ఉంటే మోటార్లు దెబ్బతింటాయని ఇరిగేషన్ నిపుణులు చెప్పడంతో కృష్ణా ఆయకట్టు, వైరా రిజర్వాయర్, లంకాసాగర్‌ను స్థిరీకరించుకుంటూ మధ్యలో ఉన్న డిస్ట్రిబ్యూటరీల తవ్వకం చేపట్టాలని సూచించానన్నారు. డిస్ట్రిబ్యూటరీ పాయింట్లు అన్నీ నిర్మిస్తే పినపాకలో 32వేలు, సింగభూపాలెంలో నిర్మిస్తే 35వేల ఎకరాలు, మూకమామిడికి నీళ్లిస్తే మరో 15వేలు, కమలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే టన్నెల్స్ పూర్తయ్యేలోపు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇవ్వొచ్చునన్నారు. అలాగే నాగార్జున సాగర్ ఆయకట్టు 1.20 లక్షల ఎకరాలకు నీళ్లందుతాయని తెలిపారు. తనకు ఈ ప్రాజెక్టుల కింద ఎక్కడా ఒక ఎకరం భూమి కూడా లేదన్నారు. వైఎస్ఆర్, చంద్రబాబు పూర్తి చేసిన రోడ్లను మీరు ప్రారంభించలేదా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న వాళ్ల బాధ్యత ఇది అన్నారు. ప్రజాస్వామ్యంలో మీది మాది అని ఉండదు.. అంతా ప్రజలదే అని చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా పనిచేసే నాయకున్ని అభిమానించే తత్వం తనదన్నారు. జలగం వెంగళరావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, మంచికంటి రాంకిషన్‌రావు, రజబ్‌అలీ ఊర్లకు రోడ్లు వేసిన ఘనత తనదిగా చెప్పారు. నాగార్జున సాగర్ ప్రతి లిఫ్ట్ వెనుక తన కృషి ఉందన్నారు. లఫంగి రాజకీయాలు తనకు అవసరం లేదన్నారు. ఇలాంటి చిల్లర విమర్శలకు భవిష్యత్‌లో సమాధానం చెప్పబోనన్నారు. మీరు చేసిన తప్పులను తమ ప్రభుత్వానికి అంటించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం తప్పు చేస్తే ప్రజలు శిక్ష వేస్తారని చెబుతూ.. తుమ్మల భావోద్వేగాల మధ్య లేచి వెళ్లిపోయారు.

పేదల ఇండ్ల తొలగింపు

- 140 ఇండ్లను కూల్చేసిన అధికారులు : అడ్డుకున్న సీపీఐ(ఎం)
- స్పందించిన ఎమ్మెల్యే.. ఇండ్ల నిర్మాణాలపై భరోసా



ఇండ్లను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు
మాట్లాడుతున్న వేల్పుల కుమారస్వామి

నవతెలంగాణ-గోదావరిఖని

పేదలు నిర్మించుకున్న 140 ఇండ్లను ఎస్‌టీపీ నిర్మాణం కోసం రామగుండం మున్సిపల్ అధికారులు మంగళవారం తొలగించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని గంగానగర్‌లో 350 మంది ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. అయితే, ఎస్‌టీపీ నిర్మాణం కోసం రూ.100 కోట్లు మంజూరయ్యాయి. ప్లాంటు గంగానగర్‌లోనే నిర్మించాల్సి ఉండటంతో మున్సిపల్ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమయ్యే స్థల సేకరణ చేశారు. సర్వే చేసిన స్థలంలో 140 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అధికారులు కలెక్టర్‌కు నివేదించారు. దాంతో కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం మున్సిపల్ అధికారులు ఆ ఇండ్లను కూల్చేశారు.

అడ్డుకున్న సీపీఐ(ఎం) నాయకులు

ఇండ్ల తొలగింపు విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఏ.మహేశ్వరి అక్కడికి చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ప్లాంట్ నిర్మాణానికి సహకరించాలని మున్సిపల్ అధికారులు సీపీఐ(ఎం) నాయకులను కోరారు. అమెరికాలో ఉన్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ విషయం తెలుసుకుని.. ఇండ్లు కోల్పోయిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని, అక్కడే ఉన్న ఖాళీ స్థలం వారికి కేటాయించి ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా సహకరిస్తామని ఫోన్‌లో బాధితులకు భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి పథకం అమలు చేయిస్తామని మొదటి ప్రాధాన్యత వీరికే ఇస్తామని తెలిపారు. పేదల ఇండ్లు తొలగించడం బాధాకర మైనప్పటికీ ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణానికి సహకరిస్తామని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. ఇండ్లు కోల్పోతున్న 140 మంది కుటుంబాలను ఆదుకోవాలని, పక్కనే స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, రోడ్లు, కరెంటు, మంచినీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించి, ఇంటి పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా: బ్రాంచ్: ఎదులాబాద్
డోర్ నెం.10-132/2, మర్రిపల్లిగూడ, ఘట్కేసర్ మండలం,
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-501301

బ్రాంచ్‌లో తనఖాపెట్టిన బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్‌చేయుటకు కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందినారు. ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఎక్కడ ఎలా ఉన్నది" & "అక్కడ అలాగే" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత శ్రీమతి గండ్ల శ్రీలక్ష్మి, ఖాతా నెంబరు: 074265000043858 కొరకు **17-08-2024**న మ.12.00గం.ల నుండి మ.03.00గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

మరింత సమాచారం కోసం దయచేసి ఆక్షన్ టైగర్ వారిని 6352632523 పై సంప్రదించండి.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మురళి చందపోలు/ సూతలపాటి నాగలక్ష్మి/ LBHYD00005552990	కిష్టారెడ్డిపేట్ గ్రామం, అమీన్‌పూర్ మండలం, సంగారెడ్డి జిల్లా. టి.ఎస్.కింద జి.పి. కిష్టారెడ్డిపేట్, అమీన్‌పూర్ మండలం, జెడ్‌పిపి సంగారెడ్డి, సంగారెడ్డిలో జిల్లా రిజిస్ట్రార్ సబ్-జిల్లా, సంగారెడ్డి పరిధిలోని ఆర్‌సిసితో కవరుచేసిన రూఫ్ (ఉమ్మడి ఏరియాలు, కార్ పార్కింగ్ ఏరియాతోకలిపి) 1100చ.అ.ల నిర్మితమైన ఏరియాతో (పూర్తి ఏరియా 6821చ.గ.లు లేదా 5702.35 చ.గ.ల నుండి) 48.88చ.గ.లు లేదా 40.86చ.మీ.ల విస్తీర్ణపు విభజించబడని స్థల భాగంతో సర్వే నెం.134/60 లోని 'శ్రీ అయ్యప్ప సాయిరాం రెసిడెన్సీ'గా తెలిసిన బి-బ్లాక్ (రెండవ అంతస్తులోని) ఫ్లాట్ నెం.209 మొత్తం మరియు సరిహద్దులు: పూర్తి ఆస్తికి సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం.158& 159లోని స్థలం, దక్షిణం: సర్వే నెం.135 &136 లోని స్థలం, తూర్పు: 40' వెడల్పాటి రోడ్, పడమర: సర్వే నెం.5.147 నుండి 157 లోని స్థలం. ఫ్లాట్ కోసం సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.210, దక్షిణం: ఫ్లాట్ నెం.208, తూర్పు: 7' కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనత: 08.08.2024	30/03/2024 Rs. 32,58,717.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: ఆగస్టు 14, 2024
ప్రదేశం: హైదరాబాద్ (మెదక్)

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారైన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది, తరువాత తేది.13-11-2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), ఇండియన్ కంపెనీస్ యాక్ట్ 1956 కింద ఓ కార్పొరేట్ బాడీగా మరియు ఓ కంపెనీగా రిజిస్టర్ చేయబడినది, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నది, దాని రిజిస్టర్డ్ ఆఫీస్ :శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు దాని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(చెప్పబడిన రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న వివరాలతో రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయుచున్నారు. క్రింద టేబుల్‌లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా చెప్పబడిన డిమాండ్ నోటీసులలో తెలపబడినది. బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ,దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత యాక్ట్‌లోని రూల్ 8తో చదవదగిన ప్రకారం అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **09 ఆగస్టు, 2024**న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1) మహ్మద్ అబ్దుల్ హమీద్, తండ్రి: మహ్మద్ అబ్దుల్ సలీమ్, వయస్సు: 36 సం॥లు, వృత్తి: సర్వీస్(న్యూ రాయల్ ఫ్రూట్ కంపెనీ), ఇ. నెం: 3-4-55/2/1,సజీద్‌పురా, సిద్దిపేట్, మెదక్, పిన్ కోడ్: 502103. **మరియు ఇక్కడ కూడా :-మహ్మద్ అబ్దుల్ హమీద్, తండ్రి: మహ్మద్ అబ్దుల్ సలీమ్,** వయస్సు: 36 సం॥లు,వృత్తి:సర్వీస్(న్యూ రాయల్ ఫ్రూట్ కంపెనీ), ఓపెన్ ల్యాండ్ యొక్క విస్తీర్ణం : 1452.00 చ.గజాలు, సర్వే నెం.842లో, గ్రామం:మరపడగ, మండలం:కొండపాక, జిల్లా:సిద్దిపేట్. **2)మహ్మద్ అబ్దుల్ వహీద్, తండ్రి: యండి సలీమ్,** వయస్సు:31సం॥లు, వృత్తి:వ్యాపారం, ఇంటి నెం : 3-4-55/2/1, సజీద్‌పురా, సిద్దిపేట్, మెదక్, పిన్ కోడ్: 502103., 3) మహ్మద్ హైమత్, తండ్రి : మహ్మద్ హుస్సేన్, వయస్సు:31సం॥లు, ఇంటి నెం.: 6-4-106, బారిమామ్, సిద్దిపేట్, మెదక్,పిన్‌కోడ్: 502103.	**రూ.26,48,367/-** (ఇరవై ఆరు లక్షల, నలభై ఎనిమిది వేల, మూడు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)

SIDP2TF2102160001- **స్థిరాస్తి యొక్క వివరణ:- ఆస్తి యజమాని పేరు మహ్మద్ అబ్దుల్ హమీద్ తనఖా దస్త్రావేజు తేది 20.02.2021,రిజిస్టరైన డాక్యుమెంట్ నెం.855/2021,** చేర్యాల్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ ఫైల్‌లో), స్థిరాస్తి యొక్క షెడ్యూల్ :- SIDP2TF2102160001- స్థిరాస్తి వివరాలు :- ఓపెన్ ల్యాండ్ యొక్క విస్తీర్ణం: 1,452.00 చ.గజాలు, సర్వే నెం. 842లో, మరపడగ గ్రామం వద్ద ఉన్నది, కొండపాక మండలం, సిద్దిపేట జిల్లా,రిజిస్ట్రేషన్ జిల్లా : సిద్దిపేట, ఉప జిల్లా : చేర్యాల, **సరిహద్దులు క్రింది విధంగా :- తూర్పు:** మహ్మద్ షౌకత్ అలీ యొక్క భూమి, **పడమర** :కమ్మంపల్లి రోడ్డు, **ఉత్తరం** : కె.సత్తయ్య యొక్క భూమి, **దక్షిణం:** దీకోటి శ్రీనివాస్ యొక్క భూమి.

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు కూడా ఈ నోటీసులో హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి తనకు సంక్రమించిన చట్టబద్ధమైన అధికారాలతో పైన వివరించిన స్థిరాస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీస్ అందిన తర్వాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా లావాదేవీగానీ/మార్చడం ద్వారాగానీ, బదిలీ చేయలేరు.

ప్రదేశం: చేర్యాల్,
తేది: 10-08-2024

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారైన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది, తరువాత తేది.13-11-2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), ఇండియన్ కంపెనీస్ యాక్ట్ 1956 కింద ఓ కార్పొరేట్ బాడీగా మరియు ఓ కంపెనీగా రిజిస్టర్ చేయబడినది, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నది, దాని రిజిస్టర్డ్ ఆఫీస్ :శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు దాని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(చెప్పబడిన రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న వివరాలతో రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయుచున్నారు. క్రింద టేబుల్‌లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా చెప్పబడిన డిమాండ్ నోటీసులలో తెలపబడినది. బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ,దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత యాక్ట్‌లోని రూల్ 8తో చదవదగిన ప్రకారం అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **09 ఆగస్టు, 2024**న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1) మొగిలి రాజు, తండ్రి: సత్తయ్య, వయస్సు: 39 సం॥లు, వృత్తి: సర్వీస్(లక్ష్మీ నరసింహ అగ్రికల్చర్ & ఇంజనీరింగ్), ఇ. నెం: 1-71/5, రంగధంపల్లి, సిద్దిపేట, మెదక్, పిన్‌కోడ్: 502375., **మరియు ఇక్కడ కూడా :-** మొగిలి రాజు, తండ్రి: సత్తయ్య, వయస్సు: 39 సం॥లు, నెం. 17-1-70/1 కలిగియున్న ఆర్‌సిసి ఇల్లు, విస్తీర్ణం: 193 చ.గజాలు లేదా 161.36 చ.మీటర్లు, సర్వే నెం. 1028/ఏ యొక్క, మిట్టపల్లి గ్రామం వద్ద ఉన్నది, రంగధంపల్లి గ్రామపంచాయతీ, సిద్దిపేట మండలం & జిల్లా., **2) మొగిలి లక్ష్మి, భర్త: మొగిలి రాజు,** వయస్సు: 39 సం॥లు, వృత్తి: గృహిణి,ఇ. నెం: 1-71/5, రంగధంపల్లి, సిద్దిపేట, మెదక్, పిన్‌కోడ్: 502375., **3) మర్కంటి బాలకిషన్, తండ్రి: మర్కంటి పోషయ్య,** వయస్సు: 39 సం॥లు, వృత్తి: వ్యాపారం, ఇ. నెం: 8-3-40/1, కంచరి బజార్, సిద్దిపేట, మెదక్, పిన్‌కోడ్: 502103.	**రూ.27,98,594/-** (ఇరవై ఏడు లక్షల, తొంభై ఎనిమిది వేల, ఐదు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)

SIDP2TF2205310003- **స్థిరాస్తి యొక్క వివరణ:- ఆస్తి యజమాని పేరు మొగిలి రాజు, తనఖా దస్త్రావేజు తేది 01.06.2022,రిజిస్టరైన డాక్యుమెంట్ నెం.7012/2022,** సిద్దిపేట సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ ఫైల్‌లో), స్థిరాస్తి యొక్క షెడ్యూల్ :- నెం. 17-1-70/1 కలిగియున్న ఆర్‌సిసి ఇల్లు, విస్తీర్ణం: 193 చ.గజాలు లేదా 161.36 చ.మీటర్లు, సర్వే నెం. 1028/ఏ యొక్క, మిట్టపల్లి గ్రామం వద్ద ఉన్నది, రంగధంపల్లి గ్రామపంచాయతీ, సిద్దిపేట మండలం & జిల్లా., **సరిహద్దులు క్రింది విధంగా :- తూర్పు:** వంగా వెంకటరెడ్డి యొక్క బహిరంగ స్థలం, **పడమర** : 18 అడుగుల రోడ్డు, **ఉత్తరం** : గంగుల తిరుపతి యొక్క ఇల్లు, **దక్షిణం:** మొగిలి వెంకటేశం యొక్క ఇల్లు.

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు కూడా ఈ నోటీసులో హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి తనకు సంక్రమించిన చట్టబద్ధమైన అధికారాలతో పైన వివరించిన స్థిరాస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీస్ అందిన తర్వాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా లావాదేవీగానీ/మార్చడం ద్వారాగానీ, బదిలీ చేయలేరు.

ప్రదేశం: సిద్దిపేట,
తేది: 10-08-2024

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, రెండో అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. రీజనల్ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రెండో అంతస్తు, టి19 టవర్స్, రసూల్ మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinance.com

డిమాండ్ నోటీసు

మీరు అనగా దిగువ రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి మీ స్థిరాస్తు/ల తాకట్టుపెట్టుబడే ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్/ ఆస్తి(ల)పై లోన్‌ను పొందియున్నారు. మీరు తిరిగి చెల్లించుటలో విఫలం అయ్యారు. మీ రుణం/రుణాలు నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినది. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద డిమాండ్ నోటీసు పంపబడినది అయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సేవలుగా మరియు ద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవగల చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం వివరాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/ఎల్ఎఎన్/రుణ మొత్తం/బ్రాంచ్	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బకాయి ఉన్న మొత్తం
1	1) శ్రీ అంజప్ప ఎర్ర....(రుణగ్రహీత), 2. శ్రీమతి నర్సమ్మ కొత్తెల్మ (సహ-రుణగ్రహీత), ఇంటి నెం.1-84/1, భీమ్‌పూర్ గ్రామం మద్దూర్ మండలం, నారాయణ్‌పేట్, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509411. LAN: AP/HDB/MBNR/A000000821	05/07/2024	02/08/2024 & రూ.10,49,047/- (రూపాయలు పది లక్షల నలభై తొమ్మిది వేల నలభై ఏడు మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.1-84/1, విస్తీర్ణం 132.00చ.గ. గ్రౌండ్ ఫ్లోర్ దీని యొక్క ప్లింత్ ఏరియా 1188చ.అ. ఆర్సీసీ పైకప్పుతో కూడిన భీమ్‌పూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ మద్దూర్ మండలం, నారాయణ్‌పేట్ జిల్లా, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎల్.హన్మప్ప యొక్క ఖాళీ స్థలం, తూర్పు: ఎర్ర కిష్టప్ప యొక్క నివాసం, పడమర: మేకల పెంటన్న యొక్క నివాసం.		
2	1) శ్రీ షాబుద్దీన్ మొహమ్మద్........రుణగ్రహీత, 2. శ్రీమతి అస్మా బేగం మహమ్మద్.......సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం.121, వాసవి నగర్, గజ్వేల్, సిద్దిపేట్ జిల్లా, తెలంగాణ-502778. LAN: AP/HDB/TRKP/A000000062	05/07/2024	02/08/2024 & రూ.29,72,215/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల రెండు వందల పదిహేను మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.8-21, విస్తీర్ణం 154.66చ.గ. దీని యొక్క గ్రౌండ్ యొక్క ప్లింత్ ఏరియా 824.95చ.అ. మరియు మొదటి అంతస్తు యొక్క విస్తీర్ణం 824.95చ.అ. సర్వే నెం.256, ఆర్సీసీ పైకప్పుతో కూడిన నిర్మాణం, గజ్వేల్ గ్రామం మరియు మండలం, సిద్దిపేట్ జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ గజ్వేల్, రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట్, సంగారెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్, హద్దులు: ఉత్తరం: మత్స్యా రెడ్డి యొక్క ఓపెన్ ప్లాట్, దక్షిణం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: షాబుద్దీన్ యొక్క నివాసం, పడమర:6 అడుగుల వెడల్పు మార్గం.		
3	1) అంజనేయులు గౌడ్....రుణగ్రహీత, 2.శ్రీమతి కవిత.....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం.1-3/46, కంసానిపల్లి గ్రామం, దమ్మరగిద్ద, నర్వంపేట్, తెలంగాణ-509407. LAN: AP/HDB/MBNR/A000000864	05/07/2024	02/08/2024 & రూ.7,92,470/- (రూపాయలు ఏడు లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల డెబ్బై మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.1-3/46, అస్సెస్‌మెంట్ నెం.320501500238, విస్తీర్ణం 78చ.గ. దీని యొక్క ప్లింత్ ఏరియా 486చ.అ. కమ్సాన్‌పల్లి గ్రామం, దామరగిద్ద మండలం, నర్వంపేట్ జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: జిపిసిసి రోడ్డు, దక్షిణం: ఎం.సత్యనారాయణ యొక్క నివాసం, తూర్పు: జె.శరణప్ప గౌడ్ యొక్క నివాసం, పడమర: జి.శివయ్య గౌడ్ యొక్క నివాసం.		
4.	1) శ్రీ ముకుంద్ జాఖంగారి.....రుణగ్రహీత, 2.శ్రీమతి లాలమ్మ పల్లె.......సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం.1-67, భీమ్‌పూర్ గ్రామం, మద్దూర్ మండలం, నారాయణ్‌పేట్, తెలంగాణ-509411, LAN: AP/HDB/MBNR/A000000863	05/07/2024	02/08/2024 & రూ.8,16,069/- (రూపాయలు ఎనిమిది లక్షల పదహారు వేల అరవై తొమ్మిది మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.1-67, విస్తీర్ణం 215.11చ.గ. భీమ్‌పూర్ గ్రామ పంచాయతీ మరియు గ్రామం, మద్దూర్ మండలం, నారాయణ్‌పేట్ జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కె.హనుమంతు యొక్క నివాసం, తండ్రి:సాయప్ప,తూర్పు: రోడ్డు, పడమర: మేకల పెంటప్ప యొక్క నివాసం.		
5.	శ్రీ శ్రీలక్ష్మి కొండేటి.....రుణగ్రహీత, 2. శ్రీమతి శషాంక్ గౌడ్ కొండేటి.........సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం.7-2-ఐఎస్0001, ఇందిరానగర్, కల్వకుర్తి పట్టణం, నాగర్‌కర్నూల్, తెలంగాణ, ఇండియా-509324. LAN: AP/HDB/MBNR/A000000640 & CO/CPC/CPOF/A000001041	05/07/2024	02/08/2024 & రూ.15,73,689/- (రూపాయలు పదిహేను లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.7-2-ఐఎస్0001, విస్తీర్ణం 100.00 చ.గ. కల్వకుర్తి గ్రామం& మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ మరియు కల్వకుర్తి రిజిస్ట్రేషన్ జిల్లా, హద్దులు: ఉత్తరం: 25.00 అడుగుల రోడ్డు, దక్షిణం: ముత్యాలమ్మ యొక్క ప్లాట్, తూర్పు: లలితమ్మ యొక్క నివాసం, పడమర: బాలస్వామి యొక్క నివాసం.		
6	శ్రీ చందర్ నాయక్ విస్లావత్.....రుణగ్రహీత, 2. శ్రీమతి బుజ్జిబాయి విస్లావత్.........సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం.1-25, హన్మయ్య నాయక్ తండా, మద్దూర్ మండలం, నారాయణ్‌పేట్, తెలంగాణ, ఇండియా-509339. LAN: AP/HDB/KOSG/A000000042	05/07/2024	02/08/2024 & రూ.10,19,047/- (రూపాయలు పది లక్షల పందొమ్మిది వేల నలభై ఏడు మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.1-25, (అస్సెస్‌మెంట్ నెం.30), విస్తీర్ణం 151.37చ.గ. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటుగా ఆర్సీసీ పైకప్పుతో కూడిన విస్తీర్ణం 782.9చ.అ. గ్రామ కంఠం, హన్మ్యా నాయక్ తండా గ్రామం, మద్దూర్ మండలం, నారాయణపేట్ జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: యజమాని యొక్క ఖాళీ స్థలం& దేవి బాయి ప్యాలెస్, దక్షిణం: యజమాని ఖాళీ స్థలం& చిన్ని బాయి, భర్త రాజు నాయక్ నివాసం, తూర్పు: యజమాని ఖాళీ స్థలం& సిసి రోడ్డు, పడమర: యజమాని ఖాళీ స్థలం& పాంద్యా నాయక్ ప్రదేశం.		
7	శ్రీ దివిటి అనంతయ్య.....రుణగ్రహీత, 2. శ్రీమతి లీలా దివిటి.........సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం.9-ఎ/64, న్యూ రాఘవేంద్ర కాలనీ, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, తెలంగాణ, ఇండియా-509216. LAN: AP/HDB/HYDB/A000000578	05/07/2024	02/08/2024 & రూ.30,58,908/- (రూపాయలు ముప్పై లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనిమిది మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఓపెన్ ప్లాట్ నెం.86లోని నివాసం, ఇంటి నెం.కేటాయించబడలేదు, మొత్తం విస్తీర్ణం 118.12చ.గ. లేదా 98.76చ.మీ. నిర్మిత విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ ఏరియా 1063.15చ.అ., సర్వే నెం.212/సి, శిల్పారామం కాలనీ, ఫరూఖ్‌నగర్ పరిధి, షాద్‌నగర్, షాద్‌నగర్ మున్సిపాలిటీ, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు, ఫరూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ జ్యూరిస్డిక్షన్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఉత్తరం: ప్లాట్ నెం.87, దక్షిణం: ప్లాట్ నెం.85, తూర్పు:25'-00 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.97		

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేదీ నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదీన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది:14-08-2024, ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



గుజరాత్‌లో టీచింగ్ స్కామ్

ఉపాధ్యాయులు యూఎస్, కెనడాల్లో

- జీతం వారి ఖాతాల్లో
- ఒకరికి బదులుగా మరొకరు బోధన

అహ్మదాబాద్: గుజరాత్‌కు చెందిన భావనా పటేల్ ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు. కానీ ఆమె యూఎస్‌లో నివసిస్తోంది. ఉపాధ్యాయురాలిగా తన విధులను నిర్వహించకుండానే నెలవారీ వేతనం ఆమె ఖాతాలో పడుతున్నది. పేరోల్‌లో ఉన్నవారికి బదులుగా ప్రాక్సీలు సేవలందిస్తున్నట్టు గుర్తించిన అలాంటి కొన్ని కేసులు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. రికార్డుల ప్రకారం.. భావనా పటేల్ బనస్కాంత ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఆమె దంతా తాలూకాలోని పంచా గ్రామానికి చెందిన వ్యక్తి. అమెరికాలో ఉంటూ ఏడాదికోసారి దీపావళి సందర్భంగా గ్రామాన్ని సందర్శించే సమయంలో ఆమెకు నెలవారీ జీతం ప్రతి నెలా ఖాతాలో జమవుతున్నట్టు వెలుగులోకి వచ్చింది. పాఠశాల తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు జిల్లా ప్రాథమిక విద్యాశాఖాధికారి, విద్యాశాఖ, విద్యాశాఖ మంత్రిని లిఖితపూర్వకంగా అప్రమత్తం చేయటంతో భావనా పటేల్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. దీనిపై స్పందించిన విద్యాశాఖ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. విద్యాశాఖ సహాయ మంత్రి ప్రఫుల్ల పన్సేరియా ఈ కేసుపై మాట్లాడుతూ.. "ఈ ఏడాది జనవరి 1 నుంచి విదేశాలలో నివసిస్తున్న ఉపాధ్యాయుని జీతం పంపిణీ చేయబడలేదు. ఉపాధ్యాయుడు అడపాదడపా సెలవులో ఉన్నారు. పరిస్థితిని సమీక్షించటానికి, తగిన చర్యలు తీసుకోవడానికి విచారణ నిర్వహించ బడుతున్నది" అని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మంత్రి రిషికేష్ పటేల్ మాట్లాడుతూ.. పాస్‌పోర్ట్ కార్యాలయ రికార్డుల నుంచి హాజరు పత్రాల వరకు అన్నింటినీ పరిశీలిస్తామనీ, సమగ్ర విచారణ జరుపుతామని తెలిపారు. ఈ అంశం పూర్తి పారదర్శకంగా ఉంటుందనీ, సమగ్ర విచారణ జరుపుతామని చెప్పారు.కాగా, దాంతా తాలూకాలో ఈ కేసు వెల్లడైన తర్వాత కపడ్వంజ్, వావ్ తాలూకాలలో రెండు అదనపు కేసులు బయటపడ్డాయి.

కపడ్వాంజ్‌లోని వాటా శివపురా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు ఆశిష్ పటేల్, వావ్‌లోని ఉచ్చా గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు దర్శన్ పటేల్ ఇద్దరూ చాలా కాలం పాటు విధులకు హాజరుకావడం లేదు. ఇద్దరూ తమ నెలవారీ జీతాలు తీసుకుంటున్నారు. ఆశిష్ పటేల్ స్థానంలో విజయ్ అనే వేరొక(ప్రాక్సీ) టీచర్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. కాగా, మీడియా ప్రతినిధులు పాఠశాలకు వెళ్లటంతో విజయ్ అక్కడి నుంచి పారిపోయాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జున్ రాథోడ్ పరిస్థితి గురించి తెలియదని చెప్పటం గమనార్హం. విషయం తెలుసుకున్న కపద్వాంజ్ తాలూకా అభివద్ధి అధికారి మహిపత్ చౌహాన్ సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విశ్వసనీయతకు విఘాతం



(మొదటిపేజీ తరువాయి)

సిద్ధపడకుంటే ఒత్తిడి పెరుగుతుందే తప్ప తగ్గదు. పెట్టుబడులకు కేంద్రంగా మన దేశానికి ఉన్న విశ్వసనీయత దెబ్బతినీ, మదుపరుల మనసు గాయపడే ప్రమాదం కూడా ఉంది.

అన్నీ అనుమానాలే

ట్రిడెంట్ ట్రస్ట్ కంపెనీతో మాధబి బచ్ సంబంధాలు వింతగా ఉన్నాయి. తమ దంపతుల పేరుతో ఉన్న జాయింట్ అకౌంట్‌ను తన పేరిట మార్చాలని కోరుతూ మాధబి భర్త ధావల్ బచ్ ఓ లేఖ రాశారు. అయినప్పటికీ ఆ ఖాతాలో రిజిస్టర్ చేసిన ఈ-మెయిల్ మాధబి బచ్‌దే కావడం విశేషం. పెట్టుబడుల వివరాలన్నీ దానికే వచ్చాయి. ధావల్ వాటాలను రిడంప్షన్ చేయాలంటూ 2018లో మాధబి తన ఈ-మెయిల్ నుండి ఎందుకు అభ్యర్థన పంపారు? ఈ-మెయిల్‌ను ఎందుకు మార్చలేదు? అరోగా పేరిట ఉన్న రెండు వేర్వేరు కన్సల్టెన్సీ కంపెనీల్లో తమకు వాటాలు ఉన్నాయని మాధబి బచ్, ధావల్ బచ్ ధృవీకరించారు. అరోగా పార్ట్‌నర్స్ సింగపూర్‌లోని తన వాటాలన్నింటినీ 2022 మార్చిలో భర్తకు బదిలీ చేశానని మాధబి చెప్పారు. సెబీ ఛైర్‌పర్సన్‌గా రెండోసారి నియమితురాలైన రెండు వారాలకు ఇది జరిగింది. మన దేశంలో నమోదైన అరోగా అడ్వయిజరీ ప్రయివేట్ లిమిటెడ్‌లో మాధబికి 99 శాతం వాటాలు ఉన్నాయి. 2017లో మాధబి సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితురాలైన వెంటనే ఆ రెండు సంస్థలు మూతపడ్డాయని దంపతులు తెలిపారు. అయితే హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకారం మన దేశంలో నమోదైన కంపెనీ ఇప్పటికీ మనుగడలోనే ఉంది. దాని ద్వారా ఆదాయం కూడా లభిస్తోంది.

న్యాయ విచారణ అనివార్యం

మాధబి దంపతుల కథనం ప్రకారం...యునిలివర్ నుండి పదవీవిరమణ చేసిన తర్వాత ఈ కంపెనీల ద్వారా ధావల్ బచ్ తన సొంత కన్సల్టెన్సీ సేవలను ప్రారంభించారు. అరోగా ఇండియా మూతపడలేదని ఈ ప్రకటన ధృవీకరిస్తోంది. అయితే సెబీ నియంత్రణలో ఉండే సంస్థలు ఈ కంపెనీల క్లయింట్లుగా ఉన్నాయా లేవా అన్నది మాత్రం తెలియడం లేదు. తన భర్త నడిపే కన్సల్టెన్సీలో సెబీ ఛైర్‌పర్సన్ మాధబికి 99 శాతం వాటాలు ఉన్నాయన్నది మాత్రం సుస్పష్టం. మాధబి, ఆమె భర్తకు సంబంధించిన పెట్టుబడుల వివరాలను బహిర్గతం చేస్తూ 360 వన్ వామ్ లిమిటెడ్ (ఒకప్పటి ఐఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్) ఓ ప్రకటన విడుదల చేసింది. సెబీ విశ్వసనీయతను పునరుద్ధరించాలంటే ఈ ఆరోపణలన్నింటికీ సరైన వివరణలు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంటరీ కమిటీని వేసినంత మాత్రాన ఎలాంటి ఫలితం ఉండదు. సీనియర్ న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మాజీ రెవెన్యూ కార్యదర్శి ఈఏఎస్ శర్మ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు.

ఏదో ఓ వ్యాపార సంస్థకు కొమ్ము కాసినంత మాత్రాన దేశ ప్రయోజనాలు నెరవేరవు. సామాన్యులు తమ పొదుపు సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టారు. ఈ పరిస్థితుల్లో సెబీ విశ్వసనీయత ఏ మాత్రం దెబ్బతినకూడదు.

ఒకే చిరునామాలు

(మొదటిపేజీ తరువాయి)

మధ్య పరస్పర విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయేమోనన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు అమరజీత్ చోప్రా తెలిపారు. ఆడిటర్ స్వతంత్రతపై కూడా అనుమానాలు కలుగుతున్నా యని ఆయన చెప్పారు. హిండెన్‌బర్గ్ తాజా నివేదిక నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టీ అరోగా అడ్వయిజరీ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెన్సీ సంస్థ పైనే నిలిచింది.



కంపెనీల రిజిస్ట్రార్ వద్ద ఉన్న పత్రాలను బట్టి అరోగా 2013 మే 7న ప్రారంభ మైంది. దాని ఇద్దరు డైరెక్టర్ల లో మాధబి బచ్ ఒకరు. అప్పుడు ఆమె సింగపూర్‌లో ఉన్నారు. మాధబి సింగపూర్ లో అరోగా పార్ట్‌నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట మరో సంస్థను రిజిస్టర్ చేశారు. మన దేశంలో ఏర్పాటు చేసిన సంస్థ '201, ఆర్ఎన్‌జే కార్పొరేట్, సామ్రాట్ హోటల్ పక్కన, జవహర్ రోడ్, ఘట్కోపార్ (ఈస్ట్), ముంబయి' చిరునామాలో ఉంది. ఈ సంస్థ 2023-24కు సంబంధించిన తన తాజా బ్యాలెన్స్ షీట్‌లోనూ ఇదే చిరునామా ఇచ్చింది. సంస్థ బ్యాలెన్స్ షీట్లను షా అండ్ సావ్లా ఎల్ఎల్‌పీ అనే ఛార్టర్డ్ అకౌంటెన్సీ కంపెనీ ఆడిట్ చేస్తోంది. బచ్ సంస్థ చిరు నామా, అకౌంటెన్సీ కంపెనీ చిరునామా ఒకటే కావడం విశేషం. అంతేకాదు... మాధబి బచ్ ఏర్పాటు చేసిన మరో రెండు కంపెనీలు... ఆర్నయిరా ఇంపాక్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్నయిరా డెవలప్‌మెంట్ ఫౌండేషన్... చిరునామాలు కూడా అవే. 2017లో సెబీలో చేరకముందు వాటిని రిజిస్టర్ చేశారు. మాధబి భర్త ధావల్ ఈ సంస్థలకు 2019 నుంచి డైరెక్టర్‌గా ఉన్నారు.

అరోగాకు షా అండ్ సావ్లా 2015-16 నుండి ఆడిటర్‌గా వ్యవహరిస్తోంది. అధి కారిక పత్రాలను బట్టి ఆకౌంటెన్సీ కంపెనీ ఆ కన్సల్టెన్సీ సంస్థలకు 2028-29 వరకూ ఆడిటర్‌గా కొనసాగుతుంది. ఏదైనా సంస్థ, దాని ఆడిటర్ చిరుమానాలు ఒకే చోట ఉండకూడదన్న నిబంధన ఏదీ లేనప్పటికీ వాటి మధ్య ఉన్న ఇతర సంబంధాలపై ప్రశ్నలకు దారితీస్తుందని నిపుణులు చెప్పారు. ఒకవేళ రెండు చిరునామాలు ఒకే చోట ఉంటే ఆ సంస్థల మధ్య ఉన్న సంబంధాలను పరిశీలించా ల్సిందేనని తెలిపారు. ఒకవేళ సంబంధమే ఉంటే ఆడిటర్ స్వతంత్రత ప్రశ్నార్థక మవుతుందని అన్నారు.

2019-2024 మధ్య అరోగా తన కార్యకలాపాల ద్వారా రూ.3.63 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో ఎక్కువ భాగం మాధబి సెబీ హోల్‌టైమ్ సభ్యురాలిగా ఉన్న 2019-2022 మధ్యకాలంలో వచ్చినదే. ఆమె సెబీ చీఫ్‌గా నియమితు రాలైన 2022 మార్చి నుంచి ఇప్పటి వరకూ అరోగా రూ.41.75 లక్షల ఆదాయం పొందింది.

అసంఘటిత రంగ రోడ్డు రవాణా వర్కర్స్‌కు
సామాజిక భద్రతా చట్టం చేయాలి



- ఎంవీ చట్ట సవరణ నిబంధనలు ఉపసంహరించుకోవాలి
- బీఎన్ఎస్‌లో సెక్షన్ 106 (1),(2) వెనక్కి తీసుకోవాలి
- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జనరల్ కౌన్సిల్ భేటీ

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

అసంఘటిత రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్‌కు సామాజిక భద్రతా చట్టం చేయాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ డిమాండ్ చేశారు. ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) ఆఫీస్ బేరర్స్, జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఆగస్టు 11, 12 తేదీల్లో కోల్‌కతాలో జరిగింది. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు నేపాల్‌దేవ్ భట్టాచార్జీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.కె.దివాకరన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎ.సౌందర్‌రాజన్‌లు అధ్యక్షవర్గంగా, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ సమావేశాన్ని ప్రారంభించారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య రిపోర్టును ప్రవేశపెట్టారు. సీఐటీయూ జాతీయ కార్యదర్శి కరుమలయన్ కార్మిక పరిస్థితులనుద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశాల్లో 16 రాష్ట్రాల నుంచి 170 మంది ప్రతినిధులు హాజరై, రోడ్డు రవాణా రంగం, వర్కర్ల పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సంహిత (బీఎస్ఎస్)లో సెక్షన్ 106 (1), (2) వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉబర్, ఓలాకు ప్రత్యామ్నాయంగా యాప్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. మోటర్ వెహికల్ సవరణ చట్ట నిబంధనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లకు సాధన కోసం ఆందోళన కొనసాగించాలని జనరల్ కౌన్సిల్ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తపన్‌సేన్ మాట్లాడుతూ పదేండ్ల మోడీ పాలనలో రోడ్డు రవాణ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచారని, అలాగే టోల్ ఛార్జీలు పెంచి భారాలు వేస్తున్నారన్నారు. వీటి వల్ల రవాణా రంగం సంక్షోభంలో కూరుకుపోతోందని విమర్శించారు. రోడ్డు రవాణా కార్మికులు, అందులోనూ అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, కార్మిక చట్టాలు కవర్ కావటం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ రంగ వల్ల ఏడాదికి రూ. 5 లక్షల కోట్ల ఆదాయం వస్తోందని తెలిపారు. అయినా కార్మికుల సంక్షేమం మరిచారని విమర్శించారు.

విద్యార్థుల మృతి కలిచివేసింది

(మొదటిపేజీ తరువాయి)

విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశ య్యారు. గురుకులంలో సమస్యల పరిష్కారానికి, తక్షణ మరమ్మతులకు రూ.50 లక్షలు మంజూరు చేశారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాల్లో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని, ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి కృషి చేస్తామని, వారిలో ఎవరికైనా ఇల్లు లేకుంటే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. విద్యార్థుల మరణం తనను తీవ్రంగా బాధించిందని, గురుకులాల్లో ఏం జరుగుతుందో ప్రత్యక్షంగా చూడటానికే వచ్చామని అన్నారు. రాష్ట్రంలో అన్ని గురుకులకు శాశ్వత భవనాలు, వసతులు కల్పిస్తామన్నారు. గురుకులాల్లో ఏ ఒక్క విద్యార్థీ నేలపై పడుకోవద్దని, అందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. భవనాలు లేని గురుకులాలకు వెంటనే స్థలం గుర్తించి నివేదికలు పంపించాలని కలెక్టర్‌లకు సూచించారు. ఎన్ని నిధులైనా వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోలేదని, పదేండ్లలో గురుకులాల కోసం రూ. 800 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని.. 2023-24లో రూ.3కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు. తాము గురుకులాల అభివృద్ధికి రూ.5వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. అన్ని గురుకులాల్లో పారామెడికల్ సిబ్బంది నియామకం, స్నేక్ బైట్ ఇంజక్షన్‌లు, బెడ్స్, కుర్చీలు సమకూర్చుతామన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రితో.. భోజనం సరిగా ఉండదని, ఉడకని అన్నం, నీళ్ల పప్పు ఉంటున్నాయని విద్యార్థులు వివరించారు. మెస్ చార్జీలు తక్కువ ఉన్నాయని పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జీలు చెల్లిస్తే నాణ్యమైన భోజనం ఇవ్వొచ్చని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పగా.. అధికారులతో కమిటీ వేసి వారి నివేదిక ఆధారంగా ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతామని భట్టి అన్నారు. జిల్లా, డివిజన్ అధికారులు నెలలో ఒకసారి గురుకులాల్లో బస చేసి, అక్కడే నిద్రించేలా ఆదేశాలిస్తామన్నారు.

నా పరిస్థితి మరో తల్లికి రావొద్దు..


తమ పరిస్థితి మరొకరికి రాకుండా చూడాలని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రుల ఎదుట విలపించారు. వృద్ధిలోకి వస్తాడని ఎంతో ఆశతో ఒక్కగానొక్క కొడుకుని ఇక్కడ వేస్తే.. శవాన్ని ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి ఘటన జరిగినప్పుడే జాగ్రత్తపడి ఉంటే మరో ప్రాణం పోయేదికాదని, పాఠశాలలో వసతుల లేమి కొట్టొచ్చినట్టు కనిపించినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన చెందారు. గురుకులాన్ని ఇక్కడి నుంచి వేరే ప్రదేశానికి తరలించాలని పలువురు తల్లిదండ్రులు కోరారు. ఓ విద్యార్థి తల్లి లావణ్య మాట్లాడుతూ.. "భరోసా లేనిదే తన బిడ్డను గురుకులానికి పంపించను" అని చెప్పారు.

అసంతృప్తితో ఇంటిదారి పట్టిన తల్లిదండ్రులు

మంత్రితో సమావేశమంటే పిల్లలతో కలిసి వచ్చి సమస్యలు చెప్పుకుందామన్న తల్లిదండ్రులకు నిరాశే మిగిలింది. తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశమైన మంత్రులు, ఎమ్మెల్యేలు వారి బాధను వినలేదు. వారికి చెప్పుకొనే అవకాశమే ఇవ్వలేదన్న విమర్శలొచ్చాయి. దీంతో అసంతృప్తికి గురైన విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రుల పర్యటన మధ్యలోనే వెళ్లిపోయారు.


బెయిల్‌ను తిరస్కరించడం
ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే..!

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : న్యాయస్థానాలు బెయిల్ నిరాకరించడం ప్రారంభిస్తే రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్టే అవుతుందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రాసిక్యూషన్ ఆరోపణలు చాలా తీవ్రమైనవైనా .. బెయిల్ కేసును చట్టం ప్రకారం పరిగణించడం కోర్టు విధి అని పేర్కొంది. బెయిల్ అనేది నియమమని.. జైలు నుంచి మినహాయింపు అని తెలిపింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలు.. తదితర ప్రత్యేక చట్టాల కింద జరిగే నేరాలకు బెయిల్ నియమం వర్తిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. జలాలుద్దీన్ ఖాన్ అనే వ్యక్తిని బెయిల్‌పై విడుదల చేసేందుకు కోర్టు అంగీకరించింది. ఈయనపై ఉపా యాక్ట్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అతను నిషేధి సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సభ్యులకు తన ఇంటిపై అంతస్తును అద్దెకు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడు నేరపూరిత కుట్ర, ఉగ్రవాదం, హింసాత్మక చర్యలకు పాల్పడేందుకు పన్నిన కుట్రలో భాగమయ్యాడని ఎన్ఐఏ ఆరోపించింది. నిందితులు ఫుల్వారీ షరీఫ్ (పాట్నా)లోని అహ్మద్ ప్యాలెస్‌ను అద్దెకు తీసుకొని వసతి ఏర్పాటు చేసుకున్నారని.. భవనాన్ని హింసాత్మక చర్యలకు, సమావేశాలను నిర్వహించేందుకు, శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించినట్లుగా ఆరోపణలున్నాయి. 2022లో ప్రధాని మోడీ బీహార్ పర్యటన సందర్భంగా అలజడి సష్టించేందుకు నిందితులు కుట్ర పన్నినట్లుగా బీహార్ పోలీసులకు సమాచారం అందింది. ఆ తర్వాత 11 జులై 2022న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

అమెరికాలో భారత నూతన రాయబారిగా
వినయ్ మోహన్ క్వాత్రా



ఇండియన్ ఫారెన్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్) అధికారి క్వాత్రా ఫ్రాన్స్, నేపాల్‌లోనూ భారత రాయబారిగా ఉన్నారు. ఆ తర్వాత విదేశాంగ కార్యదర్శిగా నియమితులయ్యారు.

వాషింగ్టన్ : అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రా మంగళ వారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఆయన భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో పదవీవిరమణ చేసిన తరణ్‌జీత్ సింగ్ సంధు స్థానంలో వినయ్ మోహన్ బాధ్యతలు చేపట్టనున్నారు. తరణ్‌జీత్ సింగ్ సంధు అమెరికా రాయబారిగా 2020 నుండి 2024 వరకు ఉన్నారు.

అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రాకు స్వాగతం పలకడం ఆనందగా ఉందని చార్జ్ డి అఫైర్స్ శ్రీప్రియ రంగనాథన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడానికి మేమంతా ఉత్సాహంగా ఉన్నామని అన్నారు.

అమెరికాలోని భారత రాయబార కార్యాలయంలో వాణిజ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వినయ్ మోహన్ క్వాత్రా అధికారిక పత్రాలను అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు సమర్పించనున్నారు. 1988 బ్యాచ్‌కి చెందిన

సమస్యలకు నిలయంగా కస్తూర్బాలు



నిధులు, ఉపాధ్యాయుల కొరత

- మౌలిక సదుపాయాల లేమి
- కానరాని భద్రతా చర్యలు
- కేంద్రానికి ఎన్సీఈఆర్టీ నివేదిక

న్యూఢిల్లీ : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) సమస్యలకు నెలవుగా మారాయని ఎన్సీఈఆర్టీ తెలిపింది. దేశంలోని 254 కేజీబీవీల్లో నెలకొన్న పరిస్థితులను ఎన్సీఈఆర్టీ అధ్యయనం చేసి విద్యా మంత్రిత్వ శాఖకు నివేదిక అందజేసింది. నిధుల వినియోగంలో పారదర్శకత లేకపోవడం, మౌలిక సదుపాయాల లేమి, ఉపాధ్యాయుల కొరత, అరకొర జీతాలు, విద్యార్థినుల భద్రతపై ఆందోళన వంటి సమస్యలను ఈ నివేదిక ప్రస్తావించింది. 2007 నుండి ఎన్సీఈఆర్టీ ఈ రకమైన పరిశీలన జరపడం ఇది మూడోసారి. 2013లో రెండోసారి పరిశీలన జరిగింది. కేంద్ర ప్రభుత్వం 2004లో బాలికల కోసం ప్రత్యేకంగా కేజీబీవీలను ఏర్పాటు చేసింది. జాతీయ సగటు కంటే గ్రామీణ మహిళల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్న, అక్షరాస్యతలో లింగ వ్యత్యాసం అధికంగా ఉన్న విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ తరగతుల బాలికలు ఈ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తారు.

అక్కడ పని చేయడం లేదు

గత సంవత్సరం జూన్ 30వ తేదీ నాటికి దేశంలో 5,639 కేజీబీవీలకు అనుమతి మంజూరు కాగా వాటిలో 4,260 పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయి. 799 కేజీబీవీలు పాక్షికంగా పని చేస్తుండగా 580 అసలు పని చేయడం లేదని నివేదిక వివరించింది. బీహార్ (132), ఆంధ్రప్రదేశ్ (88), జమ్మూకాశ్మీర్ (84), ఉత్తరప్రదేశ్ (78), ఒడిషా (76) రాష్ట్రాల్లో కేజీబీవీలు ఎక్కువ సంఖ్యలో పని చేయడం లేదు. పనిచేయని పాఠశాలల్లో సగానికి పైగా బీహార్, ఆంధ్రప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌లోనే ఉండడం గమనార్హం. నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం, ఇతర శాఖలతో భూ సమస్యలు, స్థలాల ఎంపిక ప్రక్రియలో జాప్యం, నిధుల మంజూరు, ఉపాధ్యాయులు-ఇతర సిబ్బంది పోస్టులకు అనుమతులు పొందడంలో ఆలస్యం వంటివి కేజీబీవీలు పని చేయకపోవడానికి కొన్ని కారణాలని నివేదిక తెలిపింది.

అనుభవం ఉంటే జంప్

దేశంలోని 5,035 కేజీబీవీల్లో 6-12 తరగతుల్లో 6,88,013 మంది బాలికలు చదువుకుంటున్నారు. కేజీబీవీల్లో రెగ్యులర్ ఫుల్ టైమ్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది కొరత ఎక్కువగా కన్పిస్తోంది. తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, మారుమూల ప్రాంతాల్లో విద్యాసంస్థలు ఉండడం వల్ల సిబ్బంది లభ్యత కష్టంగా ఉంటోంది. మొత్తం 5,035 కేజీబీవీల్లో 2,735 సంస్థల్లో పాఠశాల, హాస్టల్ ఉన్నాయి. 2,300 చోట్ల హాస్టళ్లు మాత్రమే ఉన్నాయి. హాస్టల్ మాత్రమే ఉన్న చోట బాలికలు సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోంది. ఉపాధ్యాయుల్లో ఐదు సంవత్సరాల కంటే తక్కువ అనుభవం ఉన్న వారు 44 శాతం మంది ఉన్నారు. నాలుగో వంతు ఉపాధ్యాయులకు మాత్రమే 6-10 సంవత్సరాల అనుభవం ఉంది. మరో నాలుగో వంతు మంది ఉపాధ్యాయులకు మాత్రం 10-15 సంవత్సరాల అనుభవం ఉంది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే ఎక్కువ అనుభవం ఉన్న ఉపాధ్యాయులు కేజీబీవీలను వదిలేసి వేరే ఉద్యోగాలు చూసుకుంటున్నారు.

వార్డెన్లు, బాలికలు ఏమంటున్నారు?

కేజీబీవీలు రెసిడెన్షియల్ పాఠశాలలే అయినప్పటికీ 58 శాతం మంది ఉపాధ్యాయులు క్యాంపస్‌లో ఉండడం లేదు. కేవలం 170 కేజీబీవీల్లో మాత్రమే వార్డెన్లు ఉన్నారు. మిగిలిన చోట్ల హాస్టళ్ల బాధ్యత ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, అసిస్టెంట్ వార్డెన్లు, కేర్‌టేకర్లు, అకౌంటెంట్లపై పడుతోంది. భర్త, ఇతర కుటుంబసభ్యులతో కలిసి హాస్టల్‌లో ఉండేందుకు వార్డెన్లను అనుమతించడం లేదు. దీంతో చాలా మంది వార్డెన్లు వేరే దారి చూసుకుంటున్నారు. తమకు రక్షణ లేదని మూడో వంతు బాలికలు వాపోయారు. విద్యార్థినుల్లో పలువురు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని నివేదిక తెలిపింది. రక్షణ, భద్రత కూడా కరువైందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

నాణ్యమైన విద్య ఎలా?

ఉపాధ్యాయుల్లో 19 శాతం మంది మాత్రమే ఫుల్ టైమ్ రెగ్యులర్ టీచర్లు. 623 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో, 70 మంది డిప్యుటేషన్‌పై పని చేసున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని నివేదిక ప్రశ్నించింది. 2019-20లో కేజీబీవీల నిర్వహణ కోసం రాష్ట్రాలకు రూ.4,443.13 కోట్లు కేటాయించగా కేవలం రూ.32.57 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయి. 2021-22లో రూ.2,466.57 కోట్లు మాత్రమే కేటాయించగా అందులో 76 శాతం నిధులు ఖర్చయ్యాయి. రాష్ట్ర స్థాయిలో నిధుల పంపిణీలో 6 నుండి 45 రోజుల జాప్యం జరుగుతోందని, ఫలితంగా అవి సరిగా వినియోగం కావడం లేదని నివేదిక వివరించింది. ఇక అనేక హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కన్పించడం లేదు. ఒకే మంచంపై ఇద్దరు ముగ్గురు బాలికలు పడుకోవాల్సి వస్తోంది. ఒక్కో గదిలో ఉంటున్న విద్యార్థినుల సంఖ్య కూడా అధికంగానే ఉంటోంది. కొన్ని కేజీబీవీ భవనాలకు సరిహద్దు గోడలు కూడా లేవు. ఒకవేళ ఉన్నా వాటి ఎత్తు తక్కువే.

సంపాదకీయం

చావులంటే 'లెక్కే' లేదా?



రాష్ట్రంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. జనాలు చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. ఆసుపత్రుల నిండా కిక్కిరిసిపోతున్నారు. డెంగీ, వైరల్, మలేరియా జ్వరాలతో బెంబేలెత్తుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే ప్రతి ఇంటిలోనూ ఒకరిద్దరు జ్వర పీడితులుంటున్నారు. గత ఐదునెలల్లో సుమారు 3వేలు డెంగీ, 6500 టైఫాయిడ్ కేసులు నమోదయ్యాయంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.ఈ జ్వరాలపై ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా! చర్యలకు పూనుకుంటున్నదా! వైద్య సిబ్బందిని సన్నద్ధం చేస్తున్నదా!

కొత్తగూడెం జిల్లాకు చెందిన 18 నెలల పాపకు మలేరియా ప్రబలింది. ఈ చిన్నారి ఐదారు రోజుల పాటు తీవ్ర జ్వరంతో బాధపడుతూ చివరకు వరంగల్ ఎంజీఎమ్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది.

> డెంగీ, మలేరియా మరణాలను వైద్య ఆరోగ్యశాఖ లెక్కల్లో చూపడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రయివేటు ఆస్పత్రుల్లో వచ్చే కేసులు, మరణాలు కూడా అసలు లెక్కల్లోకే రావడం లేదనే ఆరోపణలూ ఉన్నాయి. అవి కూడా కలిపితే కేసుల సంఖ్య రెట్టింపు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక గురుకుల హాస్టళ్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వందల మంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారు. ఇప్పటికే 36 మంది చనిపోయినట్టు తెలుస్తోంది.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న పూజ జ్వరంతో అవస్థ పడుతూ ఊరికి చేరింది. ఇంటివద్ద చికిత్స అందించినా తగ్గలేదు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే 'నాన్న నన్ను కాపాడు' అంటూ ఆ తండ్రి ఒడిలోనే తనువు చాలించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నంలో డెంగీతో ఓ చిన్నారి మృతి చెందాడు. ఇలా ఎన్నని చెప్పాలి! వైద్య సదుపాయంలేని గ్రామల పరిస్థితి మరీ అన్యాయంగా ఉంది.

ఇలా జ్వరాలకు ప్రాణాలొదులుతున్న వారు కొందరైతే.. ఆస్పత్రులకు పరుగులు పెడుతున్నవారు ఎందరో. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లోనూ వైరల్ జ్వరాలు, డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్, గ్యాస్ట్రో ఎంటెరిటిస్ కేసులు భారీగా వస్తున్నాయి. రోగుల్లో ఎక్కువగా తీవ్రమైన చలిజ్వరం, భరించలేని కీళ్లు, ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గు లక్షణాలు అగుపిస్తున్నాయి. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డెంగీ, మలేరియాతో మరణాలు కూడా నమోదవుతున్నాయి.

రాష్ట్రంలో ప్రధానంగా డెంగీ కోరలు చాస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి నుంచి ఆగస్టు4 వరకు మొత్తం 2,847 డెంగీ కేసులు నమోదయ్యాయంటే డెంగీ తీవ్రత అర్థమవుతుంది. హైదరాబాద్‌లో 1101, ఖమ్మంలో 287, మేడ్చల్‌లో 268, సూర్యాపేటలో 217 డెంగీ కేసులొచ్చాయని కొన్ని లెక్కలు చెబుతున్నాయి. అలాగే జూలై 15నాటికి 6,500 టైఫాయిడ్, 31,124 గ్యాస్ట్రో ఎంటెరిటిస్, 140మలేరియా కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో గత పదిరోజుల్లో కొత్తగా 35 డెంగీ కేసులొచ్చాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో రెండు నెలల్లో 10809 జ్వరాల కేసులు నమోదయ్యాయి.

అయితే డెంగీ, మలేరియా మరణాలను వైద్య ఆరోగ్యశాఖ లెక్కల్లో చూపడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రయివేటు ఆస్పత్రుల్లో వచ్చే కేసులు, మరణాలు కూడా అసలు లెక్కల్లోకే రావడం లేదనే ఆరోపణలూ ఉన్నాయి. అవి కూడా కలిపితే కేసుల సంఖ్య రెట్టింపు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక గురుకుల హాస్టళ్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వందల మంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారు. ఇప్పటికే 36 మంది చనిపోయినట్టు తెలుస్తోంది.

కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు, గుంతల్లో వర్షం నీరు అలాగే నిల్వ ఉండిపోతున్నాయి. పరిసరాల అపరిశుభ్రతతో దోమల బెడద పెరిగి జ్వరాలు అంటుకుంటున్నాయి. చికిత్సకోసం సర్కారు ఆస్పత్రులకు జనం పోటెత్తుండటంతో అవి రోగులతో నిండిపోతున్నాయి. అక్కడ పడకలు దొరక్కపోవడంతో దిక్కుతోచక ప్రైవేటు ఆస్పత్రులకు ఆశ్రయిస్తున్నారు. ఇలా అన్ని ఆస్పత్రుల్లో ఓపీ, ఐపీ భారీగా పెరిగి నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇక స్తోమత లేని కొందరు ఇంటి వద్దే చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించి ప్రాణాలు విడుస్తున్నారు. అయితే రాష్ట్రంలో రెండు వేల మలేరియా పీడిత గ్రామాలుగా ప్రభుత్వం ఈపాటికే గుర్తించింది. ఇందులో వెయ్యి గ్రామాలు ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి. ముందే గుర్తించినా ముందస్తు చర్యలు మాత్రం చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం.

నమోదవుతున్న జ్వరాల సంఖ్య పరిశీలిస్తే ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి పెట్టడం లేదనేది స్పష్టం. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి 45 రోజులకు ఫాగింగ్ చేయాల్సి వుంది. డెంగీ ప్రభావిత జిల్లాల్లోనైతే ఇంతకన్నా తక్కువ వ్యవధిలోనే ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయాలి. ఈ విషయాన్ని ప్రజారోగ్య శాఖ పూర్తిగా విస్మరించింది. ఇక పల్లెల్లో నిధుల్లేక పారిశుద్ధ్య పనులు అటకెక్కాయి. కనీసం బ్లీచింగైనా వేసే స్థితి లేదు. పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్స్‌లో మందులు కూడా ఉండటం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ఆరోగ్య శాఖ ముందస్తు కార్యా చరణ చేపట్టకపోవడం, కనీస ఔషధాలు అందుబాటులో ఉంచుకోకపోవడమే సమస్య తీవ్రతకు ప్రధాన కారణం. ఇప్పటికైనా సర్కారు ప్రజారోగ్య శాఖను అప్రమత్తం చేయాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

ఒక్కటై సాధిద్దాం!

వలసవాదం ఓడి
స్వాభిమానం నెగ్గి
నెత్తురు చిందించిన
ఉద్యమ గర్వం
మూడు రంగులై ఎగిరి
నింగికి ఎగిసి
ప్రజలే ప్రభువులన్న ఆశయాల
రాజ్యాంగాన్ని
అందలమెక్కించుకొన్నాక



స్వాతంత్రం మూన్నాళ్ళ
ముచ్చటని
అతివలపై ఆగని అత్యాచారాలు
ఆర్తనాదాలతో
ఆక్రోశిస్తూ చెప్పాయి
తెల్లతోలు నల్లతోలు
అయిందంతే!
సగటు భారతీయుడి
అవలక్షణాలు
దేశ ముఖచిత్రాన్ని క్రమంగా
మార్చాయి
అవినీతి వ్యవస్థ కుల గురువై
కులమత ప్రాంతాలు
వేరు పురుగై
భిన్నాభిప్రాయాలు
అడ్డు గోడలై
భిన్నత్వంలో ఏకత్వం
పగటి కలై
చూపులు ముందుకి
నడక వెనక్కి
అన్నట్టు మన ప్రగతి
కదులుతోంది...
ఆర్థిక అసమానతలు
అధిక జనాభా
ఇదే ఇన్నాళ్ళ ప్రగతి!
జెండా పండుగ రోజు
నాటి వీరుల్ని
స్మరిద్దాం! అవరోధాల్ని
అధిగమించి
అడుగుముందుకేద్దాం

- భీమవరపు పురుషోత్తమ్
9949800253

రష్యాపై ఎదురుదాడి : ఉక్రెయిన్‌కు పుతిన్ హెచ్చరిక!



ఎం కోటేశ్వరరావు
8331013288

ఉక్రెయిన్‌పై 2022లో రష్యా ప్రారంభించిన సైనికచర్యకు 900 రోజులు పూర్తయ్యాయి. తాజా పరిణామం ఏమంటే తమ సేనలు రష్యాలోని కురుస్క్ ప్రాంతంలో వెయ్యి చదరపు కిలోమీటర్ల మేరకు ఆక్రమించుకున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు.విస్తీర్ణం ఎంత అనే దాని మీద భిన్న కథనాలు వచ్చాయి. తమ భద్రత కోసమే ఈ దాడులన్నాడు. రష్యా ప్రభుత్వం అక్కడి జనాభాను ఇతర ప్రాంతాలకు తరలించింది. తగిన శాస్తి అనుభవించటానికి ఉక్రెయిన్ సిద్ధంగా ఉండాలని రష్యా అధినేత వ్లదిమిర్ పుతిన్ హెచ్చరించాడు. ఇప్పటి వరకు ఆత్మరక్షణకే పరిమితమైన ఉక్రెయిన్ తన బలాలన్నింటినీ కూడగట్టుకొని ఈ దాడి ద్వారా సాధించేదేమిటి, ఆక్రమించుకున్న ప్రాంతాలను ఎంతకాలం నిలుపుకుంటుందన్నది ఒక ప్రశ్న. ఈ పరిణామం సంక్షోభ తీరుతెన్నులనే మార్చివేసిందా అన్న రీతిలో మథనం జరుగుతోంది. కొందరు వర్ణిస్తున్నట్లు నాటకీయంగా, ఆకస్మికంగా జరిగిన ఈ దాడితో రష్యా ఆశ్చర్యపోయిందా? ఏ మాత్రం పసిగట్టలేదా? ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున సిబ్బందిని, సాయుధ వాహనాలను తరలిస్తున్నట్లు రష్యా మిలిటరీ ప్రకటించింది. నలభై కిలోమీటర్ల వెడల్పున పన్నెండు కిలోమీటర్ల మేరకు ఉక్రెయిన్ సేనలు చొచ్చుకొని వచ్చాయని 28 జనావాసాలు ఆ ప్రాంతంలో ఉన్నట్లు మొత్తం లక్షా 80వేల మంది పౌరులకుగాను లక్షా 21 వేల మందిని వేరే ప్రాంతాలకు తరలించినట్లు కురుస్క్ గవర్నర్ సోమవారం నాడు ప్రకటించాడు. ఉక్రెయిన్ సేనల నష్టాలు పెరుగుతున్నాయని, పోరుకు సిద్ధంగా ఉన్న దళాలన్నింటినీ జెలెన్‌స్కీ సరిహద్దులకు తరలిస్తున్నాడని, తగిన శాస్తి అనుభవిస్తారని పుతిన్ టీవీ ప్రసంగంలో చెప్పాడు. అయితే కురుస్క్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న ఉక్రెయిన్ భూభాగంలో ఉన్న జనాన్ని కూడా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు.ప్రస్తుతం ఐరోపాలో అతి పెద్దదైన ఉక్రెయిన్ జపోర్‌ఝియా అణువిద్యుత్ కేంద్రం రష్యా అదుపులో ఉంది. మూతపడి ఉన్న ఆ కేంద్రంలో మంటలు చెలరేగాయి. దానికి కారకులు మీరే అంటూ ఉక్రెయిన్-రష్యా పరస్పరం ఆరోపించుకున్నాయి. అయితే ఎలాంటి అణుధూళి వెలువడలేదని, మంటలను ఆర్పివేసినట్లు వార్తలు. మరోవైపున ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఉద్రిక్తతలు సడలటానికి మూడు సూత్రాలను పాటించాలని ఈ వివాదంలో తటస్థంగా ఉన్న చైనా సూచించింది.యుద్ధరంగాన్ని విస్తరించకుండా,పోరు మరింతగా దిగజారకుండా చూడటంతో పాటు ఏ పక్షమూ మంటను ఎగదోయవద్దని పేర్కొన్నది. తాము ఏ పక్షానికీ మారణాయుధాలను అందించటం లేదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పాడు.

తనకు వ్లదిమిర్ పుతిన్,ఉత్తర కొరియా నేత కిమ్ బాగా తెలుసునని, వారిద్దరూ ఎంతో హుందా అయినవారని, ఉక్రెయిన్ పోరుకు కారకుడు అధ్యక్షుడు బైడెన్ అని డోనాల్డ్ ట్రంప్ తాజాగా ఆరోపించాడు. అతను గెలిచి ఉండకపోతే పోరు వచ్చేదే కాదన్నాడు. 'ఎక్స్' అధినేత ఎలన్ మస్క్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పుతిన్‌తో తనకు బలమైన సంబంధాలున్నందున తానైతే వివాదాన్ని నివారించి ఉండేవాడినని మరోమారు అన్నాడు.ట్రంప్ చెప్పింది నిజమే అని ఎలన్ మస్క్ అన్నాడు. ఉక్రెయిన్ మీద దాడి చేయవద్దని, అది నీవల్ల కాదని తాను పుతిన్‌తో చెప్పానని అయితే తనకు మరొక మార్గం లేదని అన్నాడని, కాదు మార్గం ఉందని తాను చెప్పినట్లు ట్రంప్ వెల్లడించాడు.తాను ఎన్నికైతే అధికారం చేపట్టకముందే 24 గంటల్లో వివాదాన్ని పరిష్కరిస్తానని కూడా పునరుద్ఘాటించాడు. తాను ఎన్నికైతే ఉక్రెయిన్‌కు సాయం కొనసాగిస్తాననే హామీ ఇవ్వలేనని గతేడాది మేనెలలోనే ట్రంప్ బహిరంగంగా చెప్పాడు. క్రిమియా, డాన్‌బాస్క్ ప్రాంతాలను రష్యాకు అప్పగిస్తే వెంటనే సైనికచర్య ముగుస్తుందని ప్రైవేటు సంభాషణల్లో ట్రంప్ చెబుతున్నాడు.

తమకు పూర్తి స్థాయిలో గగనతల రక్షణ వ్యవస్థలను అందించాలని మిత్రదేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశాడు.పోరు దీర్ఘకాలం సాగుతుందని, కష్టతరంగా ఉంటుందని ఉక్రెయిన్ మాజీ మిలిటరీ అధికారి ఒకడు చెప్పాడు.రష్యా ప్రాంతంపై జరుగుతున్న దాడిలో తొమ్మిదంతస్తుల భవనం మీద పడిన ఉక్రెయిన్ క్షిపణి కారణంగా 13 మంది గాయపడినట్లు తప్ప ప్రాణనష్టం గురించి ఇంతవరకు ఇతరంగా వార్తలు రాలేదు. తాము నాలుగు ఖండాంతర క్షిపణులను, 14డ్రోన్లను కూల్చివేయటంతో పాటు చొరబాటును నిలువరించినట్లు రష్యా ప్రకటించింది.సైనిక చర్య ప్రారంభమైన తరువాత తమ గడ్డపై కొన్ని సందర్భాల్లో ఎదురుదాడులు చేసినా రష్యా భూభాగంపై దాడికి దిగటం ఇదే ప్రథమం. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని ఐదోవంతు ప్రాంతం రష్యా లేదా దాని అనుకూల శక్తుల ఆధీనంలో ఉంది. దాన్ని విడిపించుకొనేందుకు ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలను రష్యా తన ఆధీనంలోకి తెచ్చుకుంటున్నది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను దెబ్బతీసి వెన్ను విరుస్తున్నది.అమెరికా, ఇతర నాటో దేశాలు అందిస్తున్న వందల కోట్ల డాలర్లు, టన్నుల కొద్దీ ఆయుధాలు దేనికీ కొరగాకుండా పోతున్నాయి. ఆగస్టు ఐదవ తేదీ నుంచి జెలెన్‌స్కీ సేనలు దాడులను ప్రారంభించినప్పటికీ రష్యన్లు ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. వ్యూహాత్మకంగా రానిచ్చారా, పసిగట్టలేకపో యారా లేక తగిన సన్నాహాలు లేవా? బాగా లోపలకు రానిచ్చి చుట్టు ముట్టాలన్న ఎత్తుగడ కూడా ఉందంటున్నారు. గతేడాది అక్టోబరులో చీమ చిటుక్కుమన్నా పసిగట్టే యంత్రాంగం, నిఘావున్న ఇజ్రాయిల్ కూడా ఇనుపకంచెను బద్దలుకొట్టి తమ భూభాగంలోకి వచ్చి దాడి చేయటం, అనేక మందిని హతమార్చి, కొందరిని బందీలుగా పట్టుకుపోయిన హమాస్ సాయుధుల చర్యలను పసిగట్టలేక పోవటాన్ని చూశాము. ఇప్పటికీ ఎలా జరిగిందో చెప్పలేకపోతున్నది. దీని అర్థం ఇజ్రాయిల్ మిలిటరీ కంటే హమస్ గొప్పదనా? అలాగే రష్యన్లు ఆదమరచి ఉన్న సమయంలో ఉక్రెయిన్ కూడా ఈ దాడికి పాల్పడి ఉండవచ్చు. పెద్దగా ఆయుధాలు లేని కాపలాదారులు, పదాతి దళాలు తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకొని గతంలో మాదిరి చిన్న చిన్న బృందాలకు బదులు భారీ సంఖ్యలో వారం రోజుల క్రితం పలు వైపుల నుంచి మెరుపుదాడులు చేసినట్లు చెబుతున్నారు. పెద్ద సంఖ్యలో డ్రోన్లతో పదివేల మంది సైనికులు ఈ దాడిలో పాల్గొన్నట్లు, రష్యన్ డ్రోన్లను పనికిరాకుండా చేసినట్లు పరిశీలకులు చెబుతున్నారు. యుద్ధవిమానాలు, హెలికా ప్టర్లతో దాడిని నిలువరించినట్లు, నాలుగు రోజుల్లో 945 మంది ఉక్రెయిన్ సైనికులను హతమార్చినట్లు రష్యా చెబుతున్నది. రష్యా-ఉక్రెయిన్ మధ్య 1,974కిలో మీటర్ల భూ, 321కిలో మీటర్ల సముద్ర సరిహద్దు ఉంది. ఇంతపొడువునా సేనలను మోహరించటం ఏ దేశానికీ సాధ్యం కాదు. ఈ కారణంగానే కేంద్రీకరణ తక్కువగా ఉన్న కురుస్క్ ప్రాంతాన్ని ఉక్రెయిన్ ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రాంతం మాస్కోకు



530కిలో మీటర్ల దూరంలో ఉంది. అక్కడ రష్యానుంచి ఐరోపాకు సరఫరా చేసే సుదఝా సహజవాయు పంప్ స్టేషన్ తప్ప ఇతరంగా ముఖ్యమైనవేవీ లేవు.దాన్ని ముట్టడించేందుకు ఉక్రెయిన్ చూస్తున్నది.

ఉక్రెయిన్ దాడితో ఏం జరిగింది? ఏం జరగనుందన్నది చర్చ. ఉక్రెయిన్‌లోని డాంటెస్క్ ప్రాంతంపై కేంద్రీకరించి ముందుకు సాగుతున్న రష్యా సహజంగానే తన బలగాలను కురుస్క్‌వైపు కేంద్రీకరిస్తుంది. రష్యా మిత్రదేశమైన బెలారస్ మిలటరీ ఉక్రెయిన్‌తో ఉన్న తమ సరిహద్దులో బలగాలను కేంద్రీకరిస్తున్నట్లు సంకేతాలు పంపింది. కురుస్క్ మీద దాడి సందర్భంగా ఉక్రెయిన్ తమ గగనతలాన్ని అతిక్రమించిందని బెలారస్ నేత అలెగ్జాండర్ లుకషెంకో పేర్కొన్నాడు. తమ దళాలు అనేక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు కూడా చెప్పాడు. ఇది తమను రెచ్చగొట్టటం తప్ప మరొకటి కాదని, తిప్పికొడతామని రక్షణ మంత్రి ప్రకటించాడు. అంటే జెలెన్‌స్కీ సేనలు పూర్తిగా రష్యా మీద కేంద్రీకరించటం సాధ్యం కాదు. ఇది కూడా రష్యా ఎత్తుగడల్లో భాగమే అన్నది స్పష్టం.ఎవరి తురుపు ముక్కలను వారు ప్రయోగిస్తారు, యుద్ధంలో ఏదైనా జరగవచ్చు. తాజా దాడి రష్యాతో

> తనకు వ్లదిమిర్ పుతిన్,ఉత్తర కొరియా నేత కిమ్ బాగా తెలుసునని, వారిద్దరూ ఎంతో హుందా అయినవారని, ఉక్రెయిన్ పోరుకు కారకుడు అధ్యక్షుడు బైడెన్ అని డోనాల్డ్ ట్రంప్ తాజాగా ఆరోపించాడు. అతను గెలిచి ఉండకపోతే పోరు వచ్చేదే కాదన్నాడు. 'ఎక్స్' అధినేత ఎలన్ మస్క్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పుతిన్‌తో తనకు బలమైన సంబంధాలున్నందున తానైతే వివాదాన్ని నివారించి ఉండేవాడినని మరోమారు అన్నాడు.ట్రంప్ చెప్పింది నిజమే అని ఎలన్ మస్క్ అన్నాడు. ఉక్రెయిన్ మీద దాడి చేయవద్దని, అది నీవల్ల కాదని తాను పుతిన్‌తో చెప్పానని అయితే తనకు మరొక మార్గం లేదని అన్నాడని, కాదు మార్గం ఉందని తాను చెప్పినట్లు ట్రంప్ వెల్లడించాడు.తాను ఎన్నికైతే అధికారం చేపట్టకముందే 24 గంటల్లో వివాదాన్ని పరిష్కరిస్తానని కూడా పునరుద్ఘాటించాడు.

బేరసారాలాడేందుకు జెలెన్‌స్కీ వేసిన ఎత్తుగడగా కూడా కొందరు వర్ణిస్తున్నారు. సోమవారం నాడు పుతిన్ కూడా అదే చెప్పాడు. శాంతి చర్చలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో తన పశ్చిమ దేశాల యజమానుల సాయంతో పరిస్థితిని మెరుగుపరచుకొనే ఎత్తుగడ ఇది అన్నాడు. ఒక వేళ ఉక్రెయిన్ పరాభవం పాలైతే దానికి కొత్తగా పోయేదేమీ లేదు.రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా గడ్డ మీద 900 రోజులు సాగిన మిలిటరీ చర్య లేదా యుద్ధం ఇది తప్ప మరొకటి లేదు. రష్యాను ఓడించేందుకు మనమెందుకు ఉక్రెయిన్‌కు సాయం చేయాలి, దానివలన మనకొచ్చే లాభం ఏమిటన్న ప్రశ్న అమెరికాలో తలెత్తుతున్నది. నవంబరులో జరిగే అధ్యక్ష, ఇతర ఎన్నికల్లో ఈ అంశాన్ని ముందుకు తెచ్చి లబ్ది పొందేందుకు రిపబ్లికన్లు, డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నారు. ట్రంపు గెలిస్తే తాము మునిగినట్లే అని ఉక్రెయిన్ భయపడుతున్నది.

డెమోక్రాట్లు గెలిచినా ఎంత మేరకు, ఎంతకాలం మద్దతు ఇస్తారన్నది సందేహమే. ఉక్రెయిన్ నాటోలో చేరకూడదన్నది రష్యా ప్రధానమైన షరతు. దానికి అమెరికా, ఇతర నాటో దేశాలు ససేమిరా అంటున్నాయి. రష్యా సైనిక చర్యవెనుక ఉన్న కీలక అంశమిదే. క్రిమియాతో పాటు స్వాతంత్ర్యం ప్రకటించుకున్న, రష్యా ప్రభావంలో ఉన్న ప్రాంతాలన్నింటినీ తమకు అప్పగించి సార్వభౌమత్వానికి హామీ ఇవ్వాలని ఉక్రెయిన్ కోరుతున్నది. యుద్ధ సమయంలో శత్రు సంహారణకంటే ముందు నిజం చచ్చిపోతుంది. రష్యా మిలిటరీ చర్య ప్రారంభించిన నాటి నుంచి పశ్చిమదేశాల మీడియా ప్రచారం అంతా పుతిన్ సేనల ఓటమి ఈ క్షణమో మరో క్షణంలోనో జరగబోతోదని గత 900 రోజులుగా చెబుతూనే ఉంది. అదే మాదిరి పుతిన్ కూడా కొద్ది రోజుల్లోనే జెలెన్‌స్కీని తన కాళ్ల వద్దకు రప్పించుకుంటానని చెప్పాడు. రెండూ జరగలేదు. దాడుల పద్ధతులు, ఎత్తుగడలూ మారాయి.ఇంతవరకు ఎటువైపు ఎంత మంది మరణించిందీ ఎవరూ నిజం చెప్పటం లేదు.కురుస్క్ ప్రాంతం నుంచి ఈ ఏడాది తమ మీద రెండువేల సార్లు వైమానిక దాడులు జరిపినట్లు ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. ఉక్రెయిన్ తాజా దాడితో పెను మార్పులు వచ్చే అవకాశాలు దాదాపు ఉండకపోవచ్చు.

నశీర్ అహ్మద్ 'మాగ్నాకార్టా'

"భారత స్వాతంత్రోద్యమం : తెలంగాణ ముస్లిం యోధులు"




ప్రతాపనేని రామ కోటేశ్వరరావు


సయ్యద్ నశీర్ అహ్మద్ కలం నుండి వెలువడిన "భారత స్వాతంత్ర్యోద్యమం-తెలంగాణ ముస్లిం యోధులు"అనే 352 పుటల గ్రంథాన్ని ప్రచురించారు. మధ్య యుగాల చరిత్ర గురించి ప్రముఖ చరిత్ర పరిశోధకుడు డాక్టర్ రామ్ పునియాని, స్వాతంత్రోద్య మంలో పాల్గొన్న ముస్లింవీరుల గురించి సయ్యద్ నశీర్ అహ్మద్ సాధికారికంగా చెప్పగలరన్నారు. ప్రత్యేకంగా ఈ పుస్తకం తెలంగాణ సమాజం నుండి వచ్చిన వారైనా, ఇతరత్రా వేరే ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి ఇదే తమ మాతృభూమిగా భావించిన వందలాది ముస్లిం యోధులను మనకు పరిచయం చేసింది. ఆ యోధులు హిందువులైనా, ముస్లింలైనా వారి జ్ఞాప కాలు నేటి తరానికి అందుబాటులో తేవడం పుస్తకం ప్రత్యేకత. తెలంగాణకు సంబంధించినంత వరకు ఈ పుస్తకం ఆ కొరత తీర్చింది. నశీర్ అహ్మద్ ఈ పుస్తకంలో ముస్లిం వీరులకే పరిమితం కాకుండా ఆయా ఉద్యమాల్లో పాల్గొన్న అనేకమంది హిందూ వీరులను కూడా మనకు పరిచయం చేశారు.

స్వతంత్ర భారతావని చరిత్రలో ముస్లింవీరుల పాత్రకు సరైన ప్రాధాన్యత, గౌరవం దక్కలేదన్న భావం నశీర్‌కుండేది. ఈ విషయంలో వామపక్షాలు, వామపక్షవాదులు కూడా నిర్లక్ష్య వైఖరినే ప్రదర్శించాయని అతను భావించేవాడు. కాంగ్రెస్ పార్టీ వంటి లౌకిక పార్టీలన్నీ ముస్లిం సమాజాన్ని ఓటు బ్యాంకుగా పరిగణించటం మొదలు పెట్టాయని భావించాడు. ఇది మెజారిటీ హిందూ సమాజానికి తామే అధినాథులమని చెప్పుకునే ఆరెస్సెస్ పరివారానికి అందివచ్చిన అవకాశమైంది. ముస్లిం సమాజం ఆర్థిక స్థితిగతుల మీద, వారి విద్య, ఉపాధి కల్పన మీద ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి ప్రవేశం మొదలగు విషయాలను పరిశీలించి వారి పురోభివృద్ధి కోసం తగు సూచనలు చేయడానికి సచార్ కమిటీని ఆనాటి కేంద్ర ప్రభుత్వం నియమించింది. కమిటీ రిపోర్టు ప్రకారం కొన్ని రంగాల్లో ముఖ్యంగా, ప్రభుత్వ ఉద్యోగాలలో, ముస్లిం సమాజం దళిత వర్గాల కన్నా వెనుకబడి ఉండటం గమనంలోకి తీసుకోవాలి. విద్య తదితర రంగాలలో కూడా పూర్తి వెనుకబాటుకు గురయ్యారని ఆ నివేదిక పేర్కొంది.

ఈ నేపథ్యంలో నశీర్ అహమ్మద్‌కు ముస్లింలలో ఎందరో యోధులు స్వాతంత్ర్య సంగ్రామంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన విషయాలు 'టైం మిషన్'లోలా కండ్లముందు కదలాడింది. అది అతనిని భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర రచనకు, అందులో ముస్లిం సమాజం చేసిన అసమాన పోరాటాలు, త్యాగాల గురించి రాయడానికి పురికొల్పింది. కొందరు వ్యక్తులు ఒక సమూహంగా లేదా ఆర్థిక, అంగబలమున్న పెద్ద పెద్ద పరిశోధనా/ ప్రచురణ సంస్థలో లేదా విశ్వవిద్యాలయాలలోని చరిత్ర పరిశోధనా విభాగాలో చేయాల్సిన పనిని ఒక్కడే తలకెత్తుకున్నాడు. అతని కుటుంబ ఆర్థిక వనరులు అంతంత మాత్రమే అయినా వెరవలేదు. ఒకసారి తన గమ్యం నిర్ణయించుకున్న తరువాత వెనుతిరిగి చూడలేదు. ఎంత శ్రమకైనా ఓర్చుకున్నాడు. అంతటి కఠోర దీక్షతో మరుగున పడిన ఎందరో వీరులను మన కండ్లముందు సాక్షాత్కారింప జేసాడు. పలు సంస్థలు, జర్నలిస్టు మిత్రుల సహకారంతో, సహాయంతో ఆ మహానుభావుల వందలాది ఊహ చిత్రాలను సేకరించి మనకు అందించాడు. ఈ విషయ సేకరణ, పుస్తక ప్రచురణ ఒక ఎత్తు అయితే వాటిని ప్రజలకు పరిచయం చేయడంలో కూడా ఒక విధంగా ఒంటరి పోరాటమే చేసాడు. పుస్తక ప్రదర్శనలు, సమయోధుల చిత్రపటాల ప్రదర్శనలు, సెమినార్‌లు, సభలు, సమావేశాలు ఒకటేమిటి అన్ని మార్గాల్లో ఆ రచనలను భారతదేశంలోనే కాదు, విదేశాలలోని ప్రజల వద్దకు తీసుకెళ్లాడు. భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని ప్రధాన నగరాల్లో ఏదో ఒక కార్యక్రమం నిర్వహించి భారత స్వాతంత్ర్య సంగ్రామం చరిత్రను, చారిత్రక సంఘటనలను, అందులో ముస్లిం వీరుల ఘన చరిత్రను ప్రస్తుత తరానికి పరిచయం చేశాడు, చేస్తున్నాడు.

ఇప్పటివరకు భారత స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల పాత్ర గురించి దాదాపు 24 పుస్తకాల వరకు మనకు అందించారు. ఈ గ్రంథాలు చాలావరకు ఆంగ్లం, హిందీ, ఉర్దూ, తమిళం, గుజరాతీ, కన్నడం భాషల్లో అనువదించబడి ప్రచురితమయ్యాయి. ఈ గ్రంథాలు చదివితే ముస్లిం సమాజం నుండి ఎందరు వీరులు మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారో మనకు అర్థం అవుతుంది. ఇదే సమయంలో ఇంకో విషయం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజు తామే దేశ భక్తులం మిగతా వారంతా దేశ ద్రోహులు అని రోజూ అబద్ధ ప్రచారాలతో ఊదరగొట్టే సంఘ్ పరివార్ స్వతంత్ర పోరాటంలో ఏ ఒక్కరోజు, ఏ ఒక్క నిమిషం పాల్గొనలేదు. అయినా వర్తమాన భారతంలో పరివారం నాయకులు ప్రజలను మతం మత్తులో ముంచి హేతుబద్ధ ఆలోచనలకు ఆస్కారం లేకుండా చేస్తున్నారు. దీనికి తోడు ప్రజలను కులాల వారిగా, ప్రాంతాల వారీగా విడదీసి తమలో తాము కొట్లాడుకునేలా చేస్తున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కుల మత ప్రాంతీయతత్వాలకు అతీతంగా యువతను చైతన్యపరిచేందుకు వాస్తవ చారిత్రక పరిస్థితు లను ప్రజానీకానికి తెలియ పరిచేందుకు నశీర్ రచనలు తోడ్పడతాయనడంలో ఎటువంటి సందేహంలేదు. ఈ రోజు రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాదు యావత్ భారతదేశంలో కూడా మాతృభూమి విముక్తి కోసం సాగిన స్వాతంత్ర్య పోరాటంలో కాని, అన్యాయానికి వ్యతిరేకంగా జరిగిన వందలాది పోరాటాలలో పాల్గొన్న లక్షలాది ముస్లిం వీరుల గురించి గానీ, సాధికారికంగా ఆధారాలతో సహా చెప్పగల వ్యక్తి అనుకోవచ్చు.





> ఈ రోజు తామే దేశ భక్తులం మిగతా వారంతా దేశ ద్రోహులు అని రోజూ అబద్ధ ప్రచారాలతో ఊదరగొట్టే సంఘ పరివారం స్వతంత్ర పోరాటంలో ఏ ఒక్కరోజు, ఏ ఒక్క నిమిషం పాల్గొనలేదు. అయినా వర్తమాన భారతంలో పరివారం నాయకులు ప్రజలను మతం మత్తులో ముంచి హేతుబద్ధ ఆలోచనలకు ఆస్కారం లేకుండా చేస్తున్నారు. దీనికి తోడు ప్రజలను కులాల వారిగా, ప్రాంతాల వారీగా విడదీసి తమలో తాము కొట్లాడుకునేలా చేస్తున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కుల మత ప్రాంతీయతత్వాలకు అతీతంగా యువతను చైతన్యపరిచేందుకు వాస్తవ చారిత్రక పరిస్థితులను ప్రజానీకానికి తెలియ పరిచేందుకు నశీర్ రచనలు తోడ్పడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

"భారత స్వాతంత్రోద్యమం- తెలంగాణ ముస్లిం యోధులు" పుస్తకం గురించి. బీజ రూపంలో ఇంతకు ముందు రాసిన తన పుస్తకాలలో తెలంగాణా ముస్లిం యోధులలో కొందరి గురించి నశీర్ అహమ్మద్ ప్రస్తావించారు. స్వాతంత్ర్యానికి పూర్వం భారత దేశం బ్రిటిష్ ఇండియాగా, స్థానిక సంస్థానాలుగా విభజించబడి విభిన్న రాజుల ఏలుబడిలో ఉన్నది. కొన్ని సంస్థానాలు హిందూ రాజుల ఏలుబడిలో, మరికొన్ని సంస్థానాలు ముస్లిం రాజుల ఏలుబడిలో ఉన్నాయి. అప్పటి హైదరాబాద్ సంస్థానం (రాజ్యం) ముస్లిం నవాబైన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆధీనంలో ఉంది. ఇది స్వాతంత్ర పూర్వ భారత దేశంలో అతి పెద్ద సంస్థానం. ఆసఫ్ జాహి వంశీయులు హైదరాబాద్ రాజ్యాన్ని 1724 లో ఏర్పాటు చేసిన తర్వాత భారతదేశంలో అతి పెద్ద సంస్థానంగా అవతరించింది. ఆ తరువాత కాలంలో ఈస్టిండియా కంపెనీ అధికారం బాగా స్థిరపడుతున్న కాలంలో అధికారంలోకి వచ్చిన నిజాం వంశపు రాజులు రకరకాల రాజీల కింద శ్రీకాకుళం నుండి గుంటూరు వరకు, ఆ తర్వాత దత్తమండలంగా ప్రసిద్ధిచెందిన బళ్లారి జిల్లాతో సహా ఇప్పటి రాయలసీమను బ్రిటిష్ వారికి ధారాదత్తం చేశారు. అదే సందర్భంలో బ్రిటిష్ వారికి నమ్మకమైన మిత్రులుగా నిజాం నవాబులు రూపాంతరం చెందారు. స్వాతంత్ర్య ఉద్యమగాలులు భారతదేశమంతా ఉధృతంగా వీస్తున్నాయి.అవి సంస్థానాల ప్రజలను కూడా ప్రభావితం చేయడం మొదలుపెట్టాయి. నిజాం లొంగుబాటు విధానాలకు వ్యతిరేకంగా కులమతాలకతీతంగా హిందూ ముస్లింలు సమైక్యంగా ఉద్యమించిన చరిత్రను, అందులో కొందరు రాజ కటుంబీకులు కూడా పాల్గొని దీర్ఘకాలం ఖైదీలుగా బంధించబడిన చరిత్రను నశీర్ ఈతరానికి తెలియజేయడం అభినందనీయం.

మరీ ముఖ్యంగా నిజాం దర్బార్‌లో పనిచేస్తున్న నూరల్ ఉమ్రా బహదూర్, రాజ కుటుంబీకుడైన మీర్ గోహర్ అలీఖాన్, బ్రిటిష్ రెసిడెంట్ మీద సాహసోపేతమైన దాడి చేసిన పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ లాంటి త్యాగధనుల చరిత్ర నేటితరం తెలుసుకోవాలి. ఈ తుర్రేబాజ్ ఖాన్ సాహసోపేతమైన చర్య కారణంగానే ఇప్పటికీ "నువ్వేమైనా తురుంఖాన్ వా" అనే నానుడి తెలంగాణ ప్రజల నోళ్లలో నానుతూ ఉంది. వీరే కాకుండా స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న సయ్యద్ బద్రుల్ హసన్, మరో నెల రోజుల్లో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి ముందు రజాకార్ మూకల క్రూరమైన దాడిలో మృతి చెందిన 'ఇమ్రోజ్ ' ఉర్దూ దినపత్రిక ప్రచురణకర్త, సంపాదకులు షోయబుల్లాఖాన్ చరిత్రను మరోసారి గుర్తు చేశారు. సంస్థానంలో జరిగిన బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమం కానీ, స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం కొరకు జరిగిన ఉద్యమం కానీ, భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తి కొరకు, జమీందార్ల, జాగీర్ దారుల పీడనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో కానీ కుల మతాల ప్రసక్తి లేకుండా అందరు భుజం భుజం కలిపి పోరాడిన సంగతిని సోదాహరణంగా తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సంస్థానంలో రాజు ముస్లిం మతానికి చెందిన వాడనే విషయం పరిగణనలోకి తీసుకుంటే కానీ మనకు న్యాయం కోసం, స్వాతంత్ర్యం కోసం ముస్లిం వీరుల త్యాగాలు అర్థం కావు.

కట్టుకథలు, పుకార్లు రాజ్యమేలుతున్న నేటి కలుషిత వాతావరణంలో "భారత స్వాంత్ర్యోద్యమం: తెలంగాణ ముస్లిం యోధులు" చరిత్ర పుస్తకం రావడం ముదావహం.ఈ పుస్తకాన్ని ముఖ్యంగా హిందూ,ముస్లిం తారతమ్యం లేకుండా యువకులంతా చదివి చరిత్రను సరైన రీతిలో అర్థం చేసుకోవాలి.

సెల్ : 9490300280

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం ఆగస్టు 14 2024 www.navatelangana.com

నార్సింగి కమిషనర్‌కు సన్మానం



నవతెలంగాణ-గండిపేట్

నార్సింగ్ మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణమోహన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. మంగళవారం నార్సింగ్ మున్సిపాలిటీ కమిషనర్ ఛాంబర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శాతం అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కమిషనర్‌ను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిషనర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజలకు ప్రజా పాలన అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుద్దు కిరణ్‌కుమార్, చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్ చైర్మెన్ విజయ్‌బాబు, వైస్ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు వినోద్‌కుమార్, నాయకులు వేణుగౌడ్, రాము, వెంకటేష్, ప్రభు, మహేందర్‌గౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్, గాంధీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు స్వాగతం



నవతెలంగాణ- గండిపేట్

నగరంలోని ట్యాంక్ బాండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మందకృష్ణమాదిగకు బండ్లగూడ స్వాగతం పలికేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్లారు. బండ్లగూడ మాజీ సర్పంచ్ గంగాని హరికృష్ణ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్స్ అమలు విషయంలో మందకృష్ణ చేసిన త్యాగం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమం నాయకులు మహేందర్‌మాదిగ, దళిత సంక్షేమ సంఘం నాయకులు యాదయ్య, పెంటయ్య, రాములు, అర్జును, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని 40 మేకలు మృత్యువాత



నవతెలంగాణ-ధరూర్

రైలు ఢీకొని 40 మేకలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన వికారాబాద్ జిల్లా ధరూర్ రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. బాధితులు కిష్టిబాయ్, పుల్‌సింగ్ నాయక్, చంద్రిబాయ్, బాలరాజు, రమేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం రోజు వారిగా 70 మేకలతో మేపడానికి వెళ్లారు. ఇంటి వచ్చినప్పుడు అడవి పంది రావడంతో భయంతో మేకలు పరుగులు తీశాయి. అదే సమయంలో సాయంత్రం 6 గంటల సమయంలో రైలు రావడంతో వాటిని ఢీకొన్నాయి. దీంతో సుమారు 40 మేకలు మృత్యువాత పడ్డాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

నేడు మండలానికి రానున్న తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-బొంరాస్‌పేట్

కొడంగల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి బుధవారం బొంరాస్‌పేట్ మండలంలో పర్యటిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలుగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాందర్‌పూర్, కొత్తూరు, లింగనపల్లి, గ్రామాలలో జరిగే గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

డివిజన్ అభివృద్ధికి కృషి



- కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

నవతెలంగాణ-గండిపేట్

మున్సిపల్ కార్పొరేషన్ ఏడో డివిజన్ అభివృద్ధికి తాము కషి చేస్తామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ కార్పొరేషన్‌లోని ఏడో డివిజన్ పద్మశ్రీ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఉమామహేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాలనీలో సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చేందుకు నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. కాలనీ అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన కొత్త కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులుగా రాజశేఖర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సతీష్, సావర్కర్, పవన్‌కుమార్, రవికిరణ్, సాయి ఈశ్వరరావు, మల్లారెడ్డి, మునావర్‌లను ఎన్నుకున్నారు.

కలెక్టరేట్‌లో.. ధరణి దందా..!

ఏసీబీకి చిక్కిన అదనపు కలెక్టర్, సీనియర్ అసిస్టెంట్



- అర్ధరాత్రి వరకు బేరాసారాలు
- అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డిపై కొంత కాలంగా అవినీతి ఆరోపణలు
- జిల్లాలో వివిధ శాఖల నుంచి నెలవారి వసూళ్లు
- ఆరోపణలు, ఫిర్యాదులపై ఉన్నతాధికారి నిర్లక్ష్యం
- 14 గుంటల భూమి క్లియరెన్స్‌కు రూ.8లక్షలు డిమాండ్
- ఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితుడు
- ఇద్దరు అరెస్టు, అనంతరం వారి నివాసాల్లో సోదాలు

రంగారెడ్డి కలెక్టరేట్‌లో ధరణి దందా అనేదానికి జిల్లాలో ఉన్నత స్థాయి అధికారిపై ఏసీబీ దాడులతో తేటతెల్లమవుతోంది. గతంలో పలువురు కలెక్టర్లపై కూడా ఆరోపణలు వచ్చాయి. ఇద్దరు కలెక్టర్లను సైతం ప్రభుత్వం మందలించి వారిపై చర్యలకు పూనుకుంది. కలెక్టరేట్ అధికారులపై కొంత కాలంగా నిఘా పెట్టినట్టు తెలుస్తోంది. నాలుగు నెలల నుంచి రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారుల వ్యవహారశైలి, పనివిధానంపై ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలుస్తోంది. ధరణి వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత పైరవీకారులకు కేరాఫ్ అడ్రాస్‌గా కలెక్టర్ కార్యాలయం మారిపోయింది. గత ప్రభుత్వంలో జోరుగా అధికారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగించారు. అదే దోరణితో ఈ ప్రభుత్వంలో కూడా అధికారులు వ్యవహరిస్తున్నారు. అధికారులు పనికో రేటు పెట్టుకొని ఫైళ్లు క్లియర్ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లా కార్యాలయంలో ఇంతా తతంగం జరుగుతుంటే జిల్లా కలెక్టర్ ఎందుకు నిర్లక్ష్యంగా ఉండడం వెనక మర్మమేంటనేది ప్రశ్నార్థకంగా మారింది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



ఏసీబీకి పట్టుబడిన అదనపు కలెక్టర్‌భూపాల్‌రెడ్డి

బాధితుడు జక్కిడి ముత్యంరెడ్డికి సంబంధించిన 14 గుంటల భూమి నిషేదిత జాబితాల్లో ఉంది. ఆ భూమిని నిషేదిత జాబితా నుంచి తొలగించాలని సంబంధిత అధికారులతో చర్చించారు. దీంతో ఆ అధికారి రూ.8లక్షలు డిమాండ్ చేయడంతో కంగుతిన్న బాధితుడు ముత్యంరెడ్డి ఏసీబీని ఆశ్రయించారు. దాంతో ఏబీసీ అధికారులు సీనియర్ అసిస్టెంట్ మధన్‌మోహన్‌రెడ్డిని ట్రాప్ చేసి పట్టుకున్నారు. అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకే డబ్బులు తీసుకున్నట్టు మధన్‌మోహన్‌రెడ్డి ఏసీబీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చారు. దాంతో మధన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఏసీబీ అధికారులు అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డిని పట్టుకున్నారు. అనంతరం వీరి ఇద్దరిని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి తీసుకెళ్లి జేసీ చాంబర్‌లోనే రాత్రాంత ఉంచినట్టు సమాచారం. ఆ రాత్రి ఏసీబీ అధికారులు ఏ ఫైల్ క్లియరెన్స్ కోసం నగదు డిమాండ్ చేశారో ఆ ఫైల్ను క్షుణంగా పరిశీలించినట్టు తెలుస్తోంది. మంగళవారం ఉదయం తెల్లవారుజామున నాగోల్ బండ్లగూడలోని హిందూ హారణ్య విల్లాలో అదనపు రెవెన్యూ కలెక్టర్ భూపాల్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ భూపాల్‌ండ్డి, సీనియర్ అసిస్టెంట్ మధన్‌మోహన్‌రెడ్డిలను కోర్టులో హాజరుపర్చి, రిమాండ్‌కు తరలించారు.

భారీ మొత్తంలో డాక్యుమెంట్లు స్వాధీనం...

అదనపు రెవెన్యూ కలెక్టర్ భూపాల్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తే భారీ మొత్తంలో డాక్యుమెంట్స్ దొరికినట్టు సమాచారం. అంతేకాకుండా రూ.16లక్షల నగదుతో పాటు ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న స్థిరాస్థులను, నగదును ఏసీబీ కోర్టుకు సమర్పించినట్టు తెలుస్తోంది. ఈ పత్రాల ఆధారంగా ఆదాయానికి మించి ఆస్తులను కూడగట్టినట్టు ఏసీబీ అధికారులు అనాధికారికంగా అంచనాలు వేస్తున్నారు. వెయ్యిల కోట్ల ఆస్తులున్నట్టు అధికారులు గుర్తించారు.

గ్రూపు-2 నుంచి అదనపు కలెక్టర్ వరకు..

ఏసీబీకి పట్టుబడిన భూపాల్‌రెడ్డి గ్రూపు-2తో ఉద్యోగంలోకి వచ్చారు. మొదటి పోస్టింగ్ మహబూబ్‌నగర్ జిల్లాలో డిప్యూటి తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత పదోన్నతిపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ విభాగంలో సూపరింటెండెంట్‌గా, తహసీల్దార్‌గా మరో పదోన్నతితో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ఓఎస్‌డీగా పనిచేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్‌గా విధుల్లో కొనసాగుతున్నారు. అదేవిధంగా మధుసూధన్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వీఆర్వోగా పనిచేసి కొత్త జిల్లాల పునర్విభజనలో రంగారెడ్డిలోని రెవెన్యూ విభాగంలో ఈ సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దు



- మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వప్న
- నెల 21న జరిగే చలో హైదరాబాద్
- ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే ఆలోచనలను విరమించుకోవాలని మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇచ్చే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలన్నారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ కార్యాలయ సిబ్బందికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 54,202 మంది మధ్యాహ్న భోజన కార్మికులు 24 ఏండ్లుగా అనేక కష్ట, నష్టాలకు ఓర్చి పని చేస్తున్నారన్నారు. పని చేసే వారిలో అత్యధికులు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన మహిళలే ఉన్నారని తెలిపారు. వీరి ఉపాధిని పరిగణలోకి తీసుకోకుండా మొత్తం పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ నిర్ణయం అమలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఉందని తెలిపారు. 2024 జూన్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమై సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు అధ్యయనం చేయాలని సూచించడం సరైనది కాదన్నారు. కార్మికులకు సకాలంలో బిల్లులు రాకపోయినా అప్పుచేసి పిల్లలకి వండి పెట్టి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక పక్క ఆకాశాన్ని అంటుతున్న ధరలు, మరోపక్క పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలు కార్మికులకు ఇచ్చే వేతనం నెలల తరబడి పెండింగ్‌లో ఉందన్నారు. కేంద్రీకృత వంటశాలల ద్వారా ఒకే దగ్గర వండి సప్లయి చేయడం ద్వారా నాణ్యత ఉండకుండా పిల్లలకు చేరే సమయానికి పాచిపోయే అవకాశం ఉంటుందని ఆందోళన వెలిబుచ్చారు. పాఠశాలలోనే కార్మికులు వండడం ద్వారా వేడివేడి ఆహారం తినడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చిన దగ్గర నిర్వహణ ఎంత అధ్వానంగా ఉందో 2008 కాగ్ నివేదిక వెల్లడించిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తూ ఉంటే రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.10వేల వేతనం ఇస్తామని నమ్మించి కార్మికుల పొట్టలు కొట్టే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎల్లేశ, బుగ్గరాములు, తులసిగారి నర్సింహ కార్మికులు రాధ, పద్మ, కళమ్మ సంతోష, శోభ,మార్తా శిరీష. నాశ్రీన్ బేగం, రాధా తదితరులు పాల్గొన్నారు.



మణికొండలో అక్రమ నిర్మాణాలపై కొరడా





నవతెలంగాణ-గండిపేట్

మణికొండ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపించారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను గుర్తించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ భవనాలను కూల్చివేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను పెద్ద ఎత్తున కూల్చివేతలు చేశారు. నార్సింగి, రాయదుర్గ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం

- మేయర్ డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-గండిపేట్

ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తామని మేయర్ లతప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు కార్పొరే షన్ తరపున కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను రాబోయే రోజుల్లో దశలవారీగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్ర శాంత్‌నాయక్, నాయకులు, గ్రామస్తులు, కాలనీవా సులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలికపై లైంగిక దాడి

- గర్భవతిని చేసిన భూ యజమాని
- పోలీసలకు ఫిర్యాదు చేసిన బాధితురాలి తల్లి
- నిందితుడిపై కేసు నమోదు

నవతెలంగాణ-శంషాబాద్

గిరిజన బాలికపై లైంగికదాడి చేసి గర్భవతిని చేశాడు ఓ దుర్మార్గుడు. అనంతరం బాలికను బయపెట్టి అబార్షన్ చేయించాడు. ఈ విషాదకర ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె.నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని ఎర్రకుంట తండా గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ జూకల్ గ్రామానికి చెందిన వ్యక్తి పొలంలో పనిచేయడానికి వెళ్ళేది. ఆ పొలంకు చెందిన వ్యక్తి రోజు పనికి వచ్చే ఎర్రకుంట తండాకు చెందిన గిరిజన మహిళా కూతురుకు గత కొన్ని రోజుల క్రితం మయా మాటలు చెప్పి లోబర్చుకున్నాడు. అతను గిరిజన బాలికను కొన్ని రోజుల క్రితం తన పొలంలోని గదిలోకి తీసుకెళ్లి ఆమెపై బలవంతంగా లైంగిక దాడి చేశాడు. దీంతో ఆ బాలిక గర్భవతి అయింది. గర్భవతి అయిన బాలికను బయపెట్టి ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి ఆబార్షన్ చేయించాడు. జరిగిన విషయం బాధితురాలు తల్లికి చెప్పింది. దాంతో బాధితురాలి తల్లి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకు బాసటగా ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్‌కు చెందిన మచ్చ శ్రీనివాస్ కుమార్తె మచ్చ తన్మయి కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్బీ నగర్‌లో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతోంది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి తెలియడంతో తన సొంత నిధులతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ అయ్యే ఫీజు రూ.60వేల చెక్కును ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని మంగళవారం అందజేశారు.

బొంరాస్‌పేట్ మీదుగా వికారాబాద్ జిల్లాకు బస్సు వేయాలి

- బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్



నవతెలంగాణ-బొంరాస్‌పేట్

బొంరాస్‌పేట్ మీదుగా వికారాబాద్ జిల్లాకు బస్సు వేయాలని బీఆర్ఎస్ మండల ఉపా ధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నియోజకవర్గమైన కొడంగల్ తాలూకా నుంచి వికారాబాద్ జిల్లాకు పోవాలంటే నియోజకవర్గ ప్రజలకు చాలా ఇబ్బందులు గురికా వాల్సి వస్తుందని పేర్కొన్నారు. కోస్గి డిపో నుంచి కొడంగల్ మీదుగా అలాగే హకీంపేట్, బాంపల్లి, బొంరాస్‌పేట మీదుగా వికారాబాద్ జిల్లాకు బస్సు నడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజలకు ప్రజా పాలనను అందించండి



- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణ
- నార్సింగి కమిషనర్‌కు సన్మానం

నవతెలంగాణ-గండిపేట్

ప్రజలకు ప్రజాపాలనను అందించేందుకు నూతన కమిషనర్ కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మన్నే గండయ్యతో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీకి కమిషనర్‌గా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజా పాలన సీఎం రేవంత్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్నే గండయ్య, పశుల ఉపేందర్, నరేందర్, ఖానాపూర్ నాయకులు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. దాదాపు అరవై మంది మహిళలకు, 40 మంది పురుషులకు పరీక్షలు నిర్వహించినట్టు డాక్టర్ సుజల తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిని ఉన్నత వైద్యానికి రిఫర్ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మోమిన్‌పేట్

రైతు బీమాకు 392 మంది రైతులు దరఖాస్తు

వ్యవసాయ అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి

నవతెలంగాణ-ధారూర్



మండల పరిధిలో మొత్తం 392 రైతు బీమా దరఖాస్తులు వచ్చినట్టు మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఎవరైతే రైతు బీమా చేసుకోలేదో వారికి రైతు బీమా చేసుకునేందుకు అవకాశం కల్పించడంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు మొత్తం 392 మంది రైతులు రైతు భీమాను నమోదు చేసుకున్నారని తెలిపారు.



లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీలో ఆలస్యంపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్లతో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లు పట్టిన బియ్యాన్ని (సీఎంఆర్) ఎఫ్‌సీఐకి నిర్ణీత సమయంలో చేరవేయడంలో అలసత్వం వహించకూడదన్నారు. 2021-22 ఖరీఫ్ సీజన్ సంబంధించి సీఎంఆర్‌ను సకాలంలో అందించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా 2022-23 ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి సెప్టెంబర్ మొదటి వారంలోగా సీఎంఆర్‌ను ఇచ్చేలా మిల్లర్లు కృషి చేయాలని తెలిపారు. మిల్లర్లు నిర్ణీత సమయానికి సీఎంఆర్‌ను ఇవ్వకపోవడం వల్ల సమయాన్ని పెంచుతూ పోవడం సరి అయిన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మిల్లర్ల యాజమాన్యాలు, యూనియన్ నాయకులు కలిసి ఒక్క తాటి పైకి వచ్చి సీఎంఆర్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులు సమిష్టిగా పని చేస్తూ సీఎంఆర్ లక్ష్యాలను అధిగమించాలని ఆయన సూచించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మిల్లింగ్ అయ్యేలా డిప్యూటీ తహసీల్దార్లు తమ కార్యచరణను రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్లు తమ రోజువారి టూర్ డైరీలలో ఏ ఏ మిల్లులను సందర్శించారో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ సుగుణ బాయ్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్తా, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.



సేవ్ రామగుండం..సేవ్ వికారాబాద్

- 12 లక్షల చెట్ల కొట్టివేతను ఆపి, పర్యావరణాన్ని కాపాడాలి
- చర్చ వేదికలో మాట్లాడిన పలువురు నాయకులు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

దామగుండంలో 12 లక్షల చెట్ల కొట్టివేతను ఆపాలని పర్యావరణాన్ని కాపాడాలని మంగళవారం ఏఐకెఎమ్ఎస్ ఆధ్వర్యంలో వికారాబాద్ క్లబ్‌లో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్ ఆధ్వర్యంలో చర్చ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఏసీ మాజీ జిల్లా చైర్మన్ కే శ్రీనివాస్, పూడూరు మండల ఎంపీపీ మల్లేశం, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, రవి బాబు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ కన్వీనర్ పాల్గొని మాట్లాడారు. అనంతగిరి కొండల్లోని సహజమైన అటవీ భూములను భారత నౌకాదళానికి వెరీలో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయానికి నిరసనగా దేశవ్యాప్తంగా 13 ఇతర ప్రదేశాలతో సహా 18 నగరాల్లో ప్రదర్శనలు జరిగాయని తెలిపారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అడవులు జీవవైవిధ్యంతో సమృద్ధిగా ఉన్నాయని ఔషధ మొక్కలు, విలువైన వృక్ష, జంతుజాలంతో సహా వందలాది అరుదైన వృక్ష జాతులు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల 2,900 ఎకరాల అటవీ భూమిని క్లియర్ చేయడానికి దాదాపు 12 లక్షల చెట్లను నరికివేయాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో యాంటెన్నా పార్క్ కోసం 1,400 ఎకరాలు, సాంకేతిక ప్రాంతాల కోసం 1,090 ఎకరాలు, అధికారిక, నివాస సముదాయాల కోసం 310 ఎకరాలు, రేడియేషన్ ప్రమాదాల కోసం 'సేఫ్ జోన్'గా నియమించబడిన 100 ఎకరాలు ఉన్నాయన్నారు. దీనివల్ల 20 గ్రామాల్లోని దాదాపు 60,000 మంది ప్రజల జీవితాలు ప్రతికూలంగా ప్రభావితమవుతాయని తెలిపారు. ఈ ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మీరా సంఘమిత్ర ఎన్ఏపీఎం, కృష్ణ బీఆర్‌టీయూ, శివరాజ్, రామన్న, శ్రీనివాస్, వెంకటయ్య, వెంకటేశం, రుచిత, శ్రీనివాస్, జాకీర్, వెంకటేశం, మల్లేశం, నికిత, యాదయ్య, శ్రీకాంత్ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించండి

- కాంగ్రెస్ దోమ గ్రామ యువ నాయకులు కొల్లూర్ చక్రధర్‌రెడ్డి



నవతెలంగాణ-దోమ

బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలని కాంగ్రెస్ దోమ గ్రామ యువ నాయకులు కొల్లూర్ చక్రధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌లో హిందువులు, సిక్కులు, ఇతర మైనారిటీల మతపరమైన ప్రదేశాలు, వ్యాపార సంస్థలు ఇండ్లు సైతం దాడికి గురయ్యాయన్నారు. ఇండ్లతో పాటు దేవాలయాలు గురు ద్వారాలు సైతం ధ్వంసం అయ్యాయి. బంగ్లాదేశ్‌లో హింస భయంతో బాధపడని ఏ జిల్లా లేదు. ఒకప్పుడు బంగ్లాదేశ్‌లో 32శాతం ఉన్న హిందువులు, ఇప్పుడు 8కంటే తక్కువగా ఉన్నారు. వారు నిరంతర జిహాదీ వేధింపులకు గురవుతున్నారనీ, బంగ్లాదేశ్‌లో హిందువుల ఇండ్లు, దుకాణాలు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలు మహిళలు, పిల్లలు. వాని విశ్వాస కేంద్రాలు దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో ప్రపంచ సమాజం బంగ్లాదేశ్‌లో హిందూవుల భద్రత మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజమే

ఏఎస్ఐ నారాయణను సన్మానించిన ఎస్ఐ గిరి

నవతెలంగాణ-పెద్దేముల్

ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజమని పెద్దేముల్ ఎస్ఐ గిరి అన్నారు. మంగళవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో మూడేండ్లుగా ఏఎస్ఐ నారాయణ విధులు నిర్వహించి, బదిలీపై బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఎస్ఐ గిరి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ నారాయణను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బక్కన్న, హెడ్ కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

నవతెలంగాణ-ధారూర్

జిల్లా వైద్యశాఖ అధికారి పల్విన్ కుమార్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించినట్టు డాక్టర్ బుచ్చిబాబు తెలిపారు. ఈ స్క్రీనింగ్ క్యాంపును ఇండియన్ క్యాన్సర్ సొసైటీ, మ్యాగ్న ఫౌండేషన్, తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించినట్టు తెలిపారు. ఈ క్యాంపు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ రోగులను గుర్తిస్తున్నట్టు తెలిపారు. క్యాంపు వచ్చిన వారిలో లక్షణాలు గుర్తించి అనుమానత వారి వివరాలు తీసుకుని మెరుగైన వైద్యం నిమిత్తం రిఫర్ చేసినట్టు తెలిపారు. ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రి హైదరాబాద్ ఈ క్యాంపు నందు 108 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ఇద్దరు స్త్రీలలో క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్టు గుర్తించినట్టు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నిరోషా, ఇన్‌చార్జి వైద్యాధికారిణి డా. స్వాతి, డా.విద్య, డీఈ ఎంఓ- శ్రీనివాసులు, రేణు కుమార్-చండీశ్వరి, రజిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



'ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-బంట్వారం

తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం(టీఎస్ఎంఎస్‌టీఎఫ్) ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం వికారాబాద్ జిల్లా బంట్వారం ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై ఏండ్లు గడుస్తున్న బదిలీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేతనాలు సైతం సకాలంలో రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జహంగీర్ ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్ కులకర్ణి ,గోపాలకృష్ణ, సంతోష్, దీపక్, అన్నపూర్ణ, స్వప్న, కల్పన, పుష్ప సతీష్ పాల్గొన్నారు.

పేదల భూముల్లో అక్రమ మైనింగ్ వెంటనే ఆపాలి

- పేదలకు ఇచ్చిన భూముల్లో అక్రమ మైనింగ్
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్ రాములు
- మీర్జాపూర్ మైనింగ్ భూములను పరిశీలించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-పూడూర్



ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూముల్లో అక్రమంగా మైనింగ్ కొనసాగుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్ రాములు అన్నారు. మంగళవారం పూడూరు మండల పరిధిలోని మిర్జాపూర్ గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములో సీపీఐ(ఎం) బృందం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్జాపూర్ సర్వే నెంబర్ 41 ప్రభుత్వ భూమి అప్పటి ప్రభుత్వం భూమిలేని నిరుపేద మైనార్టీ పేదలకు ఆరు కుటుంబాలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ప్రభుత్వ భూమికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. అట్టి భూముల్లో రైతులు 90 సంవత్సరాల నుంచి సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. రైతులు సాగు చేసుకుంటున్న 2024లో ఎస్సార్ మైనింగ్ అక్రమంగా రెండు ఎకరాలు మైనింగ్ తోయడం జరిగింది. అక్రమ మైనింగ్‌పై పలుమార్లు రైతులు అధికారుల చుట్టూ తిరిగిన అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని సీపీఐ(ఎం) పార్టీ పేద కుటుంబాలకు అండగా నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి జోక్యం చేసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. మిర్జాపూర్ మైనింగ్ భూములను సందర్శించిన వారిలో సీపీఐ(ఎం) వికారాబాద్ జిల్లా కార్యదర్శి మైపాల్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, సత్యనారాయణ, సుదర్శన్, అక్బర్, శ్రీను తదితరులు ఉన్నారు.



బదిలీ అవుతున్న పోలీసులకు సన్మానం

నవతెలంగాణ-బషీరాబాద్

బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఐదేండ్లుగా సేవలందించిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఐదుగురు కానిస్టేబుల్స్ శ్రీనివాస్, చిన్నయ్య, రాందాస్, జావిద్, శంకర్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి ఎస్ఐ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కడి వెళ్లిన ప్రజల కోసం నిత్యం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ కోటాలో డిగ్రీ సీట్ పొందిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-కుల్కచర్ల

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థి చరణ్‌కి హైదరాబాద్‌లోని శ్రీ హిందూ ఇంజనీరింగ్ కాలేజ్ లోని స్పోర్ట్స్ కోటాలో సీటు రావడంతో అధ్యాపక బృందం విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటాలో రిజర్వేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పటికే ఆదర్శ పాఠశాలలో చదివిన విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో ఇండియన్ ఆర్మీ, పోలీస్ తదితర ఉద్యోగాలు సాధించారని చెప్పారు.కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



సీఐని కలిసిన నవాబ్‌పేట్ ఎస్‌హెచ్‌ఓ అరుణ్‌కుమార్

నవతెలంగాణ-నవాబుపేట్

నవాబుపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు తీసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్ మంగళవారం సీఐ ఆంజనేయులు ను మోమిన్ పేటలో మర్యాదపూర్వకంగా కలిశారు.

గుప్త నిధుల తవ్వకాలలో ఒకరు మృతి



- ప్రమాదం జరిగినట్టు చిత్రీకరణ
- పోలీసుల విచారణలో విషయాల వెలుగులోకి
- కేసు చేధించిన ఎస్ఐ రవూఫ్, పోలీస్ సిబ్బందికి అభినందన
- నిందితులకు రిమాండ్
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

గుప్త నిధుల ముఠా తవ్వకాలలో బండరాయి పడి వ్యక్తి మృతిచెందాడు. అయితే దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రకరించేందుకు యత్నం చేశారు. చివరకు పోలీసుల విచారణలో విషయాలు బయటకు వచ్చాయి. ఈ ఘటనకు సంబంధించి సోమవారం కొడంగల్‌లోని సీఐ శ్రీధర్ రెడ్డి తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. గుప్త నిధుల వేటలో దోమ మండలం, దాదాపూర్ గ్రామానికి చెందిన సత్యప్ప మృతదేహం బొంరాస్ పేట్ మండలం నాందాపూర్ గ్రామ శివారులోని బ్రిడ్జి కింద శరీరం కుళ్లిపోయిన స్థితిలో పడి ఉండగా స్థానికులు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. తన తండ్రి మృతిపై అనుమానాలు ఉన్నాయని కుమారుడు నరేశ్ బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణలో భాగంగా పోలస్ సత్యనారాయణ నల్లగొండ, భువనగిరి జిల్లాలలో ఐదు సంవత్సరాలుగా గుప్త నిధులు తవ్వుతూ ఆ ప్రాంతంలో దొరకకపోవడంతో మహబూబ్ నగర్ జిల్లా సల్కర్ పేట్ గ్రామనికి మాఖం మార్చి సల్కర్ పెట్ గుట్టలో ఏనుగు బొమ్మ రాతి కట్టడం చెరువు తుమ్ ఉంటే నిధి ఉంటుందని తెలిసిన గురువు ద్వారా తెలుసుకొని ఏడాదిన్నర నుంచి ఎలాగైనా నిధిని సొంతం చేసుకోవాలని ఆలోచనతో సత్యనారాయణ తన ఇంటి దగ్గర ఉండే శర్మ, సుందరయ్య, సైదులకు చెప్పి నిధిని తవ్వాలని నిర్ణయించుకున్నారు. నలుగురుతో సాధ్యం కాదని భావించి నారాయణపేట జిల్లా నాగసాని పల్లి గ్రామం కోస్గి మండలానికి చెందిన శంకరయ్య, సల్కర్ పేట గ్రామస్తుడు నాగరాజు, వెంకటయ్యలను కలుపుకొని నిధి తవ్వేందుకు అంగీకారానికి వచ్చారు. నిధిని తవ్వేందుకు కావలసిన మూడు పారాలు, మూడు గడ్డపారలు, రెండు గంపలు, ఒక బ్యాటరీ అందరూ కలిసి తెచ్చుకున్నారు. తూము గుండా లోపలికి దిగి చూడగా అక్కడ అంత చీకటి ఉండడంతో పాటు ఊపిరి ఆడడం కష్టంగా ఉంది, నిధి కోసం తవ్వే సమయంలో పైన ఉన్న తూము రాలు మీద పడితే చనిపోయే విధంగా ఉన్న నిధి పై ఆశతో ఎలాగైనా నిధిని తవ్వాలని నిర్ణయించుకున్నారు. నిధిని తవ్వుతుండగా అటువైపు ఎవరన్నా వస్తున్నారా అని కాపాలాగా శంకరయ్య, నాగరాజు ఉండేవారు. కొంత సమయం నలుగురు నిధిని తవ్వుతూ మరికొంత సమయం మరో నలుగురు నిధిని తవ్వేందుకు ఒప్పందం కుదుర్చుకొని గురువు చెప్పినట్టు 18 ఫీట్లు తూము గుండా లోపలికి వెళ్లి తవ్వగా ఎలాంటి నిధి లభించడం లేకపోవడంతో కొన్ని రోజులు ఆపేసి. మరల మే నెల మొదట్లో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన షకిల్‌ను తీసుకుని వచ్చి చూపించగా అటు తవ్వితే నిధి దొరకదని దానికి అడ్డంగా పోతే నీది దొరుకుతుందని చెప్పడంతో అందరూ సమాన భాగం తీసుకోవాలని ఒప్పందం చేసుకున్నారు. 17 మే 2024 మధ్యాహ్నం సమయంలో నిధి కోసం తవ్వుతుండగా రాయి కూలీ సత్యప్ప మీద పడడంతో సత్యప్ప అక్కడికక్కడే మృతి చెందడంతో కాపలాగా ఉన్న శంకరయ్య, నాగరాజులకు వెంటనే విషయం చెప్పగా అక్కడికి వెళ్లి వెంటనే శవాన్ని బయటకు తీశారు. ఇక్కడే ఉంటే అందరిపై అనుమానం వస్తుందని భావించి సత్యప్ప బైకుతో ఏదైనా కల్వర్టుకు యాక్సిడెంట్ అయినట్టు చిత్రీకరిద్దామని అనుకొని అదే రోజు రాత్రి రెండు గంటల సమయంలో టీఎస్ 07 హెచ్ ఎక్స్ 3746లో సత్యప్ప మృతదేహాన్ని బొంరాస్‌పేట్ మండలం నాందర్‌పూర్ గ్రామ శివారులో ఒక కల్వర్టు దగ్గర ఎవరు లేనిది చూసి సత్యప్ప బైకుతో సైదులు కల్వర్టుకు నాలుగు, ఐదు సార్లు గుద్ది, సత్యప్పను బైకుపై కూర్చోబెట్టి యాక్సిడెంట్ అని నమ్మించేందుకు కల్వర్టుపై నుంచి కిందికి తోశారు. పోలీసులు విచారణలో భాగంగా శంకరయ్యను బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా తాను చేసిన నేరము ఒప్పుకున్నట్టు తెలిపారు. నిందితులను అందరిని విచారించగా నేరము ఒప్పుకోవడంతో వారి దగ్గర ఉన్న కారు, సెల్‌ఫోన్లు, సామాగ్రిని సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి 8 మంది నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నట్టు తెలిపారు. మూడవ నమ్మకాలను నమ్మి ఇలాంటి వాటిని కొని తెచ్చుకోవద్దని సీఐ తెలిపారు. కేసును చేదించిన బొంరాస్ పేట్ ఎస్ఐ పోలీస్ సిబ్బందికి సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో బొంరాస్ పేట్ ఎస్ఐ రవూఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



లోంక సప్తముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని బీజేపీ పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జి మారుతీ కిరణ్ బూనేటి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు శేరి రామ్‌రెడ్డి కుమార్తె అర్చిత రెడ్డి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, జాజుల అనిల్, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కో కన్వీనర్ మనోహర్ గౌడ్, చౌడపూర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాసన్న, నరసింహ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



దోమ మండల పరిధిలోని బడేంపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ జన్మదిన వేడుకలు టీఆర్ఆర్ నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ యువజన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, దోమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బదులపూర్ సురేష్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



బంగ్లాదేశ్‌లో హిందువులపైన జరుగుతున్న దాడులను నిరసిస్తూ పరిగి పట్టణ హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిగి పట్టణ బంద్, హిందూ ఐక్య ర్యాలీలో బీజేపీ పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జి మారుతి కిరణ్ బూనేటి పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యాపారస్తులు, యువకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి పరిధిలోని తిమ్మరాశిపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, తెలంగాణ అమర వీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కంది పంటలో సస్యరక్షణ పద్ధతులు చేపట్టాలి

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ రత్నాకర్



నవతెలంగాణ-షాబాద్

రైతులు కంది పంటలో సస్యరక్షణ పద్ధతులు చేపట్టాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ రత్నాకర్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని రేగడి దోస్వాడు గ్రామంలో మంగళవారం క్రీడా కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో సాగు చేసిన కంది పంట సాగును ఆయన పరిశీలించారు. అనంతరం కంది పంట దిగుబడులు పెరిగేందుకు రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక ద్వారా టీడీఆర్ 2 50 తెలంగాణ కంది 3వ రకం వితనాలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మాధవరెడ్డి, మధు సూదన్‌రెడ్డి, శ్రీను, నర్సింహులు, పాల్గొన్నారు.



ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

- చేవెళ్ల సీఐ వెంకటేష్

నవతెలంగాణ-చేవెళ్ల

ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని చేవెళ్ల సీఐ వెంకటేష్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట రోడ్డుపై పండ్ల బండ్లు, కూరగాయల బండ్లు లేకుండా రోడ్డుకు దూరంగా పెట్టుకుని, వ్యాపారం చేసుకోవాలని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. అనంతంర ఆయన మట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే వాహన దారులకు, పాదాచారులకు ఇబ్బందులు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పండ్లు కూరగాయలు తీసుకోవడానికి వచ్చేవారిని ఎక్కువ సేపు నిల్చోబెట్టుకోవద్దనీ, అదేవిధంగా వాహనాలు నిలుపవద్దన్నారు. వారి వద్దకు వచ్చే వారు వాహనాలను రోడ్డ్‌పైనే వాహనాలు నిలుపుతుండటంతో పాదాచారులకు ఇబ్బందిగా మారుతోందన్నారు. రోడ్డుకు దగ్గరగా ఉన్న దుకాణాలను వారి సహాయంతోనే వెనక్కి జరిపితే, దుకాణాలకు, వాహనదారులకు ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. మోటార్ సైకిళ్లకు నెంబర్ ప్లేట్స్, వాహనాదారులకు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారికి అవగాహన కల్పించినట్టు తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు చేవెళ్ల పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో వారిని హెచ్చరించి అవగాహన కల్పించారు. ఇలాంటి పొరపాట్లు పదే పదే చేస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానస్పదంగా ఉన్న వాహనాల యజమానుల వివరాలు సేకరించారు. ఇక నుంచి చేవెళ్ల పరిధిలో తనిఖీలు ప్రతి రోజూ ఉంటాయని తెలిపారు. ఈ తనిఖీల్లో చేవెళ్ల ఎస్ఐలు ప్రదీప్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రజక సంఘం ఆమనగల్ పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో రజక సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ ఆమనగల్ పట్టణ అధ్యక్షులుగా నాగిళ్ళ బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా నాగిళ్ళ జంగయ్య, అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగిళ్ళ తిరుపతయ్య, కోశాధికారిగా పాతకోట పకీర, ప్రచార కార్యదర్శిగా నాగిళ్ళ బాలయ్య, కార్యదర్శిగా నాగిళ్ళ శ్రీను, ప్రధాన సలహాదారుగా నాగిళ్ళ చందులను ఎన్నుకున్నారు. అదేవిధంగా యువజన కార్యవర్గం అధ్యక్షులుగా మద్దూరి ఆనంద్, ఉపాధ్యక్షులుగా మద్దూరి కుమార్, పాతకోట రాజు, ప్రధాన కార్యదర్శిగా నాగిళ్ళ శేఖర్, కార్యదర్శిగా సంధరాజు పర్వతాలు, ప్రధాన సలహాదారుగా నాగిళ్ళ రాజు, సలహాదారులుగా నాగిళ్ళ సాయి, నాగిళ్ళ జగన్, పి. కృష్ణయ్య, పగడాల కృష్ణ, నాగిళ్ళ యాదయ్య, నాగిళ్ళ శ్రీను, నాగిళ్ళ సందీప్, ఎం.కృష్ణ, కమిటీ సభ్యులుగా నాగిళ్ళ యాదయ్య, సాయి, యాదయ్య, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన కార్యవర్గం సభ్యులతో పాటు ఇస్త్రీ షాప్ యజమానులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఆమనగల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రజక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం నాయకులు అందరు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్

- లయన్స్ క్లబ్ కోశాధికారి గుజ్జరి నరసింహ



నవతెలంగాణ-ఆమనగల్

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ కోశాధికారి, విశ్రాంత ఉపాధ్యాయులు గుజ్జరి నరసింహ అన్నారు. మంగళవారం తన భార్య హైమావతి జ్ఞాపకార్థం ఊరు కొండపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షల ప్యాడ్, అట్లాస్, జామెట్రీ బాక్స్ తదితర వాటిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చ టించినట్టు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎం ఈఓ శంకర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్, ఉపా ధ్యాయ బృందం హబీబున్నిసా బేగం, ప్రసాద్ నాయుడు, శివకుమార్, చంద్రశేఖర్, పాండయ్య, కన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపలో పాల్గొనాలని చికోటి ప్రవీణ్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-ఆమనగల్

ఈనెల 21వ తేదీ నుంచి ఆమనగల్ నిర్వహిస్తున్న కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొనాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మెన్ మొక్తాల బాలమణి వెంకటయ్య మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో చికోటి ప్రవీణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొనాలని వెంకటయ్య ఆహ్వానించారు. ఆమనగల్ పట్టణంలోని సుర సముద్రం చెరువు కట్టపై కొలువై ఉన్న కట్టమైసమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 21వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కొనసాగనున్న విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా తరలివచ్చి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు ఎర్రవోలు యాదయ్య, సంఘం సభ్యులు ఎర్రవోలు రాజు, మొక్తాల సాయి, నాయకులు రూపం వెంకట్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం కల్పించాలి

- శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి.కవిత
- ఆమనగల్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా
- ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేలు వేతనం అమలు చేయాలని డిమాండ్



నవతెలంగాణ-ఆమనగల్

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం కల్పించాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి.కవిత డిమాండ్ చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్ ప్రాంతంలో 'హరేరామ హరేకృష్ణ స్వచ్ఛంద సంస్థ'తో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకురాలు కవిత పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలే మధ్యాహ్న భోజన కార్మికరాళ్లుగా పని చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు చెల్లించి వెట్టి చాకిరి చేయించుకుందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచకుండా, పెండింగ్ బిల్లులు కూడా చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించకుండా మధ్యాహ్న కార్మికులకు కనీస వేతనం కల్పించి, పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆమనగల్ ఏరియా కన్వీనర్ జె.పెంటయ్య, నాలుగు మండలాల మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, లక్ష్మమ్మ, రమాదేవి, మంజుల, యాదమ్మ వరలక్ష్మి, బుజ్జమ్మ పాల్గొన్నారు.



ప్రతి సంవత్సరం క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి







- డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ టి. దామోదర్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

జీవన శైలిలో మార్పులు చేసుకుని ప్రతి సంవత్సరం తప్పనిసరిగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ టి. దామోదర్ అన్నారు. మంగళవారం ఇండియన్ కాన్సర్ సొసైటీ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ప్రతి సంవత్సరం క్యాన్సర్ పరీక్షలు చేసుకోవాలన్నారు. ధూమపానం,గుట్కాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం, క్యాన్సర్ సొసైటీలు కలసి క్యాన్సర్ క్యాంపులు నిర్వహిస్తాయన్నారు. ఈ క్యాంపులో 135 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఇందులో నోటి క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారు ఐదుగురు, సర్విక్స్ క్యాన్సర్ లక్షణాలు ఉన్న 21 మందిని గుర్తించినట్టు తెలిపారు. రొమ్ము లక్షణాలు ఉన్నవారు ఒక్కరికీ ఉన్నట్టు గుర్తించి, వారిని క్యాన్సర్ ఆస్పత్రికి హైదరాబాద్ రిఫర్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాకేష్, వైద్యాధికారులు రేవతి, శ్రీనివాస్, సీహెచ్‌వో సంతోష్, ఎమ్మెల్ హెచ్‌పీ డాక్టర్లు అనూష, ప్రియాసింగ్, రఘు, శోభా, ప్రశాంతి, వైద్య సిబ్బంది మహమ్మద్ మన్సూర్ అలీ, సుదర్శన్ రెడ్డి, పీతాంబర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ 'స్ట్రీట్ డాగ్స్ బ్లూ క్రాస్' వారికి పట్టించే విధంగా చర్యలు తీసుకోవాలి

- శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ప్రతి గ్రామపంచాయతీలో 'స్ట్రీట్ డాగ్స్ బ్లూ క్రాస్' వారికి పట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య అన్నారు. మంగళ వారం శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చేవెళ్ల డివిజన్ డీఎల్‌పీ వోతో కలిసి పంచా యతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి రోజూ ప్రభుత్వ కార్యా లయాలతో పాటు గ్రామపంచాయతీ పరిసరాలను శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నర్సరీ మొక్క లను ప్రతి ఇంటికీ అందించి, వాటిని సంరక్షించే విధంగా అవగాహన కల్పించా లన్నారు. 2022-2023 ఆడిట్‌కు సంబంధించిన ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే రిప్లై ఇచ్చి అవి డ్రాప్ అయ్యే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్యం పైన ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ట్రైనింగ్ 12.8.2024 ప్రారంభం అయినందున పంచాయతీ కార్య దర్శులు అందరూ అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించిన ఓటర్ లిస్టు బేస్ చేసుకుని వార్డు వారిగా ఓటర్లను మర్జింగ్ స్టార్ట్ చేయాలని గ్రామ కార్య దర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వో బి. గిరిరాజు, ఏపీవో నాగభూషణం ఏఈపీఆర్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్స్, తదితరులు ఉన్నారు.



కొందుర్గు పీహెచ్‌సీలో క్యాన్సర్ స్క్రీనింగ్ మెగా మెడికల్ క్యాంప్

- డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వి. విజయలక్ష్మి



నవతెలంగాణ-కొందుర్గు

కొందుర్గు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ క్యాన్సర్ సొసైటీ, మాగ్నా కార్ట ఫౌండేషన్, ఎల్‌జీ వారి సహకారంతో షాద్‌నగర్ డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం క్యాన్సర్ స్క్రీనింగ్ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో కొందుర్గు మండలం, చౌదరిగూడెం మండలంలోని 142 మందికి పరీక్షలు నిర్వహించారు. విజువల్ ఇన్‌ఫెక్షన్ ఆఫ్ ది సర్విస్ (వీఐఏ) పరీక్ష ద్వారా పదిమంది స్త్రీలను గుర్తించి, హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రి ఎంఎన్‌జీకి రిఫెర్ చేశారు. మరో ఐదుగురు మహిళలకు బ్రెస్ట్‌లో గడ్డలను గుర్తించి, వారిని కూడా హైదరాబాద్ క్యాన్సర్ ఆస్పత్రికి తరలించారు. మరో ఇద్దరికి ఓరల్ క్యాబిటి సస్పెక్టెడ్ క్యాన్సర్ గుర్తించి వారిని కూడా హైదరాబాద్ ఎమ్.ఎన్.జి ఆస్పత్రికి రిఫర్ చేశారు. అని మిగతా జనరల్ ఇబ్బందులు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి, మందులు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. అమృతజోసెఫ్, డాక్టర్ నిఖిత, డాక్టర్ హరికిషన్, డాక్టర్.రాఘవేందర్, ఎంఎల్‌హెచ్‌పీ వైద్య అధికారులు శ్వేత, బిందు, ఝాన్సీ , సరిత, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, డీపీఎంవో వెంకటేశ్వర్లు, పీహెచ్ఎన్ లుదియా, ఎంపీహెచ్‌వోలు శ్రీనివాసులు, మున్వార్, స్టాఫ్ నర్స్ సునీత, విజయ, సంధ్య, ల్యాబ్ టెక్నీషియన్స్ వెంకటముని, పరమేశ్వర్, ఫార్మసిస్ట్ గోపాలకృష్ణ, హెల్త్ అసిస్టెంట్స్ రాఘవులు, అశ్వక్, ఏఎన్ఎంలు, ఆశలు గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్
- సర్దార్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-షాబాద్

విద్యార్థుల సమస్యల పరిష్కారానిక ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతోందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరీ అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ 1970 సంవత్సరంలో కేరళలోని త్రివేండ్రంలో ఏర్పడి, అప్పటినుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు అనేక పోరాటాల నిర్వహిస్తూ అతిపెద్ద సంఘంగా ఎదిగిందన్నారు. అదేవిధంగా దేశంలో కేంద్ర విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘం ఎన్నికలలో ఎస్ఎఫ్ఐ అనేక విజయాలు సాధించిందన్నారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాల కోసం పనిచేస్తుందని తెలిపారు. విద్యారంగ సమస్యల కోసం శాస్త్రీయమైన విద్యా విధానం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షునిగా భాను ప్రసాద్, కార్యదర్శిగా ప్రవీణ్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, సహాయ కార్యదర్శి అఖిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బేగరి తేజ, చందు, తబ్రేష్, కిషోర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని అంతటా ఘనంగా నిర్వహించాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని అంతటా ఘనంగా నిర్వహించుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన హర్ ఘర్ తిరంగా యువజన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్యకు సికింద్రాబాద్ డివిజన్ పోస్టల్ అధికారులు జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భారతదేశంలోని ప్రతి పౌరుడూ పాల్గొని, ఆగస్టు 15 లోగా ప్రతి ఒక్క ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి, దేశభక్తిని చాటుకోవాలన్నారు. పోస్టల్ శాఖ బ్యాంకింగ్ బీమా, టర్మ్ పాలసీలు, చిన్న మొత్తల పొదుపు వంటి అనేక సేవలు అందించినట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఎంఓ బీరయ్య, చేవెళ్ల పోస్ట్ మాస్టర్ నరేష్, సతీష్, ఇతర తపాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పెద్దోళ్ల ప్రభాకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీలో అందరినీ కలుపుకుని పార్టీని మరింత పటిష్టం చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకున్న వ్యక్తి పెద్దోళ్ల ప్రభాకర్ అని అన్నారు. ఆయన పార్టీలో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్లు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ గని, ప్రధాన కార్యదర్శి మహేందర్, పృధ్వి, మహేందర్, మోహన్, అరీఫ్ మియా బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వెల్డింగ్ షాప్ లో చోరీ

-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో సోమవారం రాత్రి వెల్డింగ్ షాప్ లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఎస్ఐ వెంకటేష్ తెల్పిన వివరాల ప్రకారం అయ్యప్ప టెంపుల్ కమాన్ దగ్గర ఉన్న గోపాల్ వెల్డింగ్ షాప్ లో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడి పాత ఇనుప నాగళ్ళు 30, రింగులు 20, ఇతర పాత పనిముట్లను దొంగిలించారు. దుండగులు చోరీ చేస్తున్న దృశ్యాలు సమీపంలో ఉన్న సీసీ కెమెరాలో నిక్షిప్తమైయ్యాయి. మంగళవారం సాయంత్రం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-ఘట్కేసర్ రూరల్

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి అన్నారు. మంగళవారం ఘట్కేసర్‌లోని ఎదులా బాదులో ఉన్న మెగా ఇంజినీరింగ్ కళాశాలలో మదర్ థెరిస్సా కళాశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన సదస్సులో ఏసీపీ పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్ ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలని పేర్కొన్నారు. ఎక్కడ క్రయవిక్రయాలు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ సైదులు, ఎస్సై శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఫిట్‌నెస్ లేని బస్సులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

- నిబంధనలు పాటించని పాఠశాల యజమానిపై చర్యలు తీసుకోవాలి
- పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బుజ్జి శ్రీకాంత్



నవతెలంగాణ-చేవెళ్ల

ఫిట్‌నెస్ లేని పాఠశాల స్కూల్ బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బుజ్జి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకుని, వారివారి ఇంటి వద్ద వదిలిపెట్టడానికి బయలు దేరింది. పాఠశాల నుంచి చేవెళ్ల మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపంలోకి రాగానే బస్ బ్రేకింగ్ హెర్ ట్యాంక్ ఊడిపోయి రోడ్డుపై పడింది. అదే హైవే రోడ్డుపై జరిగి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ప్రమాదం జరిగిన నుంచి విద్యార్థులు గంటపాటు బస్సులోనే ఉన్నారు. ఆ తర్వాత వారి తల్లిదండ్రులు వచ్చి చిన్నారులను తీసుకెళ్లారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆ స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ ఘటనపై సుమోటోగా స్వీకరించి పోలీస్‌లు పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఆర్టీఏ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల వీడ్కోలు స్వాగతం సమావేశానికి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను శాలువాతో సత్కారించారు. సాయిబాబా మాట్లాడుతూ..బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు, బదిలీపై వస్తున్న ఉపాధ్యాయులకు స్వాగతమని తెలిపారు. కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందని బదిలీపై వెళ్లే ఉపాధ్యాయులు మన పాఠశాల గురించి గర్వంగా చెప్పుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎంఈఓ వెంకటయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రాజశేఖర్ రెడ్డి, ఏఏపీసీ చైర్మెన్ వీణ, బదిలీపై వెళ్లిన వెంకట్ రామ్ రెడ్డి జీహెచ్ఎం, పి.శ్రీనివాసరెడ్డి, ఎస్ రామ్‌రెడ్డి, ఎంఏ హమీద్, జె.రామచందర్, శ్రీలత, జ్యోతి, కొత్తగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు రాంభూపాల్ రెడ్డి, మాణిక్యం, జ్యోష్ణ, పేనమ్మ, సయ్యద్, తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మాజీ ఎంపీపీ రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్



నవతెలంగాణ-యాచారం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా మంగళవారం మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ కలిశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యేకు మాజీ ఎంపీపీ ఫోటోను బహుకరించారు. దీంతో ఎమ్మెల్యే జ్యోతి శ్రీనివాస్ నాయక్‌ను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమృతసాగర్, మాజీ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచ్ దోస రమేష్, తదితరులు పాల్గొన్నారు.

77 ఏండ్ల స్వాతంత్ర భారతంలో

బ్రిటీషు పద్ధతులు పాటిస్తున్న పోలీసులు



- ఇంకా పోలీసుల కొలిమిలో ఎంతమంది అమాయకులు బలైపోతారో?
- నాగేందర్ పోలీసులకు ఆశ చూపించినందుకే సునీతను చిత్రహింసలకు గురిచేశారు
- దళిత మహిళ భర్తకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- థర్డ్ డిగ్రీని ఉపయోగించిన పోలీసులను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి
- హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారించి బాధితులకు న్యాయం చేయాలి
- పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు



నవతెలంగాణ-షాద్‌నగర్

77 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో వలస బ్రిటీష్ పద్ధతులు పోలీసులు పాటిస్తున్నారని, ఇలాంటి పోలీసుల వలన ప్రభుత్వాలకు చెడ్డ పేరు వస్తుందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణ రావు అన్నారు. దళిత మహిళ సునీతపై షాద్‌నగర్ పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడంతో పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిజానిర్ధారణ చేశారు. ముందుగా కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడకు చేరుకుని జరిగిన విషయాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పోలీసుల చప్పుడు లేని పరిపాలన కొనసాగిస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి పాలనలో ఇప్పటికే ఒక లాకప్ డెత్, ఎన్‌కౌంటర్ కూడా జరిగిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో 13 లాకప్ డెత్‌లు జరుగా,కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మించి పాలన కొనసాగించే ఆలోచన చేస్తుందని విమర్శించారు. ఇంకా పోలీసుల కొలిమిలో ఎంత మంది అమాయకులు బలికావాల్సి వస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. దొంగతనం నెపంతో ఒక మహిళను సాయంత్రం ఆరు గంటల తరువాత పోలీస్ స్టేషన్‌లో ఎలా ఉంచారని, రాత్రి రెండు గంటలకు కొట్టి ఎవరైతే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారో, వారి కారులోనే పంపడం ఏంటని నిలదీశారు. నాగేందర్ పోలీసులకు ఏదో ఆశ చూపిస్తే, పోలీసులు ఇంత కఠినంగా వ్యవహరించా, లేదా నాగేందర్ పోలీసులకు ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నించారు. రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్‌లో సునీత మహిళను వివస్త్రను చేసి నాగేందర్ అనే వ్యక్తితో రాత్రి చెడ్డి తెప్పించి ఆమెకు ఇప్పించడం ఏంటని, ఒక ప్రయివేటు వ్యక్తిని పోలీస్ స్టేషన్‌లోకి ఏలా అనుమతి ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల దెబ్బలు తిని పూర్తి అంగవైకల్యానికి గురైన బాధిత మహిళ భర్తకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో పాటుగా, వారి కుమారునికి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించి, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలైన సునీతకు మెరుగైన వైద్యం అందించాలని, వారికి ఉండడానికి ఇల్లు లేనందున వారికి పక్కా గృహం ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలన్నారు. ఇంతేకాకుండా ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సుభాన్, ప్రధాన కార్యదర్శి బాలయ్య, సహాయ కార్యదర్శి రాములు, లక్ష్మి నారాయణ, వెంకటయ్య, బాలకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ సంస్థలకు అప్పగించొద్దు

- సీఐటీయూ మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్

నవతెలంగాణ-కేశంపేట

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం సరైంది కాదని సీఐటీయూ మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హరే రామ హరే కృష్ణ లాంటి సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించొద్దని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట కార్మికులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న కార్మికులను విస్మరించడం సరికాదన్నారు. గత 24 ఏండ్లుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల పైచిలుకు మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని కార్మికులను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. 'హరే రామ హరే కృష్ణ', 'అక్షయపాత్ర లాంటి సంస్థ'లకు అప్పజెప్పాలని కొడంగల్‌లో పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడానికి ప్రయత్నించినట్టు ఆరోపించారు. దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 54 వేల మంది కార్మికుల పొట్టలు కొట్టే ఈ పథకాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులనే కొనసాగిస్తూ, రూ.10 వేలు వేతనం అందించి, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాన్ని కల్పించి, కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. లేనియెడలా కార్మికులు అంతా ఏకమై, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు అలివేలు, అక్కమ్మ కళావతి, బాలమణి, నీలమ్మ, జ్యోతి, వసంత, సువర్ణ, వెంకటయ్య, సత్యమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న టీచర్లకు సన్మానం



నవతెలంగాణ-చేవెళ్ల

ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమని దామరగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, శశికళ, శివ శంకరచారి, సరితలను గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సమావేశానికి గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, మాజీ పాఠశాల చైర్మెన్ తెలుగు అంజయ్య, దాతలు శేఖర్ ఘనపురం, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు దొడ్డి మల్లేష్, వై.మల్లేష్, మహిపాల్, ఏఏపీసీ చైర్‌పర్సన్ దివ్య, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్. సంగీత, ఉపాధ్యాయులు బాలాజీ, కిరణ్, ఆంజనేయులు, సుమజ, అలాగే గ్రామ యువత పాఠశాల పూర్వ విద్యార్థులు అనిల్, రజినీకాంత్, ప్రదీప్, మహేందర్, శివ, ప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల ఛేదనలో సీసీకెమెరాలు కీలకం

- కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు
- కొడిచెర్లలో అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-కొత్తూరు

కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు అన్నారు. మంగళవారం మండలంలోని కొడిచర్ల గ్రామంలో నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు, పండగలలో శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా కలిసి, మెలిసి సామరస్యంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి. శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నాయకులు పంపుల నరసింహ గౌడ్, మోహన్ నాయక్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధుల నివారణకు ఏఎంపీఐ హెచ్‌హెచ్‌ఎఫ్ ఆస్పత్రి

ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, ఏఎంపీఐ-యూఎస్ఏ సహకారంతో షాహీన్‌నగర్‌లోని మసీదులో జ్వరాలు, అంటువ్యాధుల చికిత్స కోసం ఏఎంపీఐ హెచ్‌హెచ్‌ఎఫ్ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. 20 పడకల ఈ ఆస్పత్రిలో 5 పడకలతో ఎమర్జెన్సీ క్యాజువాలిటీ కూడా ఉంది. ఇది గుండెపోటు రోగులకు కూడా చికిత్స అందించనుంది. పరిశుభ్రత లోపం, స్వచ్ఛమైన తాగునీరు లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో టైఫాయిడ్, డెంగ్యూ, చికున్‌గున్యా, డయేరియా వంటి అంటు వ్యాధులు తీవ్రంగా ప్రబలుతున్నాయి. వీటికి చికిత్స చేయడానికి ఇన్‌పేషెంట్ సౌకర్యం ఆవశ్యకత దృష్ట్యా మసీదు మొదటి అంతస్తులో 2 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఏఎంపీఐ లక్ష డాలర్లను విరాళంగా అందించింది. దీని నిర్వహణ ఖర్చును కూడా అందించనుంది. ఇందులో ఆధునిక పరికరాలు, ఆక్సిజన్ పైప్‌లైన్, పారా మానిటర్లు, డీఫిబ్రిలేటర్లు, సమర్థులైన వైద్యులు, నర్సుల బృందం కలదు. కుల,మతాలకు అతీతంగా రోగులకు ఉచితంగా చికిత్స అందించనున్నారు. ఓల్డ్ సిటీలోని కిరాణా స్టోర్‌లో పని చేస్తున్న ఒంటరి తల్లి, ఈమె గౌస్‌నగర్ ప్రాంతానికి చెందినది. ఈమె కుమార్తె 11 ఏండ్లఅలేఖ్య ఈ కేంద్రంలో వైరల్ హెపటైటిస్, యూటీఐ కోసం అడ్మిట్ అయ్యింది. కాగా ఆమెకు ఉచితంగా చికిత్స అందించారు. విజయవంతంగా చికిత్స పొందిన మొదటి రోగులలో ఒకరు. 15 రోజుల క్రితం ప్రారంభించిన ఈ ఆస్పత్రిలో ఇప్పటివరకు 125 మంది రోగులకు ఉచితంగా చికిత్స అందించారు. 80 మంది పెద్దలు, 45 మంది పిల్లలు చికిత్స పొందారు. 40 శాతం మంది రోగులు ఎంటెరిక్ ఫీవర్‌కు, 30 శాతం మంది అక్యూట్ జీఈ, 10 శాతం న్యుమోనియా, డెంగ్యూ తదితర చికిత్స పొందారు. ఇప్పటివరకు చికిత్స పొందిన 125 మంది రోగుల మొత్తం పొదుపు రూ. 75 లక్షలు. ఈ ప్రాంతంలో ఆరోగ్య సౌకర్యాలు అంతగా లేవు. ఈ కేంద్రం రోజువారీ వేతన జీవులు, వలస కార్మికులు ఎక్కువగా ఉన్న పేద రోగులకు ఒక్కో బెడ్‌కు రోజుకు రూ. 5వేల నుంచి రూ.10వేల వరకు ఆదా చేస్తుందని అంచన. ట్రాపికల్, ఇన్ఫెక్షియస్ డిసీజ్ సెంటర్‌ను బోర్డ్‌ఆఫ్ ఏఎంపీఐ యూఎస్ఏ కార్యదర్శి డాక్టర్ జైనాబ్ బేగ్ లాంఛనంగా ప్రారంభించారు. యూఎస్ఏలోని కార్నెల్ యూనివర్శిటీ ఎన్వై నుంచి ఉన్నత ఇంటర్నల్ మెడికల్ కన్సల్టెంట్, ఉస్మానియా మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థి, మసీదు అధ్యక్షుడు, జమియత్ అహ్లే హదీస్ సభ్యుడు జనాబ్ హబీబ్ అక్వీల్ సమక్షంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ప్రతినిధి ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ..ఈ కాలంలో అంటు వ్యాధులు అధికంగా ప్రబలు తున్నాయి. ఈ ప్రాంతంలో నివాసితుల కోసం ఏర్పాటు చేశామన్నారు.

డివిజన్ అభివృద్ధికి సహకరించాలని వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కాకతీయ నగర్ ప్రధాన బస్ రూట్ రోడ్డు, శివ నగర్‌లో రోడ్లకు, బడ్జెట్ రిలీజ్ చేయాలని కోరారు. వీటికి కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ కమ్యూనిటీ హల్‌ను, మల్టీలెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా తీర్చిదిద్దాలని, ఎస్ఎన్‌డీపీ ఫేజ్-2లో వినాయక్ నగర్‌లోని నాలాలను అభివృద్ధి చేయాలని మరో వినతి పత్రం ఇచ్చామన్నారు. నాలాలో పూడిక పూర్తిగా తియ్యలేదని కంప్లయింట్ ఇవ్వడంతో పెండింగ్ పనులను పూర్తి చేయాలని డీఈని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

యువతకే అధిక ప్రాధాన్యత - కేటీఆర్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రానున్న ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారని బిఆరెస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తెలిపారు. నిజమైన గులాబీ కార్యకర్తలకు పార్టీ పదవులు దక్కనున్నట్లుగా వెల్లడించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేసినట్లు తెలిపారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం నందినగర్‌లోని ఆయన నివాసంలో కలిసి ఫోటో ఫ్రేమ్‌ను అందజేశారు. దాన్ని చూసి కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాల్ని జనంలోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని రాజకీయ పరిణామాలపై కేటీఆర్ ఆరా తీశారు. జనంలో ఉండాలని రవీందర్ యాదవ్‌కు ఈ సందర్భంగా సూచించారు. రానున్న రోజుల్లో మంచి అవకాశం దక్కనున్నట్లుగా వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT HUZURABAD
O.S.NO. 129 OF 2024

Between:
1.Garampalli Sushila @Susheela
2.Garampalli Ramesh
3.Garampalli Srinivas
4.Surabu Madhavi
...Plaintiffs

AND

1. The Sub Registrar, Abdullapurmet Mandal, Ranga Reddy District.
2. To whomsoever it may concern.
...Defendants

To,
1.The Sub Registrar,Abdullapurmet Mandal, Ranga Reddy District.
2. To whomsoever it may concern.

Take notice that above named plaintiffs filed a suit for declare the plaintiffs are the legal heirs of Late Garampalli Rajaveeru and that the above case is posted to 15 day of July, 2024 has been fixed for hearing thereof and that, if you intend to oppose the same, you must appear on the said **27-08-2024 at 10.30 am** in this Court in person or by a duly authorized pleader, and that, in default of your appearance, the said application may be heard and determined in your absence.

Any relation or friend of the said of Garampalli Rajaveeru shall appear and be heard upon the said suit and shall inspect and obtain a copy of plaint, and it shall not be necessary to present any application for this purpose.

"By order of the Court"
Sd/-
Y. LINGAMURTHY
Advocate, Huzurabad

IN THE COURT OF THE HON'BLE VII ADDL JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT : HAYATHNAGAR
O.S.No: 474 OF 2020

BETWEEN
V.Narsimha Reddy & Others
....Plaintiffs

And

V. Vanaja Rani & Others
....Defendants

To.
2. Smt.M.Radhika, D/o.Late M.Ravinder.R/o.Plot No.47, Tirumala Gruha Nirman, Ventur, Rangannaguda Village, Abdullapurmet Mandal, R.R District.

The above mentioned Plaintiffs have filed the present suit for Declaration of Registered sale Deeds which are void and not binding on the plaintiffs and Perpetual injunction against the Defendants. As per the orders passed by this Hon'ble court 1 am issuing this Publication in newspaper to the Defendant No: 2]. Smt.M.Radhika, D/o.Late M.Ravinder, in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court on 03-09-2024 at 10.30A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates

నవతెలంగాణ 9
రంగారెడ్డి - వికారాబాద్
బుధవారం ఆగస్టు 14 2024 www.navatelangana.com

'విద్యుత్ స్తంభాలపై అక్రమ వైర్లను తొలగించండి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

వర్షా కాలం కారణంగా ప్రమాదాలను నివారించేందుకు టీజీఎస్ పీ డీసీల్ సీఎండీ ఇచ్చిన ఆదేశాల మేరకు విద్యుత్ స్తంభాలపై పేరుకుపోయిన అక్రమ వైర్ల తొలగింపు ప్రక్రియను వెంటనే అమలు చేయాలని కోరుతూ విద్యుత్‌శాఖ ఏడీకి టీపీసీసీ కార్యదర్శి సామ్యూల్ కార్తీక్ వినతిపత్రం అందజేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాను గతంలో జీహెచ్ఎంసీ అధికారులకు కూడా ఇట్టి సమస్యపై ఫిర్యాదు చేసిన విషయాన్ని విద్యుత్ ఏడీకి తెలిపారు.

రెవెన్యూ గ్రామాలకు అధికారితో పాటు, అసిస్టెంట్‌ను నియమించాలి

రెవెన్యూ సంఘం జిల్లా నాయకులు ఎండీ గౌస్



నవతెలంగాణ-కందుకూరు

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారితో పాటు ఒక రెవెన్యూ అసిస్టెంట్, ఉండేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సంఘం జిల్లా నాయకులు ఎండీగౌస్ మంగళవారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటనలో తెలిపా రు. గ్రామ రెవెన్యూ అధికారులుగా పనిచేసిన 2020 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వీఆర్వో, వీఆర్ఏలను అన్ని ప్రభుత్వ శాఖల పంపించారు. వారందరికీ రెవిన్యూ శాఖకు తీసుకొని గ్రామంలో రెవెన్యూ అధికారులుగా నియమించాలని కోరారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ-యాచారం

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రి పనితీరును డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్యం అందేవిధంగా పనిచేయాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు.

సాప్ తరగతుల అవహనా సదస్సు

- విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ కన్నా లక్ష్మీ నారాయణ



నవతెలంగాణ-ఆదిబట్ల

సాప్ తరగతుల అవగాహనా సదస్సుతో సాంకేతిక రంగంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని బొంగళూర్‌గేట్ సమీపంలోని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్యునేట్ వారి సౌజన్యంతో నిరంతరంగా సాప్‌తరగతులు నిర్వహించేందుకు మంగళవారం అవగాహనా సదస్సు పోటీ పరీక్ష నిర్వహించారు. ఇందులో దాదాపు 200వందల 40మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చైర్మెన్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ బిటెక్, 2వ, 3వ, 4వ సంవత్సరపు విద్యార్థులకు సాప్ తరగతులను వంతుల వారిగా ప్రాజెక్ట్ మానేజర్ అప్సర పాషా, టెక్నికల్ మానేజర్ మోహన్, ట్రైనీ సాయికృష్ణ నిర్వహిస్తార ని తెలిపారు. అనంతరం టెక్నికల్ మానేజర్ మోహన్ మాట్లాడుతూ.. ఇలాంటి శిక్షణా తరగతులు బయట నేర్చుకుంటే అధిక మొత్తంలో డబ్బులు వసూలు కానీ మన కళాశాలలో ఉచితంగా నిర్వహిస్తున్నాం. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, సెక్రెటరీ శ్రీధర్‌రెడ్డి, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మాడుగులకు తహసీల్దార్‌ను నియమించాలి

- అదనపు బాధ్యతల పని భారంతో డీటీ
- తహసీల్దార్‌ను నియమించాలని ప్రజల విజ్ఞప్తి



నవతెలంగాణ-మాడుగుల

మాడుగుల మండలానికి తహసీల్దార్‌ను కేటాయించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇంతకు ముందు ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సునీల్ గత నెల 25న కలెక్టరేట్ కార్యాలయానికి బదిలీ కావడంతో పోస్టు ఖాళీగా ఉండి పోయింది. అప్పటినుండి తహసీల్దార్ విధులను డిప్యూటీ తహసీల్దార్‌కు అప్ప గించారు. తహసీల్దార్ నిర్వహించే రిజిస్ట్రేషన్ విధులు ఇతర కార్యకలా పాలని డీటీకి అప్పజెప్పడంతో డీటీకి కార్యాలయ నిర్వహణ, డీటీ విధులతో పాటు తహసీల్దార్ నిర్వహించే రిజిస్ట్రేషన్ ఇతర అన్ని విధులు డీటీ రాజశేఖర్ చూస్తుండడంతో పరిభారం పెరిగి సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మాడుగుల మండలానికి తహసీల్దార్‌ను నియమించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా గణేష్ గుప్త జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-శంషాబాద్

కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ సర్పంచ్‌ఆర్.గణేష్‌గుప్త జన్మదిన వేడుకలు శంషాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. బాణ సంచా పేలుస్తూ బ్యాండ్ బాజాలతో డప్పుల దరువులతో డ్యాన్సులు చేసుకుంటూ ఆయన నివాసం వద్దకు వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని గణేశ్ గుప్తాను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కె. సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు కే. చంద్రారెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, బొమ్మ దవణాకర్ గౌడ్, దూడల వెంకటేష్ గౌడ్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, ఇ. అజయ్, జహంగీర్ ఖాన్, మేకల వెంకటేష్ ముదిరాజ్, జిట్టే సిద్దులు,పి. శ్రీకాంత్ యాదవ్, వై. కుమార్, మురళి యాదవ్, అనేగౌని శ్రీకాంత్ గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల ప్రసాద్, పి. జ్ఞానేశ్వర్ యాదవ్, ఆర్. కరుణాకర్ రెడ్డి , కట్ట సంతోష్, తాజ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు సీఎం సహాయనిధి వరం'

నవతెలంగాణ-రాజేంద్రనగర్

వైద్య ఖర్చులు భరించలేని పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఒక వరంలా పనిచేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గానికి సంబంధించిన సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద ప్రజలు వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే సీఎం సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కార్డు కూడా గుర్తింపు పొందిన ప్రయివేట్ హాస్పిటల్లో పనిచేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కలీం, లక్ష్మారెడ్డి, అనిల్, శ్రీనివాస్, కోట పవన్, సిద్ది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనుమతుల్లేని వెంచర్లు షురూ



- పనులు పూర్తి చేయకుండానే విక్రయాలు
- ప్రభుత్వానికి నిర్ణీత రుసుం చెల్లించకుండానే ప్లాట్ల విక్రయాలు

నవతెలంగాణ-మాడ్గుల

మండల పరిధిలోని కొలుకులపల్లి రెవెన్యూ శివారు పరిధిలో నాగార్జునసాగర్-హైదరాబాద్ జాతీయ రహదారికి ఆనుకొని సోలార్ ప్లాంట్ ఎదురుగా సర్వేనెంబర్ 42, 43, 44లలో సుమారు 9 ఎకరాల 32 గుంటల భూమిలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా శ్రీ అమరావతి హెూమ్స్ పేరిట వెంచర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. 2023లో సదరు వెంచర్ నిర్వాహకులు డీటీసీపీ అప్రూవల్‌కు దరఖాస్తు చేసుకోగా 2023లో ఎల్పీ నెంబర్ జారీ అయినప్పటికీ సుమారు ఏడాదికాలంగా గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన నిర్ణీత రుసుం చెల్లించకుండా.. జీపీకి కేటాయించవలసిన 10 శాతం భూమి, మార్ట్ గేజ్ చేయవలసిన 15 శాతం భూమిని కూడా చేయకుండానే వెంచర్ పనులు మొదలుపెట్టారు. అంతేగాకుండా హైవేకు ఆనుకొని ఉన్న షట్టర్ ప్లాట్లు సైతం గజానికి రూ.20వేల చొప్పున విక్రయాలు పూర్తి చేసినట్లు సమాచారం. లేఅవుట్ ఫీజు చెల్లించకుండా జీపీకి 10 శాతం భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా వెంచర్‌కు బంధించిన బోర్డులు, ప్రచారానికి సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారుల అండతో వెంచర్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వెంచర్ ముందు భాగం హైవేకు ఇరువైపులా పెద్దపెద్ద ప్రచార హెూర్డింగ్లు ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారుల అలసత్వం వహించడం వల్ల గ్రామపంచాయతీకి ప్రభుత్వానికి రావలసిన ఆదాయం కోల్పోవడంతో పాటు అనుమతులు రాకుండానే విక్రయాలు జరపడం వల్ల కొనుగోలుదారులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు వెంచర్‌పై ఆదిలోనే చర్యలు తీసుకోకపోతే ప్లాట్లు కొనుగోలు చేసే గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద ప్రజలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నోటీసులు జారీ చేశాం

గ్రామ పంచయతీకి చేయవలసిన భూమి మార్ట్ గేజ్ పై ఇతర అంశాలపై వెంచర్నిర్వాహకులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. రెండు రోజుల్లో కడతామని చెప్పారు. ఇప్పటివరకు కట్టలేదు. ఉన్నతాధికారులకు నివేదిస్తా

– నవీన్, పంచాయతీ కార్యదర్శి, కొలుకులపల్లి

అన్నం పెట్టే వారిని ఆకలితో మాడుస్తారా.. ?





- మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు గణేష్
- శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా
- ఎంఈఓకు వినతిపత్రం అందజేత
- వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్
- 'భోజనం' ప్రయివేటుకు ఇస్తే సహించేది లేదు
- సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన

నవతెలంగాణ-శంషాబాద్

అన్నం పెట్టే వారిని ఆకలితో మాడ్చే సంస్కృతి ఏమిటని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు గణేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వంట చేస్తున్న కార్మికులు మంగళవారం శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేసిన అనంతరం ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మొండి చేయి చూపిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నామని ఇది తమ ఘనతను చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆ వంట చేసి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఖాళీ గిన్నెలు చూపిస్తున్నదన్నారు. ఒక్క రోజు వందల మంది విద్యార్థులకు వంట చేసి పెడితే ఆ కష్టం ఎలా ఉంటుందో వంటచేసి అవగాహన చేసుకోవాల న్నారు. వంట చేసే వారిని కనీసం గుర్తించకుండా వారికి వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్తుందో చెప్పాలన్నారు. వందల మంది విద్యార్థులకు వంట చేసి పెట్టడం ఆశామాషీ విషయం కాదన్నారు. ప్రభుత్వం ఆదుకుంటుందన్న చిన్న ఆశతో విద్యార్థులకు వంట చేసి పెడుతున్నామని తెలిపారు. సరైన సమయానికి వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. భోజన కార్మికుల పట్ల గత ప్రభుత్వం మాదిరే ప్రస్తుత ప్రభుత్వం కూడా వివక్ష చూపిస్తుందన్నారు. తల్లి లాగా వంటలు చేసి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులను వద్దనుకొని పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా సతాయిస్తున్నారని తెలిపారు. కుటుంబంలో తల్లిలాగా పాఠశాలల్లో వంట చేసి పెడుతున్నామని ఆ గౌరవాన్ని మధ్యాహ్న భోజన కార్మికులకు ఇవ్వాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించి తమ పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. హరే రామ-హరేకృష్ణ, అక్షయపాత్ర లాంటి సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలను క్రమం తప్పకుండా నెల నెలా చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా, డ్రెస్‌కోడ్ వంటివి కల్పించాలన్నారు. సమస్యల పరిష్కా రానికి సీఐటీయూ నాయకులు కార్మికులను సీఎం చర్చలకు పిలవాలన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే విధులు బహిష్కరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజేష్, భారతమ్మ, సావిత్రి, రవీందర్, సునీత, శివరాణి, శారదమ్మ, లక్ష్మీదేవి, లావణ్య, రజిత పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం' ప్రయివేట్ పరం



- సీఐటీయూ సంఘం మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు
- ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-కందుకూరు

54 వేల మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టడానికి సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ సంస్థకు అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తున్నారని వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ సంఘం మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు డిమాండ్ చేశారు. మంగళవారం కందుకూరు ఆర్డీ వో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ..మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ, హరేకృష్ణ లాంటి సంస్థలకు ఇవ్వకూడదన్నారు. 24 ఏండ్లుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో వంటలు చేస్తున్నారని తెలిపారు. వీరికి అడపాదడపా బిల్లులు చెల్లిస్తూ, జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతీ నెల బిల్లులు చెల్లించి, నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్నం సంఘం అధ్యక్షురాలు ప్రభావతి కార్యదర్శి కళ్యాణ్ శ్రీనివాస్, అండాలు, లక్ష్మమ్మ స్వప్న మంజుల, సత్తెమ్మ, ప్రమీల, రాధా, పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం' ఫౌండేషన్‌కు ఇవ్వడం విరమించుకోవాలి



- యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు వై స్వప్న
- హరేరామ-హరే కృష్ణ ఫౌండేషన్‌కు అప్పగించొద్దు

నవతెలంగాణ-యాచారం

మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇచ్చే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు వై స్వప్న డిమాండ్ చేశారు. మంగళవారం యాచారం తహసీల్దారు అయ్యప్పకు మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఆమె వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేలను ఇవ్వాలని కోరారు. 9 నెలల నుంచి వారికి రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. హరేరామ హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 54వేల మంది కార్మికుల కుటుంబాలు బతుకుతున్నాయని గుర్తుచేశారు. వారి పొట్ట కొట్టే పనిని ప్రభుత్వం చేయొద్దని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిర్ణయాన్ని అమలు చేస్తామనడం వారికి అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునర్ ఆలోచించి హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పజెప్పడం విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఎల్లేష్, సీఐటీయూ మండల కన్వీనర్ చందు నాయక్, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, చంద్రకళ, మల్లారి, కార్మికులు పద్మ, యాదమ్మ కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో అభివృద్ధి పనులు



- రూ.19 లక్షలతో సీసీరోడ్డు, వాటర్ పైప్‌లైన్
- చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-ఆదిబట్ల

శరవేగంగా ఆదిబట్ల మున్సిపల్‌లో అభివద్ధి పనులు జరుగుతున్నాయి. మంగళవారం ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడ గ్రామంలోని 13వ వార్డులో ఎరుకలి సుజ్ఞానం ఇంటి నుండి బోగీడి జంగయ్య ఇంటివరకు ఆదిబట్ల మున్సిపల్ చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన నిర్మాణ సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కొంగర కలాన్ గ్రామంలోని తండా 6వ వార్డులో కోలాపకీర్ ఇంటి నుండి నీడన కవి అంజయ్య ఇంటి వరకు నీటి పైప్‌లైన్, పీర్ల కొట్టం నుండి అంగోత కవిత ఇంటి వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులకు రూ. 19లక్షల బడ్జెట్‌తో నూతన పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ కోలా నాగేష్, పొట్టి బుగ్గరాములు, ఏఈ వీరంజనేయులు, వార్డు సభ్యులు, ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



'పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం'



ట నవతెలంగాణ-మియాపూర్

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని కొండాపూర్, మాదాపూర్, చందానగర్ కార్పొరేటర్లు, హమీద్ పటేల్ జగదీశ్వర్ గౌడ్ మంజులా రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మియాపూర్‌లోని అశోక్ గ్రాండ్ హెూటల్‌లో శేరిలిం గంపల్లి టీయూడబ్ల్యుజే ఐజేయూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. శేర్లింగంపల్లి ప్రాంతాలలో అనేక సంవత్సరాలుగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న పాత్రికేయ వృత్తిలో ఉంటూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యంగా జర్నలిస్టు సొంత ఇంటి కల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా చందానగర్‌లో కేటాయించిన స్థలాన్ని ఇంటి నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శేర్లింగంపల్లి వర్కింగ్ జర్నలిస్ట్ సంగం నూతన కమిటీ సభ్యులందరికీ వారు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మీయ సత్కారాన్ని స్వీకరించిన అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయ్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన కార్పొరేటర్లుకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీయూ డబ్ల్యూ జేఐజేయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు ఎండి సలీం, శేర్లింగంపల్లి ప్రెస్‌క్లబ్ నాయకులు తిరుపతి రెడ్డి, మాధవ రెడ్డి, శ్యామ్, ప్రణయ్ ముదిరాజ్, దూపం ప్రసాద్, ఎండి యాసిన్, మహేందర్, నరేష్, కుమార్, మణికంఠ, రత్నం, వరుణ్ ప్రవీణ్, నర్సింహులు, శంకర్, శరీఫోద్దీన్, సతీష్, సతీష్, శంకర్, నరసింహ్మా, షకీల్, విజయ్, శశి, భూమేశ్, షఫీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు ఘనస్వాగతం



నవతెలంగాణ-మంచాల

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి కోసం హైద్రాబాద్‌కు వెళ్లారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లా టి యాదయ్య, నోముల మాజీ సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్‌లు తెలిపారు. 30 ఏండ్ల నుంచి ఏబీసీడీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేసి డిల్లీకి పోయి వర్గీకరణ సాధించి తిరిగి హైద్రాబాద్‌కు వస్తున్న సందర్భంగా మంద కృష్ణ మాది గకు స్వాగతం పలకడం కో సం హైద్రాబాద్ వెళ్లారని వారు తెలిపారు.

ప్రయివేట్ సంస్థలకు ఇస్తే సహించేది లేదు



- మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కోషాధికారి సరిత
- మండల ఐఆర్‌పీకి వినతిపత్రం

నవతెలంగాణ-మంచాల

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ సంస్థలకు ఇస్తే సహించేది లేదని మధ్యాహ్న భోజనం పథకం యూ నియన్ జిల్లా కోశాధికారి సరిత ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్న నిర్వహించి అనంతరం ఐఆర్‌పీ యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాటా ్లడుతూ.. మధ్యహ్న భోజన పథకాన్ని హరే రామ-హరేకృష్ణ లాంటి సంస్థలకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల పై చిలుకు కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని వండి పెడుతున్నారని తెలిపారు. సంవత్స రా నికి ఒకటి, రెండు సార్లు బిల్లులు, జీతాలు వచ్చిన చేసి వంటలు చేసి పెడుతున్నామని గుర్తుచేశారు. బిల్లులు సకాలంలో అందించక ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మి కుల పట్ల నిర్లక్ష్యం జరుగుతుందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా మధ్యాహ్న భోజనాన్ని హరే రామ హరే క్రిష్ణ, అక్షయ పాత్ర లాంటి సంస్థలకు అప్పజెప్పాలని కొడంగల్ పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకో వాడానికి ప్రయ త్నించారన్నారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్ర మంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ నాయకులు అలివేలు, రాజమ్మ లక్ష్మమ్మ భారతమ్మ అనిత, రాణీ, యాదయ్య రాధమ్మ పెంటమ్మ తదితరులున్నారు.



గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యా దవ్‌లు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులుతో కలిసి మంగళవారం మహారాష్ట్ర తుల్జాపూర్‌లో కొలువైన తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకున్నారు.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

స్వాతంత్ర్య దినోత్సవానికి
ఇన్‌చార్జి మంత్రులు

- ఉత్తర్వులు జారీ చేసిన సీఎం శాంతి కుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పంద్రాగస్టు వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసేందుకు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ల చైర్మెన్లకు బాధ్యతలు అప్పగించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖమ్మంలో, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్‌లో, మండలి చైర్మెన్ గుత్త సుఖేందర్‌రెడ్డి యాదాద్రి భువనగిరిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్‌లో, తుమ్మల నాగేశ్వర్‌రావు భద్రాద్రి కొత్తగూడెంలో, కరీంనగర్‌లో శ్రీధర్ బాబు, మహబూబ్‌నగర్‌లో జూపల్లి కృష్ణారావు, ములుగులో సీతక్క, నల్లగొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ, సిద్దిపేటలో పొన్నం ప్రభాకర్, హనుమకొండ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరిస్తారు.మహ్మద్ అలీ షబ్బీర్ అదిలాబాద్‌లో, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాలలో, జయశంకర్ భూపాలపల్లిలో పోదెం వీరయ్య,జనగామలో బీర్ల ఐలయ్య, జోగులాంబ గద్వాల్‌లో ఏపీ జితేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. పటేల్ రమేశ్ రెడ్డికామారెడ్డిలో, ఆసిఫాబాద్‌లో బండ ప్రకాశ్, మహబూబాబాద్‌లో రామచందర్ నాయక్, మంచిర్యాలలో హర్కార వేణుగోపాల్, మెదక్‌లో కే కేశవరావు, మేడ్చల్‌లో పట్నం మహేందర్ రెడ్డి, నాగర్‌కర్నూల్‌లో జి.చిన్నారెడ్డి, నారాయణపేటలో గుర్నాథ్ రెడ్డి, నిర్మల్ లో సిరిసిల్ల రాజయ్య. అనిల్ ఎరవత్రి నిజామాబాద్‌లో, పెద్దపల్లిలో నేరెళ్ల శారద, రాజన్న సిరిసిల్లలో ఆది శ్రీనివాస్, వనపర్తిలో ప్రీతం జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

రీడిజైన్లతో తడిసి మోపెడు
(మొదటిపేజీ తరువాయి)

పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నామని' తెలియజేశారు. బీఆర్ఎస్ నేతలు మాత్రం కాంగ్రెస్ సర్కారును విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. వైఎస్సార్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులు చేపట్టారని చెప్పారు

కనీసం డ్రైరన్ కూడా చేయలేదు:పొంగులేటి

సీతారామా ప్రాజెక్టుకు రూ.18,231 కోట్లకు గాను రూ. 7230 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయని రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మోటార్లు బీఆర్ఎస్ హయాంలోనే బిగించారని విమర్శించారు. కమీషన్ ఎక్కువ వస్తుంది కాబట్టే ముందు మోటార్లు పెట్టారన్నారు. కానీ కనీసం డ్రైరన్ కూడా చేపట్టలేదని చెప్పారు. గత మూడు ఎన్నికల్లో ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్‌కు ఇచ్చింది ఒక్కటే సీటు.. ఇక భవిష్యత్‌లో బిగ్ జీరో నేనని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో ఆ ఒక్క సీటు కూడా నా బొమ్మ పెట్టుకుని నా శిష్యుడే గెలిచాడని చెప్పారు. బీఆర్ఎస్ మాదిరిగా గత ప్రభుత్వం చేసిన పనులను తమ ప్రభుత్వం చేసినట్టుగా చెప్పడం లేదన్నారు. ఖమ్మం పౌరుషం ఏంటో నీ మామను అడుగు హరీశ్‌రావు అని వ్యాఖ్యానించారు. ఖమ్మం ప్రజలను ఎంత తక్కువ గోకితే ఆయనకు అంత మంచిదని అన్నారు.

ప్రెస్‌మీట్ ముఖ్యాంశాలు : మంత్రుల మాటల్లోనే

1.గోదావరి నది కుడి ఒడ్డున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది.

2.ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లోని రైతుల ఆయకట్టుకు, సాగునీటితో పాటు ప్రజలకు తాగునీరు, పారిశ్రామిక నీటి అవసరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించాలనేది లక్ష్యం.

3. నాగార్జునసాగర్ ఆయకట్టుతో పాటు వైరా, లంకాసాగర్, పాలేరు ప్రాజెక్టుల కింద ఆయకట్టు స్థిరీకరణకు ఈ నీటిని అనుసంధానం చేయాలనేది సంకల్పం.

4. 3.28 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతో పాటు 3.45 లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణతో కలిపి మొత్తం 6.73 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

5. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు రూ.18,286 కోట్ల అంచనాతో పరిపాలనా అనుమతులు జారీ చేసింది.

6. 2016 నుంచి 2023 నవంబర్ వరకు గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై రూ.7436 కోట్లు ఖర్చు పెట్టింది. అందులో రూ.5472 బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు. మిగతా రూ.1964 కోట్లు ప్రభుత్వ వాటా.

7.రూ. 7400 కోట్లు ఖర్చు పెట్టి ఎక్కడికక్కడ పనులు వదిలేసింది. ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. సీతారామ ప్రాజెక్టును నిరుపయోగంగా వదిలేసింది కేసీఆర్ ప్రభుత్వం. బీఆర్ఎస్ హయాంలో కనీసం 40 శాతం పనులు కూడా పూర్తి కాలేదు.

8.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఈ ప్రాజెక్టుకు మోక్షం కలిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మిగిలిన పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తయ్యాయి. జూన్ 26వ తేదీన డ్రైరన్, 27వ తేదీన వెట్ రన్ ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించింది.

9.ఈ ప్రాజెక్టు కాల్వను తవ్వి ఎక్కడికక్కడ వదిలేసిన దుర్మార్గం కేసీఆర్ ప్రభుత్వానిది. ఉన్న నీటిని ఎలా వాడుకోవాలనే ఆలోచనతో ముందడుగు వేసింది కొత్త ప్రభుత్వం.

10.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు వధా కాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు జరిపింది. ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటనకు వెళ్లినప్పుడు ఈ ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి వెంటనే రాజీవ్‌గాంధీ లింక్ కెనాల్‌ను ప్రతిపాదించింది.

11.ఈ లిఫ్ట్ ద్వారా వచ్చే నీటిని 8.6 కిలోమీటర్ల లింక్ కెనాల్ (రాజీవ్ కాల్వ) ఏర్పాటు చేసి నాగార్జునసాగర్ కెనాల్‌కు అనుసంధానం చేయటం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయం.

12.కేవలం రూ. 75 కోట్లు ఖర్చు పెట్టి రాజీవ్ లింకు కెనాల్ ను మూడు నెలల్లో పూర్తి చేయటం కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. విద్యుత్ సరఫరా, పంపింగ్ స్టేషన్లతోపాటు గత ప్రభుత్వం వదిలేసిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తొమ్మిది నెలల్లోనే రూ.482 కోట్లు విడుదల చేసింది.

13.ఆగస్టు 15న వైరాలో ఈ రాజీవ్ లింక్ కెనాల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. దీంతో దాదాపు 1.5 లక్షల ఎకరాలకు సాగునీరందుతుంది. తద్వారా సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని ఆయకట్టు రైతుల సాగునీటి కొరత తీరటంతో పాటు కొత్త ఆయకట్టుకు ప్రయోజనం చేకూరుతుంది.

14. పంపుహౌజ్‌లు, సగం కాల్వలు తవ్వి వదిలేసి ఇప్పుడు అది తమ గొప్పతనమైనట్టు బీఆర్ఎస్ లీడర్లు పోటీ పడి అబద్ధాలు చెబుతున్నారు.

గురుకుల సమస్యలపై ప్రభుత్వం స్పందన హర్షణీయం-కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకుల పాఠశాలల్లోని సమస్యలపై ప్రభుత్వం స్పందించటం హర్షణీయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఎనిమిది నెలల్లో విషాహారం కారణంగా దాదాపు 500 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లాలోని టీటీపేట ప్రభుత్వ పాఠశాలలో కలుషిత ఆహారం తిని దాదాపు 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల భోజనానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ పాఠశాలలను సందర్శించటం అభినందనీయమని తెలిపారు. మంత్రులు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల భోజనం సహా ఇతర అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. అంతా బాగానే ఉందన్నట్టు మొద్దు నిద్రలో ఉన్న సర్కార్‌ను మేల్కొనే విధంగా తమ పార్టీ కార్యకర్తలు కృషి చేసినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెయ్యి గురుకులాల్లో విద్యా, భోజనం, వసతులు బాగుండేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు.

చెట్టమ్మకు రంపపు కోత..

- హైవేలపై చెట్ల తొలగింపు
- హరితహారంలో నాటడం.. రోడ్ల పేర నరకడం
- దూర దృష్టి లేకుండా డీపీఆర్ తయారు
- ఆర్థిక భారం పేరిట ట్రీ ట్రాన్స్ లొకేషన్‌కు స్వస్తి
- ప్రభుత్వాలకు పట్టని వాల్టా చట్టం ప్రత్యామ్నాయ ఏర్పాటు
- హైదరాబాద్-పూణే 65 హైవే ఆరు లైన్ల విస్తరణ
- మదీనాగూడ-పోతిరెడ్డిపల్లి వరకు చెట్ల నరికివేత
- సిద్దిపేట జిల్లాలో రెండు ఎన్‌హెచ్ విస్తరణల్లో ఆరు వేల చెట్లు నేలమట్టం

ట్రాఫిక్ రద్దీ నివారణ కోసం నేషనల్ హైవే రోడ్లను విస్తరిస్తున్న నేపథ్యంలో ఎన్నో ఏండ్లుగా పెంచిన చెట్లను దారుణంగా నరికేస్తున్నారు. ఓవైపు హరితహారం పేరుతో మొక్కలు నాటుతూ.. మరోవైపు చెట్లను కూకటివేళ్లతో పెకలించేస్తున్నారు. హైవేల విస్తరణకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం అనివార్యమైనప్పుడు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి. లేదంటే ట్రీ ట్రాన్స్ లొకేషన్ పద్ధతిలో భారీ వృక్షాలను మరో చోట నాటాలి. ఇవేవీ కేంద్ర, ప్రభుత్వాలకు పట్టట్లేదు. జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం కోసం డీపీఆర్ తయారు చేయడంలోనూ దూర దృష్టి లోపిస్తున్నది. రాబోయే ఇరయేండ్ల అవసరాల రీత్యా నాలుగు లైన్ల నుంచి ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించాల్సి ఉంటది. నాలుగు లైన్ల రోడ్డు వేశాక ఇరువైపులా చెట్లను పెంచే సమయంలోనే భవిష్యత్‌లో ఆరులైన్ల విస్తరణకు అడ్డు లేకుండా చెట్లను నాటాలనే దూర దృష్టి లేని కారణంగానే హైదరాబాద్-పూణే 65వ నెంబర్ జాతీయ రహదారి వెంట వేలాది చెట్లను నరికేస్తున్నారు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్-పూణే 65వ నెంబర్ జాతీయ రహదారి సంగారెడ్డి, బీదర్ మీదుగా విస్తరించింది. డివైడర్‌తో కలిపి 200 అడుగుల వెడల్పుతో నాలుగు లైన్ల రోడ్డు ఉంది. పెరిగిన రద్దీ, రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఈ ఎన్‌హెచ్ హైవేను ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించేందుకు ఎన్‌హెచ్ఏఐ ప్రతిపాదించింది. ఈ మేరకు రూ.1200 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా.. 2022-23 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ.900 కోట్లు కేటాయించింది. రంగారెడ్డి జిల్లా మదీనాగూడ నుంచి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డుకు ఇరు వైపులా 50 అడుగుల చొప్పున హైవే విస్తరణ పనులు షురూ అయ్యాయి. మదీనాగూడ, లింగంపల్లి, పటాన్‌చెరు, ముత్తంగి, ఇస్నాపూర్, లక్డారం, రుద్రారం, గణేష్‌గడ్డ, కంది, సంగారెడ్డి, పోతిరెడ్డిపల్లి వరకు 45 కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణ కోసం ఇరువైపులా ఉన్న వాణిజ్య, ఇతర నిర్మాణాలతోపాటు చెట్లనూ తొలగించాలని కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే పటాన్‌చెరు నుంచి పోతిరెడ్డిపల్లి వరకు రోడ్డు ఇరులైపులా చెట్లను తొలగిస్తున్నారు.

మదీనాగూడ నుంచి సంగారెడ్డి వరకు చెట్ల నరికివేత

సంగారెడ్డి, కంది, గణేష్‌గడ్డ, రుద్రారం, ఇస్నాపూర్, ముత్తంగి వరకు 34 కిలో మీటర్ల మేర ఎన్‌హెచ్ 65 విస్తరణ పనుల కోసం ఇరువైపులా ఉన్న చెట్లను నరికేస్తున్నారు. పాతికేండ్ల పూర్వమే ఈ రోడ్డును నాలుగు లైన్లుగా మార్చారు. జాతీయ రహదారి కావడంతోపాటు పారిశ్రామిక ప్రాంతమైనందున హైవే వెంట ఇరువైపులా రెండు వరుసల్లో చెట్లను పెంచారు. అంతకు పూర్వం ఉన్న భారీ వృక్షాలతోపాటు ఈ పాతికేండ్ల నుంచి పెంచిన వేలాది చెట్లు రోడ్డు వెంట ఉన్నాయి. ఇప్పుడు ఆరు లైన్ల రోడ్డు విస్తరణ కోసం ఇరు వైపులా సుమారు 110 అడుగుల వెడల్పు జరగాల్సి వస్తున్నందన వేల సంఖ్యలో చెట్లను దారుణంగా నరికేస్తున్నారు. జేసీబీలు పెట్టి కూల్చడం, యంత్రాలతో నరికేయడం చకాచకా జరిగిపోతోంది. చెట్లను నరికేస్తూ కలపను తరలిస్తున్నారు. సంగారెడ్డి నుంచి పటాన్‌చెరు వరకు రోడ్డు వెంట, సమీపంలో ఉన్న వేలాది పరిశ్రమల నుంచి వెలువడే వాయు, వ్యర్థ కాలుష్యం నుంచి వృక్షాలు రక్షణగా ఉండేవి. దారి వెంట సేదతీరేందుకు నీడగా ఉండేవి. అలాంటి చెట్లను రంపాలతో కోసి పడేస్తున్నారు.

సిద్దిపేట జిల్లాలోనూ ఆరు వేల చెట్ల తొలగింపు

సిద్దిపేట జిల్లాలో రెండు జాతీయ రహదారుల విస్తరణ జరుగుతోంది. సిద్దిపేట మీదుగా మెదక్ వరకు 765, జనగామ నుంచి దుద్దెడ మీదుగా సిద్దిపేట, సిరిసిల్ల వరకు 365బీ హైవేలను విస్తరిస్తున్నారు. ఎల్కతుర్తి నుంచి మెదక్ వరకు 5 వేల చెట్లను, జనగామ నుంచి సిద్దిపేట వరకు వెయ్యి చెట్లను నరికేశారు. ఎల్కతుర్తి నుంచి మెదక్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రెండో ప్యాకేజీ హుస్నాబాద్ డివిజన్‌లో జిల్లెలగడ్డ నుంచి సిద్దిపేట డివిజన్‌లోని రంగధాంపల్లి వరకు 47 కిలో మీటర్లు చెట్లు తొలగించారు. జనగామ నుంచి దుద్దెడ వరకు 45 కిలో మీటర్ల హైవేకు సంబంధించి చేర్యాల సమీపంలో గురిజకుంట వద్ద 500 భారీ వృక్షాలను తొలగించారు. సిద్దిపేట నుంచి సిరిసిల్ల జిల్లా ఇల్లంత వరకు కూడా 30 కిలో మీటర్ల దూరంలో రోడ్డు విస్తరణ కోసం భారీ స్థాయిలో చెట్లు కనుమరుగయ్యాయి.

హరితహారం పేర పెంచుడు.. రోడ్ల పేర నరుకుడా..?

ప్రభుత్వాలు పచ్చదనం పేరిట చెట్లను పెంచుతున్నాయి. రోడ్ల విస్తరణ పేర అవే ప్రభుత్వాలు చెట్లను నరుకుతున్నాయి. మొక్కలు పెంచేందుకు ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్న పాలకులు అవే చెట్లను నరికేందుకు కూడా ప్రజా ధనాన్ని వెచ్చిస్తున్నారు. లక్షల సంఖ్యల్లో హరితహారం పేరిట మొక్కలు నాటుతున్నారు. మరోపక్క ఎన్‌హెచ్ హైవేల విస్తరణ పేర వేలాది వృక్షాలను నరికేస్తున్నారు. దీంతో ప్రజా ధనం లూటీ అవ్వడమే కాకుండా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పలువురు పర్యావరణవేత్తలు హనుమంతు గౌడ్ అభిప్రాయ పడుతున్నారు.

ప్రత్యామ్నాయం పట్టని వైనం

జాతీయ రహదారుల విస్తరణకు అడ్డంగా ఉన్న చెట్లను నరికేయాల్సి వస్తే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి. తొలిగించే చెట్లకు బదులు మరోచోట మొక్కలు నాటి పెంచాల్సి ఉంది. హైవే నిర్మాణానికి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాల్సి వస్తే నిబంధనల మేరకు ఒక చెట్టు నరికితే ఒక్కో చెట్టుకు రూ.500 డిపాజిట్ చేసినా వాల్టా చట్టం ప్రకారం ఒక్క చెట్టుకు రెండు మొక్కలు పెంచాల్సి ఉంది. కానీ..! ఎన్‌హెచ్ఎఐ, రాష్ట్ర ఆర్అండ్‌బీ అధికార యంత్రాంగానికి పట్టట్లేదు. 20 నుంచి 60 ఏండ్ల వయస్సున్న వృక్షాల్ని బతికిచేందుకు ట్రీ ట్రాన్స్ లోకేషన్ ద్వారా ఇతర ప్రాంతాల్లో నాటాల్సి ఉంది. అయితే, దానికి ఒక్కో చెట్టుకు రూ.25 వేల వరకు ఖర్చు వస్తుందన్న నెపంతో కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. ఆ దిశగా ప్రభుత్వం, అధికార యంత్రాంగం కూడా పర్యవేక్షించడం లేదు.

ప్రాణాలు అడ్డు పెట్టైనా భూములు కాపాడుకుంటాం

- ఫార్మా కంపెనీ పేరుతో కలుషితం చేస్తే ఊరుకోం : వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు
- కొడంగల్‌లో భూసదస్సు



నవతెలంగాణ-కొడంగల్

అభివృద్ధి పేరుతో పేదల భూములు గుంజుకుంటామంటే.. ఊరుకునేది లేదని, ప్రాణాలను అడ్డు పెట్టైనా వాటిని రక్షించుకుంటామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. ఫార్మా కంపెనీ పేరుతో ఇక్కడ భూమిని కలుషితం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య అధ్యక్షతన మంగళవారం భూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదన్నారు. కానీ, ప్రజలను ముంచి.. కార్పొరేట్ శక్తులకు, కాంట్రాక్టర్లకు మేలు చేస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇక్కడ ఫార్మా కంపెనీపై ప్రజల అభిప్రాయం ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నాలుగు నెలల ముందు ఫార్మా కంపెనీ రాదని చెప్పిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు ఎందుకు తీసుకొస్తున్నారని అన్నారు. వేల ఎకరాల సీలింగ్ భూమి ఉందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దాన్ని కొడంగల్ అభివృద్ధికి వాడుకోవచ్చని సూచించారు. కేవలం ఎస్సీ, ఎస్టీల భూములు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. భూ బాధితులందరూ ఐక్యంగా ఉండి భూములను రక్షించుకునేందుకు పోరాటం చేద్దామన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల సంఘం నాయకులు కొత్తూరు చంద్రయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి ఎరన్‌పల్లి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, వ్యకాస జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్కయ్య, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు, జేఏసీ నాయకులు వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రంగారెడ్డి కలెక్టరేట్‌లో 'ధరణి' దందా..

- 14 గుంటల భూమి క్లియరెన్స్‌కు రూ.8లక్షలు డిమాండ్
- ఏసీబీకి చిక్కిన అదనపు కలెక్టర్, సీనియర్ అసిస్టెంట్
- నిఘా పెట్టి పట్టుకున్న ఏసీబీ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి/ పెద్ద అంబర్‌పేట్

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో 'ధరణి' దందా వెలుగులోకి వచ్చింది. అదనపు కలెక్టర్, సీనియర్ అసిస్టెంట్ రూ.8లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గతంలో పలువురు కలెక్టర్లపై కూడా ఆరోపణలు వచ్చాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జక్కిడి ముత్యంరెడ్డి అనే వ్యక్తికి చెందిన 14 గుంటల భూమి నిషేధిత జాబితాల్లో ఉంది. ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులను కోరాడు. అందుకు సీనియర్ అసిస్టెంట్ రూ.8లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. అనంతరం బాలాపూర్ మండలం గుర్రంగూడ ఎక్స్‌రోడ్డు వద్ద సోమవారం రాత్రి ముత్యంరెడ్డి నుంచి సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్‌రెడ్డి రూ.8 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని విచారించారు. అదనపు రెవెన్యూ కలెక్టర్ భూపాల్‌రెడ్డి తీసుకొమ్మంటేనే నగదు తీసుకున్నట్టు ఆయన చెప్పారు. దాంతో ఏసీబీ అధికారులు మదన్ మోహన్‌రెడ్డితో జేసీకి ఫోన్ చేయించారు. డబ్బులు తీసుకుని పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగు రోడ్డు వద్దకు రావాలని జేసీ చెప్పారు. దాంతో అదే రోజు రాత్రి మదన్ మోహన్‌రెడ్డితోపాటు అక్కడకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డిని పట్టుకున్నారు. అనంతరం వీరి ఇద్దరిని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి తీసుకెళ్లి జేసీ ఛాంబర్‌లో రాత్రంతా సోదాలు చేశారు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున నాగోల్ బండ్లగూడలోని హిందూ హరణ్య విల్లాలోని అదనపు రెవెన్యూ కలెక్టర్ భూపాల్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం ఇరువురిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

భారీ మొత్తంలో డాక్యుమెంట్లు స్వాధీనం

అదనపు రెవెన్యూ కలెక్టర్ భూపాల్‌రెడ్డి నివాసంలో సోదాల సందర్భంగా ఏసీబీ అధికారులకు పెద్దఎత్తున డాక్యుమెంట్లు లభ్యమైనట్టు సమాచారం. రూ.16లక్షలతోపాటు ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న స్థిరాస్తులను, నగదును ఏసీబీ కోర్టుకు సమర్పించారు. ఈ పత్రాల ఆధారంగా ఆదాయానికి మించి ఆస్తులను కూడగట్టినట్టు అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో ఏసీబీ సిటీ రేంజ్-1 డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు జానకిరామ్ రెడ్డి, నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదరికం లేని గ్రామం నా కల

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో గ్రామ రోజ్‌గార్ సేవక్‌కు ఆన్‌లైన్ కోర్సు ప్రారంభం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

పేదరికం లేని గ్రామం తన కల.. గ్రామ స్వరాజ్ రావాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో మంగళవారం జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ 66వ జనరల్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీకి చెందిన జేఎన్‌యూ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ), పీహెచ్‌డీకి సంబంధించి రెండు అవగాహన ఒప్పందాలపై ప్రముఖుల సమక్షంలో సంతకాలు చేశారు. గ్రామ్ రోజ్‌గార్ సేవక్ (జీఆర్ఎస్) కోసం ఆన్‌లైన్ కోర్సును కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ.. 'గ్రామాల్లో అందరికీ ఉపాధి కల్పించాలి.. పేదరికం పోవాలి.. గ్రామ స్వరాజ్ రావాలని మహాత్మా గాంధీ కన్న కల.. అది నెరవేరాలంటే మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ గ్రామాల అభివృద్ధికి పాటు పడాలి' అని అన్నారు. గ్రామాలకు సరైన రహదారి కనెక్టివిటీ, తాగునీరు, పటిష్టమైన, విశాలమైన పాఠశాల భవనాలు, పంచాయతీ భవనాలు, ఆరోగ్య సౌకర్యాలు మొదలైనవి అవసరం అని చెప్పారు.

అనంతరం రూరల్ టెక్నాలజీ పార్కును సందర్శించి పీఎంఏవై-జి మోడల్ హౌస్ (డబుల్ బెడ్రూం)ను మంత్రి ప్రారంభించారు. ఈ ఇంటిని 409.5 చదరపు అడుగులలో నిర్మించారు. చదరపు అడుగుకు రూ.987 చొప్పున రూ.4.04 లక్షలతో దీనిని నిర్మించారు. పునాది కోసం రాండమ్ రబుల్ స్టోన్, ఇటుక స్తంభాలు వాడారు. ఆర్‌సిసి బీమ్‌లు, కెమికల్ ట్రీట్ చేసిన వెదురు స్ట్రిప్స్‌తో బామ్‌క్రీట్ వాల్లింగ్, కోనికల్ టైల్స్ రూఫింగ్, ఫ్లోరింగ్ కోసం స్థానికంగా లభించే రాళ్లు, ఆవు పేడ ఆధారిత పెయింట్‌తో పెయింట్ చేయడం వంటి సాంకేతికతలతో ఇల్లు నిర్మించడం దీని ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్‌సింగ్, ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి తనూజా ఠాకూర్, అదనపు కార్యదర్శి కరాలిన్ ఖోంగ్వార్ దేశ్‌ముఖ్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని 'ప్రయివేటు'కు ఇవ్వొద్దు

- కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసనలు
- 21న చలో హైదరాబాద్‌కు పిలుపు

నవతెలంగాణ- విలేకరులు

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటు సంస్థలకు అప్పగించాలన్న ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. అలాగే, తమ సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈనెల 21న చలో హైదరాబాద్ కార్యక్రమానికి యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే ఆలోచనలను విరమించుకోవాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వప్న డిమాండ్ చేశారు. ఇదే విషయంపై రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇచ్చే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,202 మంది మధ్యాహ్న భోజన కార్మికులు 24ఏండ్లుగా అనేక కష్ట, నష్టాలకు ఓర్చి పని చేస్తున్నారని తెలిపారు. వీరి ఉపాధిని పరిగణలోకి తీసుకోకుండా మొత్తం పథకం నిర్వహణను ఫౌండేషన్‌కు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నిర్ణయం అమలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 21న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఈఓ కార్యాలయ సిబ్బందికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. యాచారంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కందుకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఆమనగల్ మండల విద్యావనరుల కేంద్రం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల విద్యా వనరుల కేంద్రంలో ధర్నా చేశారు. తిర్యాణి మండల కేంద్రంలో నిరసన తెలిపారు. మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కామేపల్లిలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి, గుండాల, దమ్మపేట, చర్ల మండలాల్లో ఎంఈవో కార్యాలయాల ఎదుట ఆందోళన చేశారు.

బాన్సువాడలో ఉప ఎన్నికలు ఖాయం

- ఆ నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బాన్సువాడలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. మంగళవారం హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేతలు కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించిన పార్టీని వీడటం ఆయనకే నష్టమని చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం వారిని బాధించిందన్నారు. కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వాళ్లైనా సరే వదిలిపెట్టేది లేదన్నారు. వారికి కార్యకర్తలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందన్నారు. మార్పు పేరుతో జనాన్ని ఆయన ఏమారుస్తున్నారని మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారంను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదనీ, బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు.



మిరియాలతో లాభాలు...



అజీర్ణం, ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి జీర్ణ సమస్యలు సర్వసాధారణం. నల్ల మిరియాలు కడుపులో హైడ్రోక్లోరిక్ యాసిడ్ స్రావాన్ని పెంచి జీర్ణక్రియని పెంపొందిస్తాయి. నల్ల మిరియాలు కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి అపానవాయువుని తగ్గిస్తుంది. ప్రేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ఇన్ఫెక్షన్స్ నుంచి రక్షణగా..

వర్షాకాలంలో బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా ఇన్ఫెక్షన్స్ సోకుతాయి. నల్ల మిరియాలు యాంటీ మైక్రోబయల్ లక్షణాలు కలిగి ఉంటాయి. ఇవి వివిధ వ్యాధికారకాల పెరుగుదలను నిరోధిస్తాయి. ఇది సహజ యాంటీ బయాటిక్‌గా పనిచేస్తుంది. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలని నివారిస్తుంది. ఇన్ఫెక్షన్స్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల మిరియాలతో సూక్ష్మజీవుల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

జలుబు, జ్వరం..

వర్షాకాలం వచ్చిందంటే చాలా మంది జలుబు, జ్వరంతో బాధపడతారు. మిరియాలు తీసుకుంటే వీటన్నింటి నుంచి రిలీఫ్ ఉంటుంది. నల్ల మిరియాలను డైట్‌లో చేయడం, గోరువెచ్చని నీటిలో మిరియాల పొడి కలిపి తీసుకుంటే వీటి నుండి రిలాక్సేషన్ ఉంటుంది.

ఇమ్యూనిటీ..

బ్లాక్ పెప్పర్‌లో రిచ్ యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. వర్షాకాలంలో వీటిని తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. ఇది ఇమ్యూనిటీని పెంచుతాయి. దీంతో ఆరోగ్య సమస్యల బారినపడకుండా కాపాడుకోవచ్చు.

కీళ్ళ నొప్పులు..

వర్షాకాలంలో కీళ్ళనొప్పులు, వాపులు వంటి సమస్యలు తగ్గుతాయి. నల్ల మిరియాలని తీసుకుంటే శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఇందులోని పైపెరిన్ నొప్పిని తగ్గిస్తుంది. మీ ఆహారంలో నల్ల మిరియాలని చేర్చితే కీళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



సముద్రం నుంచి ప్రేరణ పొంది

తారగై ఆరాధన... ఓ అసాధారణ అమ్మాయి. పుట్టిన మూడో రోజునే మొదటిసారి సముద్రాన్ని చూసింది. తండ్రి నుండి స్ఫూర్తి పొంది సముద్రాన్ని ఈదుతోంది. అంతేనా సముద్రంలోని వ్యర్థాలను బయటకు తెస్తోంది. ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడేందుకు తన వంతు కృషి చేస్తోంది. తన వయసున్న ఎంతో మంది పిల్లలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇటీవలె సముద్రం నుండి 3,000 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను బయటకు తీసిన ఈ పదేండ్ల డైవర్ పరిచయం నేటి మానవిలో...

స్వయంగా డైవర్ అయిన తండ్రి కూతురు పుట్టిన మూడు రోజులకే సముద్రం చూపించాడు. అరాధన సముద్రాన్ని చూసిన ఆ మొదటి రోజు నుండే ఆమె జీవితం దానితో అల్లుకుపోయింది. తొమ్మిది నెలలు నిండే సరికి నీటిలో తనంతట తానుగా తేలుతూ ఉండేది. రెండేండ్లు నిండే సరికి ఈత కొట్టడం ప్రారంభించింది.



ఐదేండ్ల వయసులో నీటి అడుగున ఊపిరి పీల్చుకోవడంలో మొదటి షాట్ చేసింది. ఎనిమిదేండ్లు వచ్చే సరికి తమిళనాడులోని రామేశ్వరం ఒడ్డు నుండి రెండు మీటర్ల లోతు వరకు డైవింగ్ చేసింది.

అంతకు మించి

అరాధన 10 ఏండ్ల వయసులోనే ప్రపంచంలోని అతి పిన్న వయస్కురాలైన PADI జూనియర్ ఓపెన్ వాటర్ డైవర్లలో ఒకరిగా, భారతదేశంలో సర్టిఫికేట్ పొందిన మొదటి అమ్మాయిగా గుర్తింపు పొందింది. చాలా మంది చిన్నపిల్లలు ఇలాంటి విజయాలకు పులకించిపోతారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు గొప్ప విజయాలు సాధించారని పొంగిపోతారు. కానీ ఆరాధన అలా పులకించిపోలేదు. ఆమె తండ్రి ఈ విజయాలకే పొంగిపోలేదు. ఆరాధన అంతకు మించి అద్భుతాలు సృష్టిస్తోంది. ఆమె తండ్రి సముద్రం నుండి 30,000 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తే, అతన్నే అనుసరించిన ఆరాధన 3,000 కిలోల వ్యర్థాలను బయటకు తీసింది.

ప్లాస్టిక్ పేరుకుపోయింది

'నా తండ్రి నాకు ప్రేరణ' అంటూ ఆమె ఎంతో ఉత్సాహంగా చెబుతుంది. 'నాకు డైవింగ్ అంటే చాలా ఇష్టం. సముద్రంలోని రంగురంగుల చేపలంటే మరీ ఇష్టం. మనమెల్కుడి జలాల్లో మనోహరమైన పగడాలు, చేపలు ఉన్నాయి. కానీ మన సముద్రపు నీటిలో చాలా వ్యర్థాలు ముఖ్యంగా ప్లాస్టిక్ పేరుకుపోయింది. బ్యాగులు, చెప్పులు, నీటి సీసాలు, క్యాప్‌లు, స్ట్రాలు... ఇలా ఎన్నో ఉంటున్నాయి. ఒకసారి మేము ఇలాంటి వ్యర్థాలలో చిక్కుకున్న రెండు తాబేళ్లను చూశాము. ఇలా ఎన్నో సముద్ర జీవులు వ్యర్థాల వలలో చిక్కుకుంటున్నాయి. వాటిని కాపాడాల్సిన బాధ్యత మనకు ఉంది' అంటూ అరాధన చెప్పుకొచ్చింది.

తీర క్లీన్-అప్

'ప్రకృతి మనల్ని బాగా చూసుకుంటుంది, దానికి బదులుగా మనం కూడా ప్రకృతిని జాగ్రత్తగా చూసుకోవాలి' అనే విషయాన్ని ఆరాధన బలంగా నమ్ముతుంది. ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు సంఘాలు కలిసి రావాలని ఆమె కోరుతుంది. సముద్ర జీవులను రక్షించడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడంపై ఆమె ఇప్పటి వరకు సుమారు 60కి పైగా జరిగిన చర్చా కార్యక్రమాల్లో పాల్గొంది. 'నేను నా వయసు పిల్లలపై దృష్టి పెడుతున్నాను. ఎందుకంటే పర్యావరణాన్ని కాపాడవలసిన అవసరం గురించి తర్వాతి తరానికి తెలియజేయడం చాలా ముఖ్యం అని మా నాన్న ఎప్పుడూ చెబుతుంటారు. ఎనిమిదేండ్ల నా కజిన్ నిష్విక్, నేనూ కలిసి సముద్రాన్ని రక్షించాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించడానికి శ్రీలంక-టు-ఇండియా ఈతని 11 గంటల 30 నిమిషాల్లో చేసాము. అలాగే సేవ్ కింద 19 కిలోమీటర్లు, 21 కిలోమీటర్ల ఈత కొట్టాము. ది ఓషన్ బ్యానర్ కింద ఈ కార్యక్రమం చేపట్టాము. ప్రతి ఏడాది ఈ సమస్యపై దృష్టి సారిస్తూనే ఉంటాం. ఈ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు, విజయవంతం చేసేందుకు ఇతరులను ప్రేరేపించాలనుకుంటున్నాను. ఈ విషయం గురించి నేను అవగాహన సదస్సుల్లో మాట్లాడినప్పుడల్లా 'తీర క్లీన్-అప్'లో నాతో కలిసి ఉండమని వారిని అభ్యర్థిస్తున్నాను. నీటి అడుగున క్లీన్-అప్‌లలో మాకు సహాయం చేయడానికి మాకు నిజంగా ఎక్కువ మంది డైవర్లు అవసరం' అంటుంది ఆమె.



నితంతరం స్ఫూర్తిగా

ఆరాధన తనకు 12 ఏండ్లు వచ్చేనాటికి అతి పిన్న వయస్కురాలైన మాస్టర్ స్క్యూబా డైవర్‌గా మారాలని, ఆ తర్వాత అతి పిన్న వయస్కురాలైన నీటి అడుగున వీడియోగ్రాఫర్ కావాలని ఆశిస్తోంది. 'నేను అనుకున్నది సాధించడం కోసం నెమ్మదిగా, స్థిరంగా కృషి చేస్తాను' అంటూ పంచుకుంది. 'ప్రపంచంలో మీరు చూడాలనుకుంటున్న మార్పుగా ఉండండి' అనే గాంధీజీ మాటలను నేను నితంతరం స్ఫూర్తిగా భావిస్తాను. దానికి అనుగుణంగానే నా ప్రయత్నాలు చేస్తాను అంటూ తన మాటలు ముగించింది పదేండ్ల డైవర్.

రేపే రెండు లక్షల రుణమాఫీ


(మొదటిపేజీ తరువాయి)

ఖమ్మం జిల్లా వైరాలో రుణమాఫీ నిధులను విడుదల చేయనున్నారు. మూడో విడతలో రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేయనున్నారు. ఆ రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ఆ నిధులను జమ చేస్తారు. దీంతో రుణమాఫీ ప్రక్రియ ముగియనుంది. రూ.2 లక్షలకు మించి పంట రుణాలున్న రైతులకు చివరి విడతగా నిధులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రుణమాఫీ విధి విధానాల్లో ఈ విషయాన్ని ముందుగానే వెల్లడించింది. ఆగస్టు 15లోగా రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి అంతకు నెల రోజుల ముందే ఈ పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. 32.50 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసేందుకు రూ.31 వేల కోట్ల నిధులు కేటాయించి దేశంలోనే కొత్త రికార్డు నెలకొల్పిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జులై 15న రుణమాఫీ జీవో జారీ చేసిన ప్రభుత్వం... మూడు రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయటం మొదలు పెట్టింది. జులై 18న మొదటి విడతగా లక్ష రూపాయల స్లాబ్ వరకు రుణమున్న రైతు కుటుంబాలన్నింటికీ ఏకకాలంలో రుణమాఫీ చేసింది. 11,14,412 మంది రైతులకు రూ.6034.97 కోట్లు విడుదల చేసింది. జులై 30న అసెంబ్లీ వేదికగా రెండో విడత రుణమాఫీ కార్యక్రమం అమలు చేసింది. ఒక లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రుణమున్న రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. దాదాపు 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ చేసింది. కేవలం 12 రోజుల్లోనే దాదాపు 17.55 లక్షల రైతుల కుటుంబాలకు రూ.12 వేల కోట్లకుపైగా రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారి అని ప్రభుత్వం పేర్కొంది.

బ్రాడ్‌కాస్టింగ్ బిల్లు వెనక్కి

వెనక్కి తగ్గిన ప్రభుత్వం

- మీడియా సంస్థలు, హక్కుల కార్యకర్తల వ్యతిరేకతతో నిర్ణయం



న్యూఢిల్లీ : మీడియా సంస్థలు, పౌర హక్కుల సంఘాల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రసార సేవల (నియంత్రణ) బిల్లు తాజా ముసాయిదాను ఉపసంహరించుకుంది. ఈ బిల్లు భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తుందని ఆయా సంస్థలు, సంఘాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అభిప్రాయాలు కోరుతూ గత నెల 24, 25 తేదీల్లో పంపిన పత్రాలను వాపసు చేయాల్సిందిగా కేంద్రం ఈ బిల్లుతో సంబంధమున్న వారిని కోరింది. భాగస్వాములందరితో విస్తృతంగా చర్చించి తాజా ముసాయిదాను ప్రచురిస్తామని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది.

గత సంవత్సరం నవంబర్ 10న బహిర్గతం చేసిన బిల్లు తొలి ముసాయిదా ప్రస్తావన మాత్రమే ప్రభుత్వ ప్రకటనలో ఉంది. గత నెల కొందరు ఎంపిక చేసిన వ్యక్తులు, మీడియా సంస్థలకు పంపిన రెండో ముసాయిదా గురించి అందులో ప్రస్తావించలేదు. కేంద్ర ప్రభుత్వం తాజా ముసాయిదాను బహిర్గతం చేయని విషయం తెలిసిందే. నవంబర్ 10న విడుదల చేసిన ముసాయిదాపై అనేక వ్యాఖ్యలు, సూచనలు అందాయని మంత్రిత్వ శాఖ చెబుతోంది. 'ముసాయిదా బిల్లుపై భాగస్వాములందరితో అనేక దఫాలుగా చర్చలు జరిపాం. వ్యాఖ్యలు, సూచనలు చేయడానికి అక్టోబర్ 15 వరకూ సమయం ఇచ్చాం. విస్తృత సంప్రదింపుల తర్వాత తాజా ముసాయిదా విడుదల చేస్తాం' అని మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

నో సేఫ్టీ... నో డ్యూటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కోల్‌కతాలోని ఆర్‌జికార్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో ట్రెయినీ వైద్యురాలిపై లైంగికదాడి, హత్య ఘటనకు నిరసనగా, ఆస్పత్రిలో భద్రతపై దేశవ్యాప్తంగా ఆందోళనలకు దిగిన వైద్యులు మంగళవారం కూడా తమ ఆందోళనను కొనసాగించారు. ఆస్పత్రి వద్ద సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నో సేఫ్టీ...నో డ్యూటీ (భద్రత లేకపోతే...విధులు నిర్వర్తించం) అంటూ వైద్యులు ఆందోళనను తీవ్రతరం చేశారు. తమ డిమాడ్లు నెరవేరే వరకు, బాధిత వైద్యురాలికి న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించబోమని ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఎఫ్‌ఓఆర్‌డీఏ) స్పష్టం చేసింది. అలాగే ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్ఎఐఎంఎ), వివిధ రాష్ట్రాల్లో ఉన్న వైద్యుల సంఘాలు ఆందోళనకు పిలుపునిచ్చాయి.

దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద రెసిడెంట్ డాక్టర్లు ఆందోళన చేపట్టారు. ఢిల్లీ, కోల్‌కతా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, జార్ఖండ్, ఛండీగఢ్, ఆంధ్రప్రదేశ్, కేరళ,



కర్నాటక, తమిళనాడు సహా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. వైద్యుల ఆందోళనతో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని ఔట్ పేషెంట్ విభాగాల సేవలు నిలిచిపోయాయి. కోల్‌కతాలోని వైద్యుల ఆందోళనతో వైద్య సేవలు పూర్తిగా నిలిచి పోయాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం, మెరుగైన భద్రతా కోసం ప్లకార్డులు చేబూని ఆందోళన చేపట్టారు.

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ (కేజీఎంయూ) వద్ద వైద్యులు ఆందోళన చేపట్టారు. ఢిల్లీ ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్‌డిఎ) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అలాగే ఢిల్లీలోని చాచా నెహ్రూ బాల్‌చికిత్సాలయ వైద్యులు నిరసన చేపట్టారు. ఢిల్లీలోని వైద్యులు "మా వైద్యులను రక్షించండి, మా భవిష్యత్తును రక్షించండి" అంటూ ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేపట్టారు. హైదరాబాద్‌లోని వైద్యులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ మెడికల్ కాలేజీ వైద్యులు, వైద్య విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాంచీలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లోని జూనియర్ డాక్టర్లు ఒపిడి సేవలు, ఎలక్టివ్ సర్జరీలను బహిష్కరిస్తూ 'పెన్-డౌన్' ఆందోళనను ప్రారంభించారు. ఈ ఆందోళనలో కార్యక్రమాల్లో ఎఫ్‌ఓఆర్‌డీఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సర్వేష్ పాండే, జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ సాకేత్ , మహారాష్ట్ర స్టేట్ అసోసియేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ డాక్టర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రతీక్ దేబాజే, రాంచీ రిమ్స్‌లోని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (జెడిఎ) అధ్యక్షుడు అంకిత్ కుమార్ పాల్గొని మాట్లాడారు.

వసతి గృహాల్లో ఏసీబీ తనిఖీలు

ఆహారం నాణ్యత.. సౌకర్యాల పరిశీలన

- ఉదయం నుంచి సాయంత్రం వరకు సోదాలు
- రికార్డులు సక్రమంగా లేనట్టు గుర్తింపు
- మరుగుదొడ్లకు డోర్లూ లేవు..
- ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్న ఏసీబీ అధికారులు

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో ఆహారం కలుషితం.. నాసిరకం భోజనం, సౌకర్యాలు, విద్యార్థుల అనారోగ్యం ఘటనల నేపథ్యంలో ఏసీబీ రంగంలోకి దిగింది. మంగళవారం ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా హాస్టళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. విద్యార్థుల సంఖ్య, రికార్డులు, ఆహారం నాణ్యత, సౌకర్యాలను పరిశీలించారు. వంటశాలలు, పరిసరాల్లో కలియ తిరిగి పరిశీలించారు. దీనిపై సమగ్ర నివేదికను అధికారులు ప్రభుత్వానికి అందజేయనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ సోదాలు జరిగాయి. తనిఖీల్లో శానిటేషన్, ఫుడ్‌సేఫ్టీ, తూనికలు, కొలతలు, ఆరోగ్యం, ఆడిట్ శాఖల అధికారులు సైతం ఉన్నారు.

నవతెలంగాణ- విలేకరులు

ఖమ్మం ఏసీబీ డీఎస్‌పీ రమేష్ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం గాంధీనగర్‌లోని గిరిజన గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఉదయం 6గంటలకే.. మరుగుదొడ్లు, డార్మెటరీ, కిచెన్ రూమ్, స్టోర్‌రూమ్, క్లాస్‌రూమ్‌లను పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించగా.. ఇద్దరు ఉపాధ్యాయులు గైర్హాజరయ్యారు. మెనూ అమలుపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. స్నానాల గదులు అపరిశుభ్రంగా ఉండటం, వాటికి తలుపు కూడా లేకపోవటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్‌పీ రమేష్ మాట్లాడుతూ.. డార్మెటరీ, కిచెన్, వాష్ రూమ్ సరిగా లేవన్నారు. స్టాఫ్ హాజర్ సక్రమంగా లేదన్నారు. తమ దృష్టికి వచ్చిన లోపాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.




మంచిర్యాల జిల్లా వేమనపల్లి ఎస్టీ బాలుర వసతి గృహంలో స్టాక్ రిజిస్టర్, కిచెన్ గదులు, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. పలు సమస్యలను గుర్తించారు. విద్యార్థుల హాజరులో వ్యత్యాసం ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు.

సిద్దిపేట పట్టణంలోని బీసీ ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో 12 రికార్డుల నిర్వహణ లేదని, విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ నిర్వహణ కూడా సరిగా లేదని గుర్తించినట్టు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. మెదక్ రోడ్డులో ఉన్న బీసీ ప్రభుత్వ బాలుర హాస్టల్‌ను ఏసీబీ డీఎస్పీ బృందం ఫుడ్ సేఫ్టీ, తూనికల కొలతలు, ఆడిట్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. హాస్టల్లో రికార్డులను, రిజిస్టర్‌లను, విద్యార్థులకు వండించే భోజన సరుకులను, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. మూత్రశాలలకు డోర్లు లేవని, విద్యుత్ సౌకర్యం లేదని, 90 మంది ఉన్నట్టు ఆన్‌లైన్‌లో ఉండగా.. రిజిస్టర్‌లో 71 మంది పేర్లే ఉన్నాయని తమ పరిశీలనలో తేలిందని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐలు రమేష్, వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అధికారి శ్రీషిక, తూనికల కొలతలు అధికారి అనిల్‌కుమార్, ఆడిట్ అధికారి సచిన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సైదులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సిరిసిల్లలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలోనూ తనిఖీలు చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనూ సోదాలు జరిగాయి.

ధరణి మరింత ఆలస్యం

పంద్రాగస్ట్ నాటికి లక్ష్యం పూర్తి కావడం కష్టమే

- ప్రతి రోజూ 600కు పైగా దరఖాస్తులు
- సీఎం ఆదేశించినా ముందుకు కదలని ఫైళ్లు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి ధరణి పోర్టల్లో 2.31 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎనిమిది నెలల కాలంలో రెండు సార్లు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో దాదాపు లక్ష దరఖాస్తులను పరిష్కరించగా, మరో లక్షకు పైగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. గత నాలుగేండ్లుగా ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా కూడా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అప్పట్లో సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల 16న కలెక్టర్లతో సమావేశమైన రేవంత్ రెడ్డి ఆగస్ట్ 15 నాటికి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు చేసుకున్న దరఖాస్తుల్లోని ఆధారాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి సరైనవి అని నిర్ధారణ చేసుకున్న తర్వాత ఆ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. అయితే ఆచరణలో అది సాధ్యం కావడం లేదని తెలుస్తోంది. "మండల స్థాయిలో దరఖాస్తుకు సంబంధించి రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన చేసి వాస్తవ పరిస్థితులను తహశీల్దార్లకు నివేదిస్తారు. రాష్ట్రంలోని 32 జిల్లాల పరిధిలో ప్రతిరోజు వెయ్యికిపైగా భూ సమస్యలు పరిష్కారం అవుతుండగా దాదాపు 600 వరకు కొత్త దరఖాస్తులు వస్తున్నాయి" అని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాగే కొందరు కలెక్టర్లు జాప్యం చేస్తుండడం కూడా పెద్దసంఖ్యలో దరఖాస్తుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన వినిపిస్తోంది.ఈ నేపథ్యంలో ఈ సమస్య ఇప్పట్లో పరిష్కారం అయ్యే అవకాశం మచ్చుకైనా కనిపించడం లేదు.

పెండింగ్‌లో 1.36 లక్షల దరఖాస్తులు

రాష్ట్ర వ్యాప్తంగా 1.36 లక్షల ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో తహశీల్దార్ల వద్ద సుమారు 43,000 , ఆర్డీవోల వద్ద 29,977, అదనపు కలెక్టర్ల వద్ద 37,164, కలెక్టర్ల వద్ద 26,259 ఆర్జీలు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిసింది. ఇందులో అత్యధికంగా రంగారెడ్డి కలెక్టరేట్ పరిధిలో 28,498, వికారాబాద్ కలెక్టరేట్ పరిధిలో 10,980, సంగారెడ్డి జిల్లాలో 10,943, నల్గొండ జిల్లాలో 7,702, యాదాద్రి భువనగిరిలో 5,648, ఖమ్మంలో 5,584, నాగర్ కర్నూల్‌లో 5,544 లెక్కన పెండింగ్‌లో ఉండడం గమనార్హం.

తెలంగాణ ఉద్యోగులు రిలీవ్

(మొదటిపేజీ తరువాయి)

ఎట్టకేలకు తిరిగి స్వరాష్ట్రానికి రానుండటం విశేషం.

బదిలీల ప్రక్రియ షురూ!

మరోవైపు ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గం సుగమమైంది. ఈ ప్రకియను శుక్రవారం (16వ తేది) నుంచి 30వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. బదిలీలు పూర్తిస్థాయిలో చేపడతారా లేక కేవలం వర్క్‌ఫ్రమ్ అడ్జెస్ట్‌మెంట్ కింద చేపడతారా అనే అంశంపై ఉద్యోగ సంఘాల్లో చర్చ నడుస్తోంది. విద్యాశాఖకు సంబంధించిన ప్రక్రియను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై నేటి ఉదయం 10.30గంటలకు గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం అనంతరం బదిలీల విధివిధానాలకు సంబంధించి తుది నిర్ణయం తీసుకుని జీఓ విడుదల చేస్తారని సమాచారం. గురువారం సాయంత్రం లోగా జీఓ విడుదలవుతుందని భావిస్తున్నారు.

కులగణన కోసం పోరుబాట



దేశవ్యాప్తంగా రాహుల్ సభలు

- సెబీ చీఫ్ మాధవి బచ్ రాజీనామా చేయాలి
- జేపీసీతో విచారణ జరపాలి
- పార్టీ చీఫ్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం
- పార్టీ జనరల్ సెక్రెటరీలు, పీసీసీ, ఇన్‌చార్జీల హాజరు
- ఐదు రాష్ట్రాల ఎన్నికల వ్యూహాలు, పార్టీలో సంస్థాగత మార్పులు, యువతకు పెద్ద పీట వేసే అంశాలపై చర్చ
- రిజర్వేషన్ల అంశాన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హిండెన్‌బర్గ్ ఆరోపణలపై తీవ్ర దుమారం రేగుతున్న నేపథ్యంలో సెబీ చీఫ్ మాధబి పూరీ బచ్ రాజీనామా చేయాలని, అదానీ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ చేపట్టాలని ఆగస్టు 22న దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ ప్రకటించింది. అలాగే దేశ వ్యాప్తంగా జన గణనలో కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లనుంది. కులాల వారీగా జనగణన జరిగితేనే వెనుకబడిన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందనే నినాదంతో అగ్రనేత రాహుల్ గాంధీ నేతత్వంలో దేశవ్యాప్త బహిరంగ సభలకు కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ సభలతో త్వరలో ఐదు రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావడంతో పాటు, దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలోనూ ఒక సభను ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. మంగళవారం ఢిల్లీ అక్బర్ రోడ్ లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో సంస్థాగత వ్యవహారాలు, జాతీయ సమస్యలపై చర్చ, వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర యూనిట్ల చీఫ్‌లు, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జిలతో విస్తృత స్థాయి సమావేశం అయ్యారు. ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ కీలక భేటీలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, అజయ్ మాకెన్, సచిన్ పైలట్, రాజీవ్ శుక్లా సహా పలువురు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, పీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. తెలంగాణ ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షి, వ్యూహకర్త సునీల్ కనుగోలు, కర్నాటక పీసీసీ అధ్యక్షుడు డికె శివకుమార్, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల, ఏపీ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్ తదితరులు హాజరయ్యారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ భేటీలో రాబోయే ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల సన్నద్ధత, సంస్థాగత అంశాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన నేపథ్యంలో ఆయన ఈ సమావేశానికి హాజరుకాలేదు.

ప్రక్షాళన... యువతకు పెద్ద పీట

ఏఐసీసీ ప్రక్షాళనలో భాగంగా యువనేతలకు జాతీయ స్థాయిలో పార్టీ పదవులు ఇవ్వాలనే అంశంపై చర్చ జరిగినట్టు తెలిసింది. ఈ దిశలో సమర్థవంతంగా పని చేసే యువ నాయకులకు నేషనల్ జనరల్ సెక్రెటరీ, సెక్రెటరీ, సంస్థాగత బాధ్యతలు కట్టబెట్టాలనే అభిప్రాయం వ్యక్తమైంది. రాహుల్ మాదిరిగా చురుగ్గా ప్రజల్లోకి వెళ్లే నేతలు, పార్టీ విధేయులు, ఎన్నో ఏండ్లుగా పార్టీ జెండా మోస్తోన్న నేతలకు ఇందులో చోటు కల్పించనుంది. కాంగ్రెస్ అనుబంధ సంఘాలకు చెందిన యువనేతలకు ఏఐసీసీలో పెద్ద పీట వేయాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. పార్టీ బలోపేతానికి విస్తృత కార్యాచరణ చేపట్టేందుకు సిద్ధం అవుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ప్రజా సమస్యలపై దేశ వ్యాప్త పోరాటం: ఖర్గే

దేశ వ్యాప్తంగా కుల గణన అనేది ప్రజల డిమాండ్ అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఎన్డీఏ సర్కార్ నేతత్వంలోని మోడీ పాలనలో రాజ్యాంగంపై దాడి నిరాటంకంగా కొనసాగుతోందని విమర్శించారు. ఎన్డీఏ హయాంలో దేశంలో రైలు పట్టాలు తప్పడం ఆనవాయితీగా మారిందన్నారు. దీంతో కోట్లాది మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని దుయ్యబట్టారు. వాతావరణ విపత్తులు, కుప్పకూలుతోన్న మౌలిక సదుపాయాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఈ సమస్యలపై దేశ వ్యాప్తం పోరాటానికి రూపకల్పన చేసి ప్రజల్లోకి వెళ్తామని చెప్పారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ), అదానీల మధ్య అనుబంధంపై సమగ్ర దర్యాప్తునకు డిమాండ్ చేశారు. తక్షణమే సెబీ చైర్‌పర్సన్ రాజీనామాను కోరాలని, ఈ విషయంలో జాయింట్ పార్లమెంట్ కమిటీ(జేపీసీ)ని ఏర్పాటు చేయాలన్నారు. దేశంలో పేద, మధ్య తరగతి ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాన సమస్యలుగా మారిన నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, తగ్గుతున్న గృహ పొదుపుపై దృష్టి సారించాలని నిర్ణయించినట్టు చెప్పారు. రైతులకు ఎంఎస్‌పీకి చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. మన దేశభక్తి గల యువతపై విధించిన అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

22న ఈడీ ఆఫీసుల ముట్టడి: కెసి వేణుగోపాల్

సెబీ చైర్మెన్‌ను తొలగించాని డిమాండ్ చేస్తూ ఈనెల 22న దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆఫీసుల ఎదుట ఆందోళన చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. సమావేశ అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం దేశంలోని పెద్ద స్కాంలలో హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడి ఒకటన్నారు. సెబీ, అదానీకి సంబంధించిన ఈ కుంభకోణంపై చర్చించినట్లు చెప్పారు. ఈ స్కాంలో ప్రధాని మోడీ ప్రమేయం కూడా ఉందని ఆరోపించారు. అలాగే కుల గణన, వాయనాడ్ వరద ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించడం, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి వైపరీత్యాలపై చర్చించినట్టు తెలిపారు.

కులగణనతోనే వెనకబడిన వర్గాలకు న్యాయం

కుల గణనతోనే వెనకబడిన వర్గాలకు న్యాయం చేకూరుతుందని పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పలువురు నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ దిశలో దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచేలా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఇందుకు జన గణనలో కుల గణన అంశం ప్రధానమైందన్నారు. త్వరలో ఎన్నికలు జరగబోయే హర్యానా, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఈ అంశం ప్రధాన ఎజెండాగా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. దీంట్లో భాగంగా భారత్ జోడో మాదిరిగా ఈ అంశంపై రాహుల్ గాంధీ రాష్ట్రాల వారీగా బహిరంగ సభలు నిర్వహించనున్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించారు. తెలంగాణతో పాటు మరో ఎనిమిది రాష్ట్రాల్లో పీసీసీల మార్పుపై కూడా ఈ భేటీలో చర్చించినట్టు తెలిసింది.

మూడోసారీ వాయిదా

వినేశ్ పిటిషనుపై ఆగస్టు 16న సీఏఎస్ తీర్పు



పారిస్ : భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ పిటిషనుపై కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్) సింగిల్ జడ్జి బెంచ్ తన తీర్పును ముచ్చటగా మూడోసారి వాయిదా వేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్స్‌కు చేరి కనీసం సిల్వర్ మెడల్ ఖాయం చేసుకున్నప్పటికీ.. 100 గ్రాముల అధిక బరువు కారణంగా రజతం పతకం లాగేసుకోవడాన్ని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఆర్టికల్ 18 ప్రకారం వినేశ్ ఫోగట్ న్యాయస్థానంలో సవాల్ చేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీఏఎస్ ప్రత్యేక బెంచ్ వినేశ్ ఫోగట్ సహా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, ఐఓఏలను వాదనలను వినేసింది. ఆగస్టు 11న తీర్పు రావాల్సి ఉండగా.. తొలుత 13కు వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా పడింది. ఆగస్టు 16న సీఏఎస్ తన తుది తీర్పు ఇవ్వనుంది.



ధర్మశాల కాదు గ్వాలియర్

భారత్, బంగ్లా తొలి టీ20 వేదిక మార్పు

ముంబయి : ధర్మశాల క్రికెట్ స్టేడియంలో డ్రెస్సింగ్‌రూమ్ ఆధునీకరణ పనుల కారణంగా భారత్, బంగ్లాదేశ్ తొలి టీ20 మ్యాచ్ ఆతిథ్య హక్కులను వదులుకుంది. ఆ మ్యాచ్‌కు గ్వాలియర్ వేదిక కానుంది. ఇంగ్లాండ్‌తో రెండో టీ20 మ్యాచ్‌కు వేదికగా నిలవాల్సిన ఈడెన్ గార్డెన్స్.. గణతంత్ర దినోత్సవ వేడుకల భద్రత ఏర్పాట్ల కారణాలతో తొలి టీ20 మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. తొలి మ్యాచ్ వేదిక చెన్నైలో రెండో టీ20 జరుగనుంది. భారత్, బంగ్లాదేశ్ మూడో టీ20 మ్యాచ్ అక్టోబర్ 12న హైదరాబాద్‌లో జరుగనుంది. ఈ మేరకు బీసీసీఐ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.

లాస్ ఏంజిలిస్ చేరుకున్న ఒలింపిక్ పతాకం

- హాలీవుడ్ నగరంలో ఎగరనున్న ఒలింపిక్ జెండా

లాస్ ఏంజిల్స్ (యుఎస్ఏ) : ఒలింపిక్ పతాకం (జెండా) 2028 విశ్వ క్రీడల ఆతిథ్య నగరం లాస్ ఏంజిల్స్‌కు చేరుకుంది. ప్రత్యేక విమానంలో పారిస్ నుంచి బయల్దేరిన లాస్ ఏంజిలిస్ మేయర్, క్రీడా బృందం సోమవారం యుఎస్ఏలో కాలుమోపారు. 'ఎల్ఏ 28' అక్షరాలతో లిఖించిన ప్రత్యేక విమానంలో అమెరికా అథ్లెట్లు, అధికారుల బృందం ఒలింపిక్ జెండాతో లాస్ ఏంజిలిస్‌కు చేరుకున్నారు. హిప్ హాప్ లెజెండ్ షకూర్ 'కాలిఫోర్నియా లవ్' బాణీలను వినిపిస్తుండగా ఒలింపిక్ జెండా లాస్ ఏంజిలిస్‌లో అడుగుపెట్టింది. 2028 ఒలింపిక్స్ సందర్భంగా ఈ ఒలింపిక్ జెండాను లాస్ ఏంజిల్స్ నగరంలో ఎగురవేయనున్నారు.

అతిపెద్ద బాధ్యత : 'ఒలింపిక్ ఆతిథ్యానికి పారిస్ సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ఒలింపిక్ జెండాను అందుకుని ఇక్కడికి రావటం గొప్ప గౌరవం, అతిపెద్ద బాధ్యతగా అనిపించింది. లాస్ ఏంజిలిస్‌నగరం ఒలింపిక్స్‌ను గొప్పగా నిర్వహించేందుకు పని చేస్తుండగా.. అమెరికన్ ఆర్గనైజర్స్ కలిసి రావాల్సిన అవసరం ఉంది.



ఒలింపిక్స్‌ను పారిస్ గొప్పగా నిర్వహించింది. లాస్ ఏంజిలిస్ నివాసం లేనివారి సమస్యను ఎదుర్కొవాల్సి ఉంది. కానీ లాస్ ఏంజిలిస్‌కు ప్రపంచంలో ఎవరికీ లేని ఆస్తి ఉంది. హాలీవుడ్ సహకారంతో ఒలింపిక్స్‌లో మ్యాజిక్ సృష్టికి అవకాశాలు పుష్కలం' అని లాస్ ఏంజిల్స్ మేయర్ కేరెన్ బాస్ తెలిపారు.

ఆధునిక ఒలింపిక్స్‌లో లాస్ ఏంజిలిస్ఏకంగా మూడోసారి ఆతిథ్యం ఇవ్వనుంది. 2017లో ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు దక్కించుకున్న లాస్ ఏంజిలిస్.. గతంలో 1932, 1984 సమ్మర్ ఒలింపిక్స్‌కు వేదికగా నిలిచింది.



ఆరు జట్ల ఆట!

2028 ఒలింపిక్స్‌లో క్రికెట్

దుబాయ్ : 2024 పారిస్ ఒలింపిక్స్ ఘనంగా ముగిశాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ సన్నద్ధత అప్పుడే మొదలైంది. ఒలింపిక్స్‌లో 1900 తర్వాత తొలిసారి క్రికెట్‌ను చేర్చారు. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను భాగం చేస్తున్నట్టు గత ఏడాది 2028 ఒలింపిక్ నిర్వహణ కమిటీ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అందుకు సంబంధించి మార్గదర్శకాలు, నిబంధనలు ఇంకా రూపొందించాల్సి ఉంది. కానీ అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ)కి ప్రాథమికంగా సమర్పించిన ప్రణాళిక ప్రకారం మహిళలు, పురుషుల విభాగంలో ఆరు జట్ల చొప్పున పోటీ పడనున్నాయి. ఇందుకోసం ఐసీసీ ర్యాంకింగ్స్‌ను పరిగణనలోకి తీసుకోనున్నారు. వారం రోజుల వ్యవధిలో పోటీలు ముగిసేలా టీ20 ఫార్మాట్ మ్యాచులను ఐసీసీ ప్రణాళిక చేయనుంది. మహిళలు, పురుషుల మ్యాచులు ఏక కాలంలో జరిగే అవకాశం ఉంది. లాస్ ఏంజిల్స్‌లో క్రికెట్ మ్యాచులకు వేదిక ఇంకా ఖరారు కాలేదు.

ఇక 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌లో గ్రేట్ బ్రిటన్ జట్టును బరిలో నిలిపే అంశంపై ఇంగ్లాండ్, స్కాట్లాండ్ చర్చలు మొదలుపెట్టాయి. ఒలింపిక్స్‌లో గ్రేట్ బ్రిటన్ జట్లు మాత్రమే పోటీపడతాయి. ఐసీసీ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంగ్లాండ్ మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో అర్హత సాధించినా.. గ్రేట్ బ్రిటన్ జెండాతోనే జట్టు బరిలోకి దిగుతోంది. ఇంగ్లాండ్‌తో పాటు స్కాట్లాండ్ క్రికెటర్లు సైతం జట్టులో చోటు సాధిస్తారు. ఇందుకోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఈసీబీతో స్కాట్లాండ్ క్రికెట్ బోర్డు మంతనాలు జరుపుతుంది.

నవచిత్రం



అల్లు అర్జున్

ఆయ్.. హిట్ ఖాయం

హీరో అల్లు అర్జున్ మంచి కంటెంట్ ఉన్న సినిమాలకు ఎప్పుడూ తన మద్ధతుని తెలియజేస్తుంటారు. అందులో భాగంగా మరోసారి 'ఆయ్' చిత్రానికి ఆయన తన మద్దతుని తెలిపారు. సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించే ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ 2 పిక్చర్స్ బ్యానర్‌పై 'ఆయ్' సినిమా రూపొందింది. 'మ్యాడ్' చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటించారు. అంజి కె మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్, విద్యా కొప్పినీడి మూవీని నిర్మించారు.

ఈ సందర్భంగా, 'నాకెంతో సన్నిహితుడైన బన్నీ వాస్, సోదరి విద్యా కొప్పినీడికి శుభాకాంక్షలు. వీరు మా గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో భాగమయ్యారు. నా మనసుకెంతో దగ్గరైన వీరికి 'ఆయ్' సినిమా మంచి సక్సెస్‌ను అందిస్తుందని నమ్ముతున్నాను' అని అల్లు అర్జున్ అన్నారు. ఈ మూవీ ఈనెల 15న రిలీజ్ అవుతుంది. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ మూవీలోని పాటలు, టీజర్, ట్రైలర్‌లకు ప్రేక్షకుల నుంచి తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. గోదావరికి చెందిన పల్లెలో ఉండే స్నేహితుల చుట్టూ తిరిగే కథతో ఈ సినిమాను తెరకెక్కించారు.

దర్శకుల సంఘానికి సుకుమార్ రూ.5 లక్షల విరాళం



సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా దర్శకుల సంఘం నిరంతరం శ్రమిస్తోంది. ఇందులో భాగంగా సంఘం సభ్యులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించింది. సభ్యులందరికీ ఈ సౌకర్యాన్ని మరింత పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు.

వీరి కృషికి చేయూతనిస్తూ ప్రముఖ దర్శకుడు బి.సుకుమార్ గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ కోసం రూ. 5 లక్షలను విరాళంగా అందించారు. ఈ విషయాన్ని దర్శకుల సంఘ అధ్యక్షులు బి.వీర శంకర్, కార్యదర్శి సి.హెచ్.సుబ్బారెడ్డి మీడియాకు అధికారికంగా తెలిపారు. తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘానికి ఎప్పుడు అవసరమైనా తాను అందుబాటులో ఉంటానని, ఈ ఏడాది గ్రూప్ ఇన్సూరెన్స్ పథకానికి తానిప్పుడు ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందిస్తున్నానని సుకుమార్ చెప్పడం తమకెంతో ఆనందాన్ని కలిగించింది అని, సభ్యుల కోసం మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు మరింత కృషిచేస్తామని దర్శకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెప్పారు.



వీరాంజనేయులు విహార యాత్ర

నరేష్, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్ రోల్స్ నటిస్తున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'వీరాంజనేయులు విహారయాత్ర'. అనురాగ్ పలుట్ల దర్శకుడు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

నేటి (బుధవారం) నుంచి ఈ సినిమా ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని పాత్రికేయులకు ప్రత్యేకంగా ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా నరేష్ వికె మాట్లాడుతూ, 'ఉషాకిరణ్ మూవీస్‌కి 'శ్రీవారికి ప్రేమ లేఖ' ఎంత పెద్ద సినిమానో ఈటీవీ విన్‌కి 'వీరాంజనేయులు విహారయాత్ర' అంత పెద్ద సినిమా అవుతుంది. రిలీజైన తర్వాత ఈటీవీ విన్‌కి ఇది హయ్యస్ట్ గ్రాసర్ అవుతుంది. ఇందులో ప్రేక్షకులు ఊహించని కామెడీ, డైలాగ్స్ పంచ్‌లు ఉంటాయి. దీంతో పాటు ఎమోషనల్ రోలర్ కోస్టర్ రైడ్‌లా ఉంటుంది. మనసులో మిగిలిపోయే సినిమా చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. నటుడిగా గొప్ప అనుభూతిని ఇచ్చిన సినిమా ఇది' అని అన్నారు. 'ఇంతమంచి నటీనటులు, టెక్నికల్ టీం దొరకడం నా అదృష్టం. ఇదొక రిలేటబుల్ మూవీ. హై ఎమోషన్స్ ఉంటాయి. మా సినిమాకి ఆడియెన్స్ తప్పకుండా కనెక్ట్ అవుతారు' అని దర్శకుడు అనురాగ్ పాలుట్ల చెప్పారు.

ఇది జస్ట్ ట్రైలరే : నాని




నాని, వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. మంగళవారం సుదర్శన్ 35 ఎం.ఎం.థియేటర్‌లో భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ,' సుదర్శన్ థియేటర్ నాకెంతో స్పెషల్. మీ అందరితో కలసి సినిమా ఇక్కడే చూస్తాను. ఈ మంత్ ఎండ్‌కి అదిరిపోతుంది. ఇక సెలబ్రేట్ చేసుకుంటూనే ఉందాం. ఈనెల 29న ఈ సినిమాని థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకుందాం' అని అన్నారు.

'ట్రైలర్‌కి మించి సినిమా ఉంటుంది. సినిమా సూపర్‌గా వచ్చింది. ఫెంటాస్టిక్ మూవీ. నాని మంచి మనసుకు ఈ సినిమా పెద్ద హిట్ కావాలి. నాని ఈ సినిమాలో శనివారం బాషా. నిర్మాత డి.వి.వి దానయ్య చాలా భారీగా ఖర్చు చేసి ఈ సినిమా చేశారు. సోకులపాలెం అనే ఒక ఏరియాని ఫుల్ సెట్‌లో వేశారు. అది చాలా బాగా వచ్చింది. చాలా మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. మంచి ఎనర్జీ ఉన్న సినిమా' అని ఎస్.జె.సూర్య చెప్పారు. నిర్మాత డి.వి.వి.దానయ్య మాట్లాడుతూ,'ఇది మైండ్ బ్లోయింగ్ సినిమా. నాని, సూర్య విశ్వరూపం చూస్తారు. సినిమా బ్లాక్‌బస్టర్ ఖాయం' అని అన్నారు. 'ట్రైలర్ అదిరిపోయింది. డైలాగ్స్ చాలా బావున్నాయి. నాకు చాలా నచ్చాయి. నాని సూపర్‌గా చేశారు. సూర్య స్వాగ్ అదిరిపోయింది. ఈనెల 29న ఫీస్ట్ ఉంటుంది' అని హర్షిత్ రెడ్డి తెలిపారు. 'గ్యాంగ్‌లీడర్' తర్వాత నానితో ఈ సినిమా చేశాను. సినిమా చాలా బాగా వచ్చింది. మీ అందరికీ కచ్చితంగా నచ్చుతుంది' అని కథానాయిక ప్రియాంక మోహన్ చెప్పారు.

ఆనవాయితీకి అతీతంగా..


'యాభై ఏండ్ల క్రితమే ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి దళిత చిత్రం 'కాలం మారింది'. చరిత్రకు భిన్నంగా, ఆనవాయితీకి అతీతంగా, పండితపామరులు సైతం ముక్కున వేలేసుకున్న సందేశాత్మక చిత్రంగానూ 'కాలం మారింది' నిలిచింది' అని చిత్ర నిర్మాత వాశిరాజు ప్రకాశం అన్నారు. శోభన్‌బాబు, శారదా జంటగా కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాలం మారింది'.

ఈ సినిమా గురించి నిర్మాత వాశిరాజు ప్రకాశం మాట్లాడుతూ, '1972వ సంవత్సరం తెలుగు సినిమా చరిత్రలో ఒక మరపురాని ఘట్టం. సంవత్సరానికి దాదాపు నలభై నుండి యాభై చిత్రాలు తయారవుతున్న రోజులవి. సగటు నిర్మాత లక్షల కొద్దీ పెట్టుబడి పెడతారు. కాబట్టి వాళ్ళ మనసంతా వ్యాపారం, విజయావకాశాల మీదనే కేంద్రీకృతం కావడం సహజమే. దర్శకులు కూడా బాక్సాఫీస్‌ను సంచలనం చేయగల చిత్రాలనే ఆశిస్తారు. అందుకు తగిన కథలనే ఎంచుకుంటారు. మొత్తంగా వ్యాపార ప్రధాన రోజులుగా సాగుతున్న అటువంటి తరుణంలో కమర్షియల్ ట్రెండ్‌కి భిన్నంగా 'కాలం మారింది' సినిమా తయారైంది. దళిత సంక్షేమమే ప్రధాన ఆశయంగా ఉన్న ఈకథని విన్న గంటలోనే దర్శకుడు కె.విశ్వనాథ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించేందుకు అంగీకరించారు. ఇక ఈ సినిమా విషయంలో కథానాయకుడు శోభన్‌బాబు, కథానాయిక శారదా ఎంతో సహకారాన్ని అందించారు. గుమ్మడి, అంజలీదేవి, చంద్రమోహన్, గీతాంజలి, సాక్షి రంగారావు, అల్లు రామలింగయ్య వంటి తదితర హేమాహేమీ నటీనటులు ఈ కథలోని ఆశయాన్ని గుర్తించి తమ, తమ పాత్రలకు ప్రాణం పోశారు. సమాజాన్ని ప్రభావితం చేసిన చిత్రంగా అటు ప్రేక్షకుల ఆదరణను, ఇటు ప్రభుత్వ పరంగా ఉత్తమ చిత్రంగా బంగారు నంది పురస్కారాన్ని అందుకోవడం ఓ నిర్మాతగా ఎంతో గర్వపడుతున్నా. యాభై ఏండ్ల తర్వాత నేటి సామాజిక పరిణామాలతో మరోమారు ఈ తరహా చిత్రాన్ని నిర్మించేందుకు రంగం సిద్ధం చేస్తున్నానని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉంది' అని తెలిపారు.



వాశిరాజు ప్రకాశం

అవన్నీ మిస్టర్ బచ్చన్‌లో ఉన్నాయ్



హరీష్ శంకర్

రవితేజ, హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ నిర్మించారు.

ఇందులో రవితేజకు జోడిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ హరీష్ శంకర్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'ఇదొక ట్రూ ఇన్సిడెంట్. 1980 ప్రాంతంలో నార్త్ ఇండియాలో జరిగింది. సినిమాటిక్ లిబర్టీ తీసుకుని చేసిన కథ. ఆ రోజుల్లో లక్షల రూపాయల లంచం ఇస్తామని ఆఫర్ చేసినా సరే ఓ ఆఫీసర్ ఎక్కడా లొంగలేదు. నాకు ఆ పాయింట్ చాలా నచ్చింది. రవితేజకి తగ్గట్టు సినిమా ఉంటుంది. నిజాయితీ ఉన్న వ్యక్తుల జీవితంలో ఫన్, రొమాన్స్, లవ్ అన్నీ ఉంటాయి. ఎవరూ చూడని బ్యాక్ డ్రాప్‌లో మనం మర్చిపోయిన జ్ఞాపకాలని గుర్తు చేస్తూ, మనకి గుర్తున్న జ్ఞాపకాల్ని చూపిస్తూ, రవితేజ నుంచి ఏం ఆశిస్తారో అలాంటి ఎలిమెంట్స్‌తో సినిమాని తీర్చిదిద్దాం. మళ్ళీ మళ్ళీ చూసేలా, రిపీట్ ఆడియన్స్ వచ్చేలా సినిమా ఉంటుంది. ఈ సినిమా మ్యూజిక్ అంత వన్ వీక్‌లో చేశాం. వన్ వీక్‌లో నాలుగు చార్ట్ బస్టర్ ట్యూన్స్ ఇవ్వడం మామూలు విషయం కాదు. మిక్కీ మోస్ట్ అండర్ రేటెడ్ కంపోజర్ అని నా ఫీలింగ్. ఈనెల 14 సాయంత్రం ఏడు గంటల నుంచి ప్రీమియర్స్ ఉంటాయి. 15న సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ అవుతుంది'.

కొత్త ప్రపంచాన్ని చూపిస్తుంది



జీవీ ప్రకాష్ కుమార్

విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'. పా రంజిత్ దర్శకుడు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న ఈ సినిమా రిలీజ్ కానుంది.

ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, 'ఇది ఇండియానా జోన్స్ వంటి భారీ మూవీ. ట్రైబల్ నేపథ్యంగా ప్రీ ఇండిపెండెన్స్ టైమ్‌లో జరిగే స్టోరీ ఇది. ఒరిజినల్‌గా, ఆ కథా నేపథ్యానికి తగినట్లు మ్యూజిక్ క్రియేట్ చేశాను. ఈ సినిమా కోసం 50 రోజులు రీ రికార్డింగ్ చేశాను. దర్శకుడు పా రంజిత్ విజన్‌ను అర్థం చేసుకుని అందుకు తగినట్లు మ్యూజిక్ అందించాను. సంగీత దర్శకుడిగా ఈ సినిమాకి వర్క్ చేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. టైటిల్ సాంగ్, మనకి మనకి సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. పాటలే కాదు బీజీఎం కూడా చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. ఈ కథలో ప్రేమ, కుట్ర, పోరాటం, కోపం వంటి ఎన్నో ఎమోషన్స్ ఉన్నాయి. వాటిని ఎలివేట్ చేసేలా, మరింతగా ప్రేక్షకులకు ఎఫెక్టీవ్‌గా రీచ్ చేసేలా బీజీఎం చేశాను. విక్రమ్ ఈ సినిమా కోసం మారిపోయిన తీరు ఆశ్చర్యపరిచింది. ఇందులో ఫీమేల్ ఓరియెంటెడ్ క్యారెక్టర్స్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటాయి. పార్వతీ తిరువోతు, మాళవిక ది బెస్ట్ పర్ ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచాన్ని చూపిస్తుంది. ఏఐ సహా ఎన్నో కొత్త టెక్నాలజీలు మనకు అందుబాటులోకి వస్తున్నాయి. అయితే టెక్నాలజీపైనే ఆధారపడటం సరికాదు. ఎంతవరకు ఉపయోగించుకోవాలి అనే ఐడియా ఉండాలి' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815